Sujanaranjani Series No. 5.

శ్రీ

తపతీసంవరణోపాఖ్యానము.

శ్రీ అద్దంకి గంగాధరకవి విరచితము.

కాకినాడ:

సుజనరంజనీ ముద్రాక్షరశాల,

1898

Copy-Right.

పీఠిక.

తపతీసంవరణోపాఖ్యానము.

ఈప్రబంధము నద్దంకి వీరనామాత్య పుత్త్రుండగు గంగాధర కవి రచియించె. అద్దంకివారి టచేఁ దన్నాము గ్రామ వాస్తవ్యులనియు, నమాత్యుండనుటచే నియోగి బ్రాహ్మణుండనియుం దోఁచుచున్నది. ఈకవి గోత్రసూత్రాదికములేమియు నిందువివరింపమింజేసి యవి పేర్కొనఁబడ వ్య. ఇతండు గోలకొండ నబాబయిన యిబ్రహీమ్ మల్కునొద్ద నాస్థానకవిగానుండి యతనికీ యంకితంబుగావించె. ఈయిబ్రహీము ఆ 1518 సం॥ మొదలు ఆ 1543 సం॥ పర్యంతము రాజ్యముచేసిన భామినీవంశీయ మహమ్మదీయ ప్రభువగు నిబ్రహీమ్ కుతుబ్షాకుఁ దృతీయ పుత్త్రుఁడు. ఈయంశము నీక్రిందిపద్యము దృఢపఱచుచున్నది గీ॥ ఆకుతుపషాహికుదయించిరనఘయశులు। మూఁడుమూర్తులవలె జగన్మోహనిధులు। ఘనవివేకులు హైదరుఖానవిభుఁడు। జంనతమహీంద్రుఁడిభరామచంద్రుఁడనఁగ॥ ఆ. 1 ప. 26 * ఇబ్రహీమ్మునే యిభరామని యీకవి వాడినాఁడు. వసుచరిత్రమందును నిట్లనే యుపయోగింపఁబడియె. ఈయిభరాము ఆ 1550 సం॥ మొదలు ఆ 1581 సం॥ పర్యంతము రాజ్యముచేసినట్లు చారిత్రములఁగానంబడుచున్నందున నీగంగాధరకవియు నీకాలమునందేయున్నవాఁడు. మహమ్మదీయ ప్రభువులకు మొట్టమొదట నాంధ్ర కవిత్వంబు రుచినిమప్పినరసికుఁడీకవియే.

ఈతపతీసంవరణోపాఖ్యానము నంగారపర్ణుండర్జునునితోఁ జెప్పినట్లు భారతము నాదిపర్వము సప్తమాశ్వాసమునంగలదు అందు:—"వ॥ అంతనొక్కనాఁడు సంవరణుండు మృగయావినోదార్థియై వనంబునం బరిభ్రమించి క్షుత్పిపాసాపీడితతురంగుండై యేకతంబ పాదచారియగుచుఁ జని యొక్క పర్వతప్రదేశంబున॥ క॥ కనియెనొకకన్యఁగోమల। కనకప్రభ నిజశరీరకాంతినుపాంతం। బునవృక్షలతావళిఁగాం। చనమయముగఁ జేయుచున్న చంద్రనిభాస్యన్॥" అని సంవరణుం డొక్కయరణ్యంబునకు వేఁటకుంజని తపతింజూచి భ్రాంతచిత్తుఁడైనట్లును, బిదప నామెయు నతనిం గని మోహించి నేను స్వతంత్రను గాను గాన నిన్ను స్వయముగఁ బెండ్లిచేసికొనఁదగదు, మజ్జనకుని సూర్యునారాధించిన నతండు నీకుం దప్పక నన్నొసంగునని యొడబఱచి చనినట్లును గానంబడుచున్నయది. ఆకథనీకవి ప్రబంధముగాఁజేయనెంచి నలచరిత్రకథను మనముననిడుకొనియందు హంసరాయభారమువలె నిందు శుక రాయభారముంచి మొదట నాయికానాయకులకన్యోన్య దర్శనంబు గలిగింపక కథను గొంతవ్యత్యాసపఱచి ప్రబంధవర్ణనములతోఁ బెంచి ప్రకృతగ్రంథరూపముగా రచియించె. ఇందుకీ క్రింది పద్యము సాక్ష్యమిచ్చుచున్నది. "క॥ కనుకలివినుకలిలోపల। వినుకలిదే మిగుల మదనవేదన చేయున్। వినుకలివలపులఁగాదా। నలుపుగ మఱి మరులుకొనిరి నలదమయంతుల్॥ ఆ 3 ప. 41.

ఈప్రబంధమునందలి కథానాయకుండు సంవరణుం డదివ్యుండగు ధీరలలితుఁడు. నాయిక సూర్యతనయ యగు తపతి దివ్య. రసము, శాంతరసాంగముగలశృంగారము. కథ :—సంవరణుండు ధరాధరుం డుపవనంబున నొకక్రొమ్మావి క్రీనీడఁ జంద్రకాంతశిలావేదిపైఁ గూర్చుండ నొకచిలుక యరుదెంచి సూర్య పుత్రియగు తపతీగుణసౌందర్యంబులు వర్ణించిన, నతని కామెయందనురాగముగలుగుట యెఱింగి నిన్నామె వరించునట్లుగావించెదనని చెప్పి తపతియొద్దకుంజని సంవరణునిగుణవిశేషంబులు వర్ణించి యామెకతనియందనురాగము వొడమునట్లొనరించె. రాజు తపతికొఱకై సూర్యునారాధించి యతనిచేఁ దపతిని నీకొసంగెదనను వాగ్దానంబుగొనియె. తపతి చెలికత్తెలతో భూలోకంబునకువచ్చి మరులుకొని యొక వనంబున మన్మథునారాధించుచుండ రాజు వేఁటకై య కరుదెంచి శుకవాక్యంబుల నామెను నిరూపించి మోహావిభ్రాంతుఁడుగా నామె తన యవస్థతను నివేదించి తన తండ్రినారాధింపుమని యొడంబఱచి చనియె. రాజు నచట సూర్యునారాధించుచుండ గురువగు వసిష్ఠుండరుదెంచి యతని యభీష్టంబెఱింగి సూర్యుని కడకేగి తపతియాతనికి వివాహంబొనరించె

గ్రంథమునందుఁ గథ చమత్కారముగఁ గల్పింపఁబడియె. అచ్చటచ్చటశాంతరసంబంగంబై కార్యసంఘటనంబుకావించి పోషింప రతిస్థాయి యంకురాద్యవస్థలం గ్రమంబుగనెనసి విభావానుభావవ్యభిచారి భావంబులంబలసి పానకరస న్యాయంబుం బొంది ఫలవంతంబగుటంజేసి శృంగార రసంబు పూర్ణంబుగ నున్నట్లు కానంబడియెడు. కావ్యమంతయు మధ్యమ వ్యంగ్య ప్రధానంబు. క్వాచిత్కంబుగ నుత్తమ వ్యంగ్యంబుంగలదనుటను వక్ష్యమాణంబుసూచించెడు. క॥ ఇలభరియింపనృపాలుఁడు । తలయెత్తిననాఁడు మొదలు ధైర్యముతోడం । దలలెత్తిరి ఫణివల్లభ । కులశైల దిగంతదంతికూర్మకిటీంద్రుల్॥ ఆ 1 ప 75. అధమ వ్యంగ్యంబగు చిత్రంబిందు మృగ్యంబు ఈకవి సాధారణార్థబోధకంబులగు సంస్కృతపదములనే యధికముగాఁబ్రయోగింపనభిలాషకలవాఁడు పద్యంబుల విశేష కల్పనా చమత్కృతియు, విశేషార్థ గాంభీర్యంబును, విశేషాలంకారంబులుంగానరాకున్నను నన్యోన్య మైత్రిం బొరసిన మృదుపదంబులతో గుణమణులు మెఱయఁ జదువుటకెంతయు లలితంబులైయుండు. మధుపాన ద్యూత యుద్ధంబులను కొన్నితక్క తక్కిన ప్రబంధ వర్ణనంబులన్నియుఁగలవు. శాంతంబు వీరస్థానంబున నంగంబై యొనంగుటంజేసి తల్లోపంబులును నివృత్తంబులయ్యె.

ఈకవి శాస్త్రనిషిద్ధములగు త్వార్థకసంధులును, నకార ద్విత్వములును గలిగింపలేదు కాని కొన్నియెడల నికారసంధులనుమాత్రము గలిపె. కొన్నిచోట్లఁ బ్రాక్కవి ప్రయోగంబులఁ గానంబడని యఖండయతులును, విరుద్ధములగు రేఫ ఱకారంబులకుఁ బ్రాసమైత్రియుఁ గావించె.

ఇకార సంధులు :—

1. చ॥ అరవిరిదమ్మిచందమున నాననవావన సోఁడుముట్టన
   య్యరుణసుతానుతాధరసుధాఖ్యరసాపథసేవచేయఁగా
   ధారికినేఁగాక మిన్నకయుతొమ్మిదవన్నలతోడి మన్మథ
   జ్వరముశమించునే దివిజవైద్యుఁడు వైద్యముచేసెనేనియున్॥ ఆ 2 ప. 92.

2. సీ॥ పా॥ ఎదురొత్తుగుబ్బలనెదురొత్తి యాతనికిఁ గౌఁగిలేలకో మఱపనైతి॥ ఆ 3 ప. 51.

3. ఉ॥ ఆనగుమోము నాతుకము నా యెదురొత్తు మెఱుంగు చన్నుదో
యానిడువాలుఁగన్నుఁగవయాసను జెక్కులు నాఁపిఱుందు సొం
పానిరుపేద నెన్నడుము నప్పటికిం దలపోసి చూచినన్
మానసవృత్తి దానిమిషమాత్రనె నీరయి పోవకుండునే॥ ఆ 4 ప- 75.

4. గీ॥ అనుడు నృపవరేణ్యయానకలంబునీ । మనసులోని మమత మాకు దెలిసెఁ
నింతమాత్రమునకు నీతపంబేటికి । గోటనైనపనికి గొడ్డలేల॥ ఆ 5 ప 11.

అఖండయతులు :—

1, సీ॥ గీ॥ పద్మమును బోలి లక్ష్మికి సద్మమగుచు । నభినవంబైన సింహాసనంబునందు
రాజతిలకుండు మలికిభరామశౌరి। నిండుకొలువుండు నశ్వేశసేవ మిగిలి॥ ఆ 1 ప 11

2. సీ॥ పా॥ కాంభోజరాజన్యకన్యకారత్నంబు తేరివీక్షించుచిత్తేశదేవ॥ ఆ 1 ప 12.

3. సీ॥ పా॥ ఆసరోజదళాక్షియక్షిసంసక్తిచేఁ గలిగెనో నీకు లోకైకవశత॥ ఆ 2- ప 56.

3. రేఫ ఱకారములు :—

1. ఉ॥ సారవిభూతి రెండవవృషధ్వజుఁడాకృతిచేఁ దృతీయబృం
దారకవైద్యుఁడిద్ధశుచితాగుణమందుఁ జతుర్థపావకుం
డారయ భూమి మోచుటకు నైదవదిక్కృతి దానరేఖచే
నాఱవకల్పవృక్షమన నన్నరపాలుఁడు మించెఁ గీర్తులన్॥ ఆ 1, ప 70-

2. చ॥ తరుణిశుభాంగరాజ్యమును దార్కొన యౌవనరాజు చేరఁగా
సరగున బాల్యరాజు వెడజారినయప్పుడు మధ్యభూమినిం
గఱవు జనించెఁ జన్గవయుఁ గయ్యమునైమొనలేర్చె త్రావడాం
బరములరాజకంబయిన పట్టున నెట్టును బుట్టకుండునే॥ ఆ 2, ప 34.

3. క॥ ఎఱిఁగింపని బాలికఁగని । యొఱిగించుకొనందలంచు నింతులఁ గనియ
త్తైఱవలనెల్లను బొమ్మని । యొరిమెను సరిసన్నబోఁటి యొకతుకవలికెన్॥ ఆ 3, 61

ఆముక్తమాల్యద, మనుచరిత్రము, కవికర్ణరసాయనము, ప్రభావతీ ప్రద్యుమ్నము మొదలగు వానిలో నిత్యసంధులును, రేఫ ఱకారములకు మైత్రియుఁగానంబడుటం జేసి యీకవియు నశ్లేక్ష్వాచిత్క్రమముగఁ బరిగ్రహించియుండును-

కందుకూరి వీరేశలింగముగారు తమ కవులచరిత్రమున నీప్రబంధము వసుచరిత్రమును బోలి వఱలుచున్నది యని వ్రాసిరి. కాని, వసుచరిత్రమునంగల 1 కల్పనాచమత్కృతి, 2 పదగుంభన, 3 అర్థగాంభీర్యత, 4 వ్యంగ్యప్రాధాన్యత, 5 అలంకారశోభ, 6 రసనిరూపణము లోనగు వానిలో నొక్కటియైన నిందు సమగ్రముగనున్నట్లు కానంబడదు. ఈప్రబంధమునందలి సీసపద్యములవంటి సీసపద్యములు కొన్ని వసుచరిత్రమునం గానంబడుటం జేసి యట్లనియుండురనితోఁచెడిని. ప్రతికవియుం దనకంటెఁ బూర్వులు త్రొక్కిన త్రోవ త్రొక్కుట సామాన్యమేకదా ? ఈగ్రం

గాథరకవియుం బెద్దనాదుల కల్పనలే యించుకమార్చి యనేకములు తనప్రబంధమునవ్రాసికొనియెం అట్టివి దిక్ప్రదర్శనముగ రెంటినిమాత్రమే చూపి యీయంశమును విరమించెద

మనుచరిత్రము :—

ఉ॥ ఎక్కడివాఁడొ యక్షతనయేందు జయంతవసంత కంతులం
జక్కఁదనంబునం గెలువఁజాలెడువీనిమహీసురాన్వయం
బెక్కడ నీతనూవిభవమెక్కడ ప్రోవనిబంటుగామరుం
డక్కఁగొనంగరాదె యకటా నను వీఁడు పరిగ్రహించినన్॥ ఆ౨-

తపతీ సంవరణము :—

ఉ॥ చిక్కనిమోము మేల్మియగుచెక్కులు చొక్కపుహారవల్లిచే
నెక్కుమపేరురంబు రమణీయవిశాల విలోచనంబులు
న్జక్కఁగమించురాసుతుఁడు నాదుకవుంగిటఁ గాపురంబునం
జిక్కిననేలనేమకర చిహ్నమువానివతారు పట్టుగన్॥ ఆ 3- ప 52

కవికర్ణరసాయనము :—

క॥ కుందనపుఁగమ్మవలపుం। జెందెడుచందమునఁదెల్లచెఱకునఁబండై
సుందరియగునక్కన్నియ । యందెలప్రాయంబువిడువ నాయతమయ్యెన్॥ ఆ 3, ప9

తపతీసంవరణము :—

క॥ బంగరునఁదావియమరిన । భంగింజెఱకునను బండు పండినలీలన్
శృంగారవంతుఁడగున । య్యంగభవస్పర్ధిమేన యౌవనమొదవెన్॥ ఆ 3, ప ౭౯.

ది ౧౫ జూను ౧౮౯౯
కాకినాడ

P. V. N.

విజ్ఞప్తి.

ఈతపతీసంవరణోపాఖ్యానపుఁబ్రతులుమాకు రెండుమాత్రమే దొరికినవి. ఆరెండైనను మాతృకాపుత్రికలు గాని భిన్నప్రతులు కావు. దానంజేసి స్ఖాలిత్యములచే సందిగ్ధములుగనున్న స్థలములు స్వతంత్రించిదిద్దఁజాలక ప్రకృతము విడిచిపెట్టితిమి కాఁబట్టి మంచిప్రతిగలవారొకసారి యాప్రతినిమాకుఁబంపినయెడల మేము దిద్దుకొని తప్పులుతొలంచెదముగనున్నపక్షమున వెంటనే వేఱొకశుద్ధప్రతివేసిగాని, తప్పులు విశేషముగానున్నచో రెండవపర్యాయము ముద్రించునప్పుడు దానినన్నిటిని జక్కగసంస్కరించిగాని ప్రతియిచ్చినవారిపేరుతోఁ గూడఁ బ్రచురించుటయేకాక వారిప్రతివారికిఁ బంపునపుడు మంచియచ్చుప్రతుల నైదింటినిబహుమానముగాఁగూడనిచ్చుచున్నారము.

శ్రీ

తపతీ సంవరణోపాఖ్యానము.

ప్రథమాశ్వాసము.

ఉ. శ్రీసతి మించుగాఁగఁ దులసీదళమాలిక కౌస్తుభోజ్జ్వలం
బై సురచాపలీలఁ జెలువందఁగ వేణురవంబు గర్జితం
బై సొబగొంద శౌరిఘనుఁడై కరుణారస వృష్టిఁ జేసి రా
యాసతఁ బ్రోచుఁగావుత నృపాగ్రణి మల్లిభరాము శౌండిపుణ్. 1

చ. వలపుల పూఁతపూసి తలవంకను వెన్నెలపూవుఁ దాల్చి చెం
గలువ మెఱుంగు రంగుగల కంబు ధరించి మిటారిజంగమై
వెలఁదిని జట్టుకూఁతు మది వెన్నవలెం గరఁగించు దేవుఁడి
మ్మలికిభరాము శౌండికి సమంచిత సంపదలిచ్చుఁగావుతన్. 2

చ. మినుకుల పుట్టినిల్లు మిడిమేలపుఁదాపసుఁ గన్నతండ్రి చ
క్కనినన విల్తుతోడు నుడికారపుఁ జోటిమిటారికాఁడు తి
న్నని వెలిదమ్మిపూఁప భువనంబులొనర్చు విధాత దాతయై
మనుచును గాత సంతతము మల్లిభరాముఁ జిరాయురున్నతిన్. 3

సీ. కలుగులేలాయముల్ గాఁ బ్రవర్తించు సామ్రాణి నధిష్ఠించు రౌతుఱేఁడు
వీనుల గాడ్పు చేమేని సొమ్ముల తూక మగ్గలింపఁగఁ జేయు నర్థికాఁడు
శిరసుపై జాబిల్లి చెండు దండలరీతి మణిజాలములనించు మన్నెకాఁడు
తనుఁగొల్చు భక్తసంతతుల పాతకజాత మపహరించుకపోవు నటమటీఁడు
పదియునాఱ్వన్నె బంగరుఁ బ్రతిఘటించు । మేనిచాయలుగల మంచిమెచ్చులాఁడు
ద్విరదవదనుండు తనదంత విధుమరీచి । మత్ప్రబంధాంతరాయతమఃపుంజ మడఁచు. 4

సీ. అలికుటుంబకదంబములకెల్లమృష్టాన్నశాలిక యేదేవి కేళిగృహము
తెరగంటిదొరలకెల్లరకుఁబండినపంటపొలమేవధూమణిపుట్టినిల్లు
గుఱులరెండొకటిగాఁగుసుమబాణములేయుఘనుఁడేచకోరాక్షిగన్నకొడుకు
పాలలోఁబుట్టినపాఱితమానికము చేభాకిల్లు నేభామభద్రపీఠ
మట్టిశ్రీదేవి దేవతాప్రార్థమాన । మానవేంద్రకశాలక్ష్యమానభాగ
భాగధేయప్రసూనేత్రపద్మసద్మ । కరుణనిభరామునకునిచ్చుఁగాతసిరులు. 5

గీ. మలికియిభరామువాకుఱననబువచెలువ
వెలయుఁగావుతయనివడి వేడనేల
యహహచతురాస్యుఁడఁటయమ్మహామహుండు ।
తగదెవసియింపవాగ్దేవతా మతల్లి. 6

క. కేదారశ్రీగురువర । పాదాంభోజాతమునకుఁ బ్రణుతియొనర్తున్
మేదినిమామకమానస । కేదారములందుఁగోరికలుఫలియింపన్. 7

క. మున్నిటిసంస్కృతకవులను । విన్నాణపుఁదెగలుఁగుఁగవులవేడుకమీఱన్
సన్నుతులొనర్చిఁయాధుని । కోన్నతసత్కవులకరుణనూర్జితమతినై. 8

క. దుండగపుఁగవులుకొందఱు । పండితమానీంద్రులగుచుఁబలికిననేమం
చాండేమియనకవారికి । దండములొనగూర్చి రేనిధన్యులుసుకవుల్. 9

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబును గురు స్తోత్రంబును సత్కవిభూషణంబును దు
ష్కవి దూషణంబును నొనర్చి నవరసాలంకార భావాను బంధ బంధురంబుగా
నొకప్రబంధంబు నిర్మింప సమకట్టిననొకనాఁడు. 10

సీ. పద్మరాగోల్లసత్ప్రకటదీప్తులుశోణనవదళంబులచాయనవఘళింపఁ
బరభాగశోభావిభాసిభర్మప్రభల్మధ్యకర్ణికచెల్వమంచలింపఁ
గమనీయలావణ్యకాంతిపూరంబులుమకరందములతోడమత్సరింప
శాతమన్యవమణీశంఖచ్ఛవిచ్ఛటలిందిందిరశ్రేణిసీసడింపఁ
బద్మమునుబోలిలక్ష్మికిసద్మమగుచు । నభినవంబైనసింహాసనంబునందు
రాజతిలకుండుమలికిభూరామశౌరి । నిండుగొలువుండునవ్వేళనేఁపుమిగిలి. 11

సీ. కాంభోజరాజన్యకన్యకారత్నంబు తేరివీక్షింపుచిత్తేశదేవ
కుంతలనీలాలికుంతలకొలువునకరుదెంచెనిప్పుడేమఱకుమయ్య

ఘూర్జరమదవతీకులతిలకంబు చెప్పెణిమిల్లఁదొడఁగె పరాకుసామి
కుకురుదేశాధీశముకురాస్య యేతెంచె దర్శనంబునకవధారు జియ్య
యనుచు హెగ్గడికత్తియ లాడఁ గాడ । కొక్కరొక్కరి నెవేత్త్వే యనుగ్గడింప
నపుడు వారలచేఁ గొలువవధరించి । మరుని వైఖరి నిమ్ముడిమలుక యమరె. 12

సీ. కాళాంచిధరియించెఁ గాళింగపుత్రిక యడపంబుఁ దాల్చె నంగానతాంగి
వీజనంబులు వీచె భోజేంద్రనందన పసిఁడిపావలు పట్టెఁ బాండ్యతనయ
కేరళేంద్రకుమారి గిండి కేలధరించెఁ గేకయతనుజ చౌగి యవహించెఁ
బావడఁ గేలించెఁ బాంచాలబాలిక చోళకన్యక కరాచూలఁ దాల్చె
నాంధ్రభామిని వీణియ నాలపించె । గాన మొనరించెఁ గర్ణాటకమలగంధి
సాంద్రవిభవంబుతోడ దేవేంద్రుఁడనఁగ । సరసుఁడై యున్న మలికీంద్రుసమ్ముఖమున.

సీ. సకలవేదపురాణశాస్త్రపారగులైన యొంటరివిద్వాంసులొక్కవంక
నష్టభాషలయందు నాంధ్యంబు లేకుండు హొంతకారికవీంద్రులొక్కవంక
గజపతినరపతి త్స్మెభర్తలంపిన యొడికంపురాయభారులొక్కవంక
మేరుమందరముల మించఁగల్గిన మన్నెయుద్దండనాథులొక్కొక్కవంక
జేరికొల్వభద్రాసనాసీనుఁడగుచు । రమ్యగుణహారి మల్కిభురాము శౌరి
భారతక్షీరమయసింధుబంధుమధ్య । లలితపుణ్యకథాసుధాలహరిఁ జేలి. 14

మ. ననురావించి యనర్ఘ్యపీఠిఁ బరమానందంబుతో నుంచి ప
ద్మనవశ్రీభరపశ్యతోహరసుదృగ్వంద్వంబు నం జేనెచా
యనుగారుణ్యరసంబు చిప్పిలఁగ వపారంభశుంభద్ఘనా
ఘనగర్జార్భటమీఱ నిట్లని మెరంగత్కీర్తిశృంగారుఁడై. 15

క. గంగాధరసుకవీంద్రయ । భంగురభవదీయవాక్యపదగుంభనముల్
గంగాధరమౌళినట । ద్గంగాతటినీతరంగగంభీరంబుల్. 16

క. తెన్నని పదముల నడవడిఁ । జెన్నొప్పలుకులను రసము చిప్పిలుచుండన్
సన్నుపు వార్తనటించెడి । యన్నువ సతి వోలెఁ గవిత యమరఁగవలదే. 17

ఉ. పెక్కుకృతుల్ చమత్కృతులు పెంపుగనందితిఁగాని నీదుస
మ్యక్కృతి కన్యపైఁగల మమత్వము వర్తిలదందు లెక్కకుం
జెక్కువగాఁగ గోపికలు మించివసించిన నేమి రాధపై

మక్కువయెక్కువై మిగుల మన్ననసేయఁడె శౌరివేడుకన్. 18

గీ. అట్లు గావున భారతాఖ్యానమందుఁ । గలుగు తాపత్య చరితంబు ఘనత మెఱసి
వివిధశృంగార మహిమల విస్తరించి । కబ్బమొనరింపు నాపేరఁ గవివరేణ్య. 19

క. అనికపురపుఁ దాంబూలము । కనకాంబర రత్నఖచితఘనభూషణముల్
పెనుపొందనొసఁగఁగైకొని । సునిశితమతిఁ గృతి యొనర్తు సొంపుగ నాత్మన్. 20

క. కృతిభారతియిక్కథయా । కృతికినధీశుఁడు మలికియిభరాముఁడహో
క్షితినా భాగ్యము కలిమికి । జతలేదిక జాదులును బ్రసాదములయ్యెన్. 21

వ. అని వితర్కించి సవరస భావాను బంధురంబుగా నేరచియింపం బూనిన తప
తీ సంవరణ ప్రబంధంబునకు ముఖా లంకారంబైన కృతి పతి వంశావతారం
బెట్టిదనిన. 22

కృతిపతివంశావతారము.

శా. ఢిల్లీపట్టణ పుణ్యభూమియని * * *

క. ఆపట్టణంబు తనకును । శ్రీపట్టగు రాజధానిఁ జేసి జయశ్రీ
రూపునిడు కుదుప నమలుక । క్ష్మాపాలకుఁ డేలె సకల జగతీతలమున్. 23

సీ. పడమటను సవాయి బసువనిగాఁ జేసి యచటఁ గొయ్యలగొండ యూవరించె
దమరిమల్లాఖాను దండనంబునఁ గొట్టి హరియించె భానుగల్లాది గిరులు
ప్రథమ దిక్కులయొద్దె పాత్రసామంతుల ధట్టించి కంభంబు మెట్టఁగొనియె
నుత్తరంబునఁ బరీశోడె పాఱఁగఁదోలి మెతుకుదుగఱం బాక్రమించి మించె
నతనిబాగడంగఁ దగదెయాచతురక్షితి । రూఢిగిరిదుర్గ లుంతన ప్రౌఢతేజు
వాహాస్త్రుకరాధి రోహరేవంతమూర్తి । గుదుపషాహినిక్ష్మాపాలు గుణవిశాలు.

సీ. కటకేశ్వరునిదోలి కైవశంబుగఁ జేసెఁ గొండంత జయముతోఁ గొండపల్లిఁ
గంపమందించి తాఖానుండు గౌతమీ తటినిలంఘించి పోఁబుటము వెట్టె
బైడవిరాహచప్రాంగణక్షోణిలో వీఁగఁదోలి బరీదు వెన్నుచూచె
సాగర గౌతమీ సంగమస్థలమున నడిదంబుగడిగెఁ బ్రఖ్యాతిగాఁగ
నష్టదిగ్రాజులను దనకరియుఁగోరు । వెట్టికాపులఁ జేసి మువ్వెట్టిఁగొనియె
నితర ధరణీతలాధీశు లెవ్వరీడు । పృథివిఁ గుదుపనమలుక చక్రేశ్వరునకు. 25

గీ. ఆకుదపశాహి కుదయించిరనఘయశులు మూడుమూర్తులవలె జగన్మోహ నిధులు

ఘనవివేకులు హైదరుఖానవిభుఁడు। జంసతమహీంద్రుఁడిభరాముచంద్రుఁడనఁగ.

వ. అందగ్రజుండు. 27

శా. తీవిన్ హైదరుఖానుఁడుద్ధవిడి యొడ్డేలంది ఖాళింపుచో
నావేళం బెదకొండపల్లి కఘుఁభుణ్యక్షోణి దీప్తారి ర
క్షౌవైయ్యార్తులు వాహినీపతి హరిశ్చంద్రుండు మాఱొక్కన్నచో
జీవగ్రాహము గాఁగఁబట్టుకొనె నక్షీణ ప్రభావోన్నతిన్. 28

సీ. ఘట్టించె నైజప్రతాప వైభవమున ఘనుఁడైన హైదరుఖానవిభుని
బట్టించెగిరివనీ పర్యంతభూములఁ దనకరిపెట్టని దండిరిపుల
మెట్టించెఁగంఖాణ ఘట్టరింఖాకోటి దర్పితారాతుల తలలనెల్లఁ
గట్టించెను బరీదు గర్వభరంబింక భాసురంబుగను గైలాస కోటి
క్షితిని బ్రతిమెవ్వరింక వజీర్లలోన । శౌర్యగాంభీర్యధీరతౌదార్యమహిమ
ననఁగదిగ్దేశములఁగొనియాడవెలసె । మదననిభుఁడైనజంసతమలుఱవిభుఁడు. 29

సీ. అర్థిశేఖరులు ప్రత్యర్థిశేఖరులును ముక్తాతపత్రులై మూఁగికొలువఁ
దనదుకీర్తియును శాత్రవులకీర్తియు రెండుశరదభ్రవిస్ఫూర్తిఁజౌకళింప
నాత్మీయచిత్తంబుసహితులచిత్తంబు ధీరహితక్రియఁదేజరిల్ల
నిజసపత్నులు శత్రునికరసపత్నులు స్వస్థలక్షణలీలసవధరింప
వెలసెఁ జౌరాశిగిరిదుర్గకులపరీత । సర్వసర్వంసహాభారధూర్వహుండు
వసుధపై నాథునికచక్రవర్తిగాక । రాజమాత్రుండె మలుఱభరాముశౌరి. 30

సీ. మునుపు విశ్వామిత్రు ననుచరించుటఁజేసియిపుడువిశ్వహితానువృత్తిమెలఁగఁ
దొలుమేన ధర్మంబుద్రుంచి వేయుట నేఁడుధర్మసంస్థాపనత్వమునఁదనరఁ
గృతముధాత్రీసుతారతుఁడౌట నిప్పోళఁబరవధూటీ సహోదరతజెలుపఁ
బుణ్యజన ద్వేషమునఁ దొల్లి పరగుట పుణ్యజనావనస్ఫురణమెఱయఁ
దలఁచితనసద్గుణాలితోఁగలియుగమునఁ। దొంటిరఘురాముఁడౌదార్యధుర్యుఁడైన
వృత్తవర్తనతో భూమివెలసెననఁగ । గువలయంబేలు నెమ్మదిఁగుదుపశాహి. 31

మ. సమరక్షోణుల మలుఱచంద్రుని జయశ్లాఘా యశోగంగయు
స్విమతాకీర్తికళిందకన్యయయు వెలిస్నిండౌ సరస్వత్యభి
ఖ్య మహారక్తఝరచ్ఛలాత్మనెనయంగా నట్టెముద్యేటి దం

డమునుంగన్ రిపుకోటి కెల్ల గలిగెన్ రంభాపరీరంభముల్. 32

మ. స్మరసాధారణ రూపవంతుఁడిభరామక్ష్మావరుం డుద్ధతిన్
దురగారోహణ మాచరింప నరిసందోహంబు నేత్రంబులం
దరుదాచీఁకటిగ్రమ్ముటర్కనయన వ్యాపారముం గప్పఁద
త్ఖురకోటీపుటఘట్టితోద్ధత ధరాధూళీ ప్రపంచంబులన్. 33

సీ. గురుసారసత్కళా కరుణారసంబుల రామచంద్రులతోడ రాయడించి
పావనగుణధామ పావకత్వంబుల నగ్ని మిత్రులతోడ నవఘళించి
భూభృతి ప్రాభవ స్ఫురితవితీర్ణుల నాగార్జున ప్రౌఢినలువమీఱి
చాపవిద్యాశౌర్య శాశ్వతలక్ష్ముల నరసింహు పరిపాటిఁ బరిమళించి
నవనిధానంబులాత్మీయనయనసంజ్ఞ । యాచకులయిండ్ల తాండవం బాడఁజేసె
రాజరాజును గైకోఁడె రాజులీడె । పృథివి నసలిక్కభరాముభూమీశ్వరుండు. 34

షష్ఠ్యంతములు.

క. హిందూరాయవిభాళున । కిందుకరోద్భవమనసుగుణభృతశీలునకున్
మందేహదేహతాపన । సందేహమహాహృతారిజంబాలునకున్. 35

క. కుతుపనమలుకసుపుత్రున । కతులితచతురిమవితీర్ణహారమిత్రునకున్
బ్రతివారస్తుతసార । స్వతధీరప్రణుతవిజయచారిత్రునకున్. 36

క. కాళీవల్లభసమతా । శాలిమహైశ్వర్యధుర్యసౌభాగ్యునకున్
హాలాహలకోలాహల । లీలాహరణప్రతాపలీఢాభ్రిణకున్. 37

క. ఘాటీవివిధాటీకన। ఘోటీఖురకోటిదళితకులకుధరోద్ధా
పాటలధూళీకుంకుమ । పాటీరవిభూష్యమాణబహుదిక్కునకున్. 38

క. ఇభరాముస్వాద్యత్మున । కభిరామపరాక్రమైకహార్యత్మునకున్
శుభసంపన్నిటలాక్షున । కభియాతివిఘాతనక్రియాదక్షునకున్. 39

కథాప్రారంభము.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నేరచియింపంబూనిన తపతీసంవరణోపాఖ్యా
నంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన. 40

సీ. కౌంతేయులేకచక్రనివాసులై యుండి యజ్ఞసేనసుతాస్వయంవరంబుఁ
గనువేడ్కఁ బాంచాలజనపాలు పోలికి నక్తందివప్రయాణములనరుగ

నర్ధరాత్రంబున నంగారపర్ణుఁడు మధ్యమార్గంబున మాఁగుమలసె
నరుచేత నాగ్నేయ శరబాధ్యమానుఁడై తాపత్యకులదీప దయఁదలిర్చి
నన్ను మన్నింపుమనిన గంధర్వ విభుని । కభయమొసఁగిధనంజయుండనఘతపతి
కులసముత్పత్తి తమకెట్లు గలిగెననఁగ । నాకథాకథనేచ్ఛనిట్లనియె నతఁడు. 41

క. ఓపాండవేయ మీకుల । భూపాలకజాతరత్నములకునుఁగటకం
బైపృథివీకరకటకం । బైపరగునుహస్తిపురమనంతవిభూతిన్. 42

సీ. శ్రీభావిశేషమిశ్రీభావిభవనంబు సారస కలిత కాసార సమితి
ప్రాకార వజ్రదీప్రాకార హర్మ్యంబు కుంజరంజిత భద్ర కుంజరంబు
రమణీయతావాస రమణీయుతవిలాసి కాంచనసౌధాది కాంచనంబు
రాజహంసకులీన రాజహంస కులంబు బంధురమ్య గృహస్థ బంధురంబు
కల్పకానల్ప శోభనా కల్పకంబు । గోపురద్వార చుంబిత గోపురంబు
సింధుజన్మాశ్వ దేశీయ సింధుజంబు । గజపురంబొప్పు జితమరుద్గజపురంబు. 43

క. పనివడి యిల్లిలు దప్పక । కనుఁగొన్నను నెచటనిత్య కళ్యాణము ప
చ్చనితోరణమును గడుమెఱ । యనిగృహమొకటైనఁగలదె యాపురమందున్. 44

మ. అతిగంభీరత నీదఖేయమున నాయ్యన్నిగ్గమంబంది సం
గతమోదంబున నాగకన్యకలు ప్రాకారాగ్ర భాగంబు లె
క్కి తదభ్యర్ణవి యత్తరంగవతిలోఁ గ్రీడల్ సదాసల్పఁగా
ఘృతకాసారములీలభోగవతివర్తించున్ ఫణావత్పురిన్. 45

గీ. చుట్టి మిన్నంది కొనికోట సొంపుమీఱ । నడిమి మణిసౌధ వీథినింపడరె వీడు
పెట్టిఁబెట్టిన పడగల పెద్దత్రాఁచు । పైకిఁదేలిన విధమయ్యెఁ బరిఘమీఁద. 46

చ. జలరుహ శత్రుమిత్ర ఘృణి జాలముచేఁ బొలివోక నిల్చియు
న్వలయపుఁ గొండయవ్వలి యవార్యత మిస్రము నేఁడు తత్పురిన్
విలసిత భర్మహర్మ్య రుచివేమఱు నల్గడసారి వెళ్ళఁగా
వలసలు సేయగాఁదొడఁగె వారకతద్ఘన గహ్వరంబులన్. 47

గీ. హిమకరుఁడుయానగతులనొక్కింతతడవు । మార్గవశమునఁగోటకొమ్మనువసింపఁ
బరిఘసొత్తెంచివచ్చితత్పురముచెలువు । భోగవతిఁజూడనిక్కినపొలుపుమిగుల. 48

ఉ॥క్ష. అన్నగరంబునందు మణిహర్మ్యచయోపరి సీమకెక్కువే

డక్కెన్నలి నాత్ములయ్యెడ నేడంబయి చూపునిగుడ్చి చూచినం
గ్రొన్నన వింటివాఁడమర కుంజరు వీటి విటాలిపైని వాఁ
గ్రన్ననసేయఁ బూని విశిఖంబరి బోసిన చొప్పుఁదెల్పెడున్. 49

ఉ. హారిహిరణ్య హర్మ్యములయందు మెలంగు కురంగ నేత్రలన్
సోరణ గండ్ల మార్గమునఁజూచి తమంబెడఁబాసి మించు లి
చ్ఛారమి యించుచున్నవని సొంపునఁ జేరెడు మాడ్కిఁ జొచ్చెలో
శారద నీరదావళులు సారధిలేమి భ్రమించు నిచ్చలున్. 50

ఉ. క్రొన్నెలతోడబంట్లో లతకూనలో బంగరు కీలుబొమ్మలో
చిన్నిమెఱుంగుదీగెలో కొనెన్నువహించిరి నాఁగనప్పురిన్
బున్నమనాటి రాత్రులను బుణ్యపుఁగన్యలు వాడవాడలన్
వెన్నెలకుప్పలాడుదురు వేడుక నువ్విళులూరఁ జూపఱుల్. 51

మ. జలజాతోత్పలహల్లక ప్రచయ సంచద్గంధముష్టింధయం
బులకించిత్ఫురి ఫుల్ల పంకజ రజఃపూర్ణాంతరావర్త మం
డల సంచారముత్రై విహార గహనాంతర్వర్తి వాతూలముల్
చలువల్ చల్లు నవాఙ్ముఖంబులఁ బురీ సౌధాగ్రవీధీతతిన్. 52

చ. ఘనతర జాలకంబులను కన్నపుగండ్లను దూరితెమ్మెరల్
ననపొడి చొక్కుఁ జల్లిమదన ప్రధనాంత వధూముఖశ్రమాం
బునిచయమాత్తికి వ్రజము మ్రుచ్చిలిపాఱఁగ నూరఁగాపరు
ల్వెనుకొని వెంటనంటి రనలేచెఁ దదంతర ధూపధూమముల్. 53

క. మరుదంకురములు తత్పుర । వరమణి సౌధములఁ గమల వనసౌరభ్యా
గురుధూపధూమరేఖలఁ । బరివర్తనఁ జేసికొనుఁ బ్రభాతము వేళన్. 54

సీ. ఉత్తిప్తశుండా ముఖోద్ధృతస్వర్ణదీపానీయ కల్పిత పారణములు
బహుళఘనీభూత బహుళపక్ష క్షపాచటులాంధకార విస్మారణములు
జంగమవైఖరీ సంగత ధౌరేయ ధరణీధరాఘు సాధారణములు
బలిత కోపావేశ బలనిషూదన ఘనకఠిన వజ్రోద్యమా కారణములు
స్వైరసంచార మండలీ సాహసిక్య । ధారణప్రౌఢిమా క్షమా ధోరణములు
విమత నరనాథ సైనిక వీరదర్ప । హారణంబులు తత్పురీ వారణములు. 55

శా. ఛత్రచ్ఛాయఁ బరిభ్రమించు ననిల స్కంధస్వరా సంగతిన్
జైత్రత్వంబునఁ బొంది దేవమణిభాస్వచ్ఛోభఁగ సద్భావమై
చిత్రిన్ వర్తిలిసాధులన్ మనిచిమించెం బంచకల్యాణులై
ధాత్రీమండలిఁ బట్టభద్రుల గతిం దత్పట్టణాశ్వీనముల్. 56

గీ. జవన పవనంబుకన్నను జవముగలిగి । మలయు తమకెందుమఱియగమ్యంబులేక
కన్నుల కగోచరంబులై కనకకలిత । రథములమరునప్పురి మనోరథములట్లు. 57

క. చప్పుడు వినఁబడునంతనె । చొప్పడు గురుతేయఁగలరు జోదులనంగా
నప్పురిగురిఁ గనిమేయుట । చెప్పఁగ నేమిటికిఁ గడువిచిత్రంబనుచున్. 58

సీ. వేదసమూహంబు విగ్రహవంతమై యెలసిల్లెవనమించు విప్రచయము
కీర్తిప్రపంచముల్ మూర్తీభవించిన చందంబునొందు రాజన్యకంబు
నవనిధానంబులు నవయవ్వులైనట్లు వర్తిల్లునేప్రొద్దు వైశ్యసమితి
యారంభసంభార మాకారముధరించి మాపట్టు గతిఁబొల్చు శూద్రగణము

గీ. చైత్ర రథనందనంబులు శంభుమిత్ర । జంభశత్రుపురద్వయీసవిధవసతి
యుజ్జగించి ధరాస్థలి నస్మరీతి । కరిపురంబునఁ దనరె శృంగార వనులు. 59

ఉ. శంబరదైత్యు నుక్కణఁచి చక్కెరవిల్తుఁడు వానిమాయనె
య్యంబునఁబూని చేతి విలునమ్ములు నవ్వలఁబెట్టి తా వినో
దంబుల నైక రూపములుదాల్చి చెలంగెడునో యనంగ వి
లం బురిలోఁజరింతురు విలాసిజనంబులు వాడవాడలన్. 60

సీ. పూవులసరులెత్తి భుజమూల మండలీ కాంతిచేఁ జంపక భ్రాంతిఁజేసి
విరులఁగంటిరెయని వీక్షణంబులసన్నఁ గావించియుత్పల క్రమమొనర్చి
విలువచేమైజారు విదలించుకాంతిచేఁ గుందకుట్మలశంకఁ గుదురుకొల్పి
హస్తాంబుజంబుల నప్పటప్పటికెత్తి జలజాతవిచికిత్స సంఘటించి
యేకజాతి సుమంబు లనేకజాతి । కలితసుమనఃకదంబంబుగా నొనర్చి
వలచితజీతీపుఁ బుట్టించి పిలుతురర్థి । గట్టివాలుంబడంతు లప్పట్టణమున. 61

ఉ. వీడిన కేశబంధములు వీడియు వీడని నీవిబంధము
ల్వాడని కెంపువాతెఱలు వాడియువాడని యంగవల్లిక
లూడిన ఘర్మబిందువులు కూడియుఁ గూడని మందయానము

ల్వాడలఁ జూపవెల్లుమురు వారవధూటులు వేఁగుఁబోకలన్. 62

వ. వెండియు నఖండ వస్తు మండితంబై స్వర్గ ఖండంబనంబరగి నిచ్చలు దమ్ము ము
చ్చమునిఁగించిన మత్సరంబునఁ బెచ్చు పెరిగి యిరులచ్చ వెన్నెల లచ్చంబున మె
సవిన యచ్చందంబునం దర్ధ వికచకుసుమ విసర గర్భితంబులైన ధమ్మిల్ల బంధం
బులవలనను, మరులుకొని నెఱి కురులను పెన్నుదుల తెరువునఁ గోరిక లీరిక లె
త్తం దారక లభిసారికలై ముఖ తుషారకరు చేరికకు నేఁగెడు ననం జెలువారు
చేర్చుక్కలఁ దనర్చిన సీమంతవీథులవలనను, థళథళ మెఱయు తొలుకటి మెఱు
పుల మిసమిసమను వసంత లత లామనికెడకుఁ బరప నోరపుగల కనుఁ గలువ
కోనల వెడలు తళుకుంజూపులు కణఁగంబులకు నన్నువయిడిన యిందునకుం బ్రీతి
గనుపకృతియు నరుగుచు నెనరుదనర ముత్తియపుఁ దటాకంబులని రాకావిధుచం
ద్రికల నీను వీనులవలనను, నెమ్మోము చందంబుల కమ్మదనంబునకుం గ్రమ్ము
కొను కొమ్మతుమ్మెదలకు వెఱబొమ్మలైన ఘ్రాణ చంపకంబులను, వంశ నాళం
బుల నాళీక నాళికుండు సుర ఘంటాపట పర్యట ద్విటపర ధీరతావిహంగంబుల
పఠనాదంబూనిన కప్పురపుటుండల తెఱంగునఁ జెలంగు నాసికా రత్నంబువల
నను, విచిత్ర విద్రుమభంగంబులపై నక్షుద్ర సముద్ర వీచీ మగ్రదా జీవశంబునఁ
దలపోప తండంబులై నిండిన డిండీర మండలంబు పగిది రంజకంబైన కెంజిగురు
పుంజంబుమీఁదఁ జలించు మంజుసుమ మంజరుల చందంబున బొమ్మించు గెమ్మో
వులను సాంధ్యరాగంబుపైఁ జాలుకొను చిరునగవు సోగ వెన్నెల వెల్లికిందల్లడిల్లి
పయ్యెద చెఱఁగుల మఱుంగిడుకొనియు మదిఁ బెగడుఁ దుగుపఱచి మొగమునెడఁ తొ
గలచెలి మొగిదలకు నెగరందలంచి పరిచయముగఁ దొలుదొలుత పిల్లచందురుల
నంక భాగంబులఁ గలయనిడుకొని ముద్దాడు జక్కవకవలకై వడి నమరు నఖలి
ఖిత రేఖాలంకృత కుంకుమ కుచకుంభ యుగళంబులవలనను, సుకుమార బాహు
మృణాల వల్లికాగ్రంబునం జెంగలించు ప్రశస్త హస్తారవిందంబులచుట్టు నావ
ర్తించు కేసర పరాగభరిత భసలకలభ విసరంబును బోలెఁ బొలుచు హరినీల
మణి కంకణంబుల వలనను, నభః కుసుమమాలికా వికాసంబు లాశ్రయాసిద్ధం
బులను నైయాయికసిద్ధాంతంబు ప్రత్యక్షప్రమాణంబును బూర్వ పక్షంబునుగా
వింపంజాలిన నెన్నడిమి పొక్కిలి పొన్న పూవుల వలనను, నెత్తంపు నెత్తమ్ముల

చెలువమ్ము గల చరణమ్ములకుఁ దారొసఁగిన్న రవిమయూఖ మంజరుల పోలి
కందనరు సింజానమంజు మంజీరంబులవలనను రంజిల్లి యొరలుదివిచి జడిపింపఁ
బూనిన యించువిలుతుని తళుకుఁ గైదువలకైవడి వెలంగు వారనారీమణి కదం
బంబులవలనను నభిరామంబై యొప్పు నప్పురంబునకధీశ్వరుండు. 63

చ. శరణనికోరివచ్చి తనుసాగిలి మ్రొక్కిన వైరికోటులం
గరుణనుజూచి మాన్ములయుగబ్బి మహీశుల గీటడంచి భా
స్వర భుజవిక్రమావృతకు సంవరణుండయి సంతతంబు సం
వరణుఁడు తత్పురీవర మవారణనేలె నతిప్రతాపుఁడై. 64

ఉ. అక్షయ వస్తుసంపదల కాకరమై సురకోటికెంతయు
వీక్షణహృద్యమై భువన విశ్రుతిఁగాంచిన హస్తినాపురీ
రక్షకుఁడానృపాలుఁడు కరంబనురక్తి మెయిన్వసించె బం
చాక్షరి యందునున్న త్రిపురాసుర వీరవిభాళు కైవడిన్. 65

చ. నరహర దైత్య సంహరులు నైజవరాంశములెల్ల నొక్కచోఁ
దిరములుగా నొనర్చి జగతీతలమెంతయు నేలవచ్చి ని
ల్చిరనఁగ నామహీరమణ శేఖరుఁడారయఁ జెల్వొకన్ క్షమా
భరణమనన్ వృషాభిరతి వాయని జక్రపుఁ బంపు సేయుటన్. 66

ఉ. సంగర రంగభూములను సంవరణ క్షితిపాలు సద్భుజా
సంగత ఖడ్గరాహువు విశంకట టంకనిరంక శౌర్య ని
ర్భంగ విరోధి యూధముల పాండురకీర్తి మృగాంకుఁబర్వ సం
ధింగబళింప శోణతటి నిండఁగఁ గ్రుంకును భూతసంఘముల్. 67

మ. బలవద్విట్స్పృహాకారియై దనుజులంభంజించు నమ్మేదినీ
లలనాధీశ్వరు సద్గుణ ప్రకరము ల్గంధర్వ లీలావతీ
తిలకంబుల్గణుతించి చందురునియందే బింబసారంబుచే
సెలగల్వొట్టినరీతిఁ దెల్పును విధుచ్ఛిద్రంబుఁ దారావళుల్. 68

సీ. కరుణారసపుఁజూపు నగుణాభమగుతూపుఁ దగహితాహితులపైఁ దగులఁజేసి
నిశిత తేజస్స్ఫూర్తి విశదరాజత్కీర్తి పుష్పవంతులతోడఁ బోరఁజేసి
యుచిత శిక్షారూఢి రచితరక్షాప్రౌఢి దుష్టశిష్టులమీఁదఁ దొడరఁజేసి

ధీరతామహిమ యుదారతాగరిమయు సురనగంబులఁ గిన్కఁ బరగఁజేసి
ధరణిఁ బాలించెఁ గీర్తిదీప్త ప్రతాప । భయవశాంఘ్రి సరోరుహ ద్వయసమీర
వినమదజరత్తరవిబింబ వితతరూప । వరకిరీటాఢ్యరిపుఁడు సంవరణనృపుఁడు. 69

ఉ. సారవిఘాతి రెండవ వృషధ్వజుఁడాకృతిచేఁ దృతీయ బృం
దారక వైద్యుఁ డిద్ధ శుచితాగుణమందుఁ జతుర్థ పావకుం
డారయ భూమిమోఁచుటకు నైదవ దిక్పతి దానరేఖచే
నారవ కల్పవృక్షమన నన్నరపాలుఁడు మించెఁ గీర్తులన్. 70

శా. ఆరాజేంద్రు ప్రతాపవహ్ని దివిజేంద్రారాతి ఘోరాటవీ
ఘారంబుల్వెసనేర్చి వజ్రము పసల్వారించినం గాంచి దు
ర్వారజ్వాల కరాళ బాడబశిఖావద్దావధూమధ్వజు
ల్తోరంబైన భయంబునన్జలకుభృద్గ్రీల్ స్వధ్వస్సులై రుద్ధతిన్. 71

గీ. ధాతవన్నెఁ జూడఁ దత్తేజ మొరయఁగా । మెఱుఁగు వచ్చెఁగాక మేరుగిరికి
శైలరాజమునకుఁ జామీకరప్రాప్తి । గలిగియుండనేమి కారణంబు. 72

చ. వికట విరోధి రాజులటవి న్గిరిదుర్గము లాశ్రయించి యొం
డొకరికిఁ బెట్టకుండ్నైన నృపోత్తముఁ డందఱక్రొవ్వడంచి ము
న్వికలులఁజేసి క్రమ్మఱఁగ నిల్పునువారుబలిష్ఠమైనఁ గ
ర్షకుఁడది పెల్లగించి యపరస్థలి నాటిన చందమొందఁగన్. 73

ఉ. శాలివనంబులందిరుగు శారికల న్రోదచేసి రొప్పుచున్
జేలఁబడింజరించి నునుజేల చెఱంగున నాననశ్రమాం
భోలవముల్హరించుచు నృపుంగవు నాతనిఁ బాడుచుందు రా
బాలవయః కథానుగుణపద్ధతిఁ బామర భామినీజనుల్. 74

క. ఇలభరియింప నృపాలుఁడు । తలయెత్తిన నాఁడుమొదలు స్థైర్యముతోడ
న్దల లెత్తిరి ఫణివల్లభ । కులశైలదిగంత దంతి కూర్మ కిటీంద్రుల్. 75

క. మానసభవు చెలువంబున । మానుషముగ గెలిచియున్న మహిపతిఁ గానిరో
మానవతతులిడఁబోయిన । మానవ సతులకును ధరణి మండల మందున్. 76

ఉ. ఆతని చెల్వమెట్టిదో ధరాధిప జైత్ర తదీయ దండయా
త్రాతతదనంత రోద్ధిత పరాగము మిన్నులు ముట్టినట్టి వే

ణీతట సంగతంబయిన నిజకరవల్లభురాణి కల్పకో
ద్యానలతాంత రేణువని బొంకును భర్తకుఁ దప్పఁ బ్రియంబునన్. 77

క. ఆరాజన్య కుమారుఁడు । తారుణ్య వయోవిభూతిఁ దనరెవసంత
ప్రారంభ సమయసంభ్రమ । సారశ్రీకలిత నవరసాలముఁబోలెన్. 78

వ. ఇవ్విధంబున నవయౌవనారంభంబున జగన్మోహనాకారుండైనవ్వాఁడుఁ బరువం
బుగల పువ్వుకైవడి షోడశ కళా సంపూర్ణుండై యుద్దాన రేఖాలక్షితుండై సభ
ద్ర దంతావళంబు లేవ ననన్య సామాన్య లావణ్యంబునకు నాటపట్టయి కంతుజ
యంత వసంతాదుల మందాక్ష భరామంద పారావార నిమగ్నులంగావించి పి
క్కటిల్లిన చక్కదనంబునకు దిక్కయిన యక్కువలయేశ్వర మూర్ధన్యుం డొ
క్కనాఁడు. 79

సీ. బృందారకానీత మందారదామంబు కమనీయమౌళి భాగమునఁ జుట్టి
ఘననూత్న నవరత్న ఖచితకిరీటాది కలితభూషణము లంగములఁ బూని
మృగమదకాశ్మీర మిళిత చందనచర్చ మిసమిసల్వారంగ మేననలఁది
చెఱఁగులలోవంక మెఱసిరింగులువారఁ బసిఁడివ్రాఁతలపట్టుపటముగట్టి
కటకబాహుల్యాప కంఠ శృంగారవనము । చూచు వేడుక వెడలెఁగంచుకవితానె
జయజయధ్వానసంభ్రమసమయమిళిత । మహితరాజితమగుసభా మంటపంబు.

వ. ఆసమయంబున సేవాసముత్సుకులై యొండొరుంగడచి నడతెంచి యంజలిపుటం
బులు మకుట తటంబుల ఘటించు నిఖిల దేశాధీశ్వర కుమారుల నవలోకన మా
త్రంబునఁ గృతార్థులంగా నొనరించి, విగళిత నితంబంబును, దట్ల్లతా సముల్ల
సితకనకరజ్జు సంయుతంబును, ధగద్ధగిత వివిధ కిరణ భరిత సురథ సుస్థలిత ని
స్తుల పరిస్తోమంబును, గండస్థల పరిస్రవన్మద జలాసారదుర్దినంబునగు గంభీరవే
దియను కుంభీంద్రంబు నారోహణంబు సేసి ప్రావృషేణ్య వాహంబు నెక్కిన
పర్జన్యు చందంబున ఘంటాపథంబునఁ జనునెడ దివిజనిచయంబు పుష్ప వర్షం
బులు గురిసెనో యన హర్మ్యాగ్ర భాగ సంచత్పుర వధూజనులు చల్లిన యా
చారలాజ సమాజంబులు పయిందొరుగ నల్లనల్లన గంభీర గమనంబుల నారా
మంబుడాయఁజని గజావ తరణంబొనరించి హితమిత పరివారపరివృతుండై.

సీ. మాకందమందార మల్లికామాలూర మాతులుంగ మధూక మండితంబు

కర్పూరకదళికా కరవీర కౌశిక కుందరాళి కదంబ కాంతిదంబు
వాసంతికావల్లి వకుళవంజులదివ్య వరపర్ణినీవార వైభవంబు
రాజవృక్షరసాల రాజోదనస్థల రాజీవ రాజీవిరాజితంబు
నైనయాకేళి వనవీధి కాంతరంబుఁ । జొచ్చి సలలిత ముకుళిత సుమితఫలిత
తరులతా విభ్రమంబుల నరయసలిచి । చాలఁజూపట్టెనవ్వసంతుఁడనఁగ. 82

సీ. మవ్వంపు విరవాజిపువ్వుఁ గొమ్మలలోనఁ జిక్కిన కలిగొట్టు చెట్టుఁజూచి
గురువింద పూగుత్తి గుబ్బలతాకునఁ బులకించునెలమావి పొదలఁజూచి
మొల్లంపు మొల్లల పల్లవాంగుళముల గిలిగింతలకునొప్పు ములగఁజూచి
పరిసర ఫణిలతా పరిరంభణంబున మ్రాన్గొన్నలేఁబోక మ్రానుఁజూచి
తనమనంబున ముచ్చటఁ గనినరీతి । సౌరదినమ్యోషఁ బలుమాఱు చుట్టివచ్చి
యుర్వరామండలేశ్వరుండొయ్యనొయ్య । నరిగె నశోకతరువాటికచటు గదలి.

శా. రక్తాశోకము యావకద్రవ పరిభ్రాజద్వధూపాదసం
సక్తిం గోరకనేవగించు గతి లజ్జానత్రి తానంగుఁడై
రక్తాపాంగుఁడు రాజుచేరె నవలక్ష్ ద్రాక్షావలిక్ష్ నూత నా
సక్తుల్నారె తలంప నెట్టిమెడల న్సర్వంసహాధీశ్వరుల్. 84

ఉ. క్రాలెడు పూవుగుత్తుల శిరంబుల గంజెడలట్లు తాల్చి ని
ర్లోలము నిద్రుమంబుల విలోకనఁజేసి సుమచ్ఛలంబున
న్బాల వధూకము ల్తపసుపండిన వెనుఁజడ ల్ధరింపఁగా
నేలయటంచు నవ్వఁగ మహీవలయేశుఁడు చూచె వేడుకన్. 85

గీ. మదటబండిన దానిమ్మమ్రానిపండ్లు । శుక్తికైవడివిరిసినఁ జూచివిభుఁడు
పద్మరాగంబు లపరంజి పాత్రనునిచి । యారతిచ్చెనువనలక్ష్మి యనుచుఁబొంగె.

క. మలయాచల నిలయానిల । వలయాచలగతుల రాలె వనకుసుమంబు
ల్వొలిచాగవిలుతుఁ డవ్విభు । చెలువున వెఱఁగంది వదలుచే దూపులనన్. 87

సీ. గడెనున్నదామేటి గమికాని పెనుచిప్ప పదభద్రపీఠమై కదలకుండ
నతలాదికములైన నైదు రెండు జగంబులాల వాలఖ్యాతినావహింప
నంతరిక్షంబెల్ల నాద్యంతమునఁజూడఁ బ్రకటప్రకాండమై పరగుచుండ
స్వర్లోక జనలోక సత్యలోకంబులు శాఖాశిఖా ప్రదేశములుగాఁగ

నరయనీరేడు జగముల నాక్రమించి । విశ్వరూపంబుఁ గైకొన్న విష్ణుకరణి
నమరికన్నుల కద్భుతం బైతనర్చు । ఘనరసాలంబుఁ గాంచె సజ్జనవిభుఁడు. 88

వ. వెండియు నయ్యామ్రమ భూజంబు భూచక్రంబునకు నీడగాఁ బట్టిన హరిదాత ప
త్రంబు చందంబున వియత్తలంబు నొత్తరించి నెత్తమ్మినంటు మించు నొక్కొంచు
కయు నుడియనీక యాచ్ఛాదించినం గినుక పొడమిన మాడ్కి వేడి చూడ్కిం
డెకతెక నుడుకంజేయు తోటం దరుగుహాముఖంబుల నెటి నిగణమించు చంచరీ
క సంచయంబుల కరువలెందవిలి రవులుకొన్న యరవలియుం బొవలునుంగా గగ
నపథంబునం దిరుగునెడం గిసలయపుటంబులం దగులువడిన యుడుగణంబులు మ
ద కరటి కుంభ యుగళ విదళన ప్రకట కంఠీర వఖర నఖర ముక్తంబులగు ము
క్తాఫలంబులుంగా గులమహీధరంబు సారూప్యంబు వహియించి యొండొక
యెడ నిరశన పథంబునం బ్రవర్తించు పరభృత భ్రమర కీర విసరంబులకు నన
వరతాన్న సత్రంబు లిడినక్రైవడి పల్లవగుళుచ్ఛ ఫుల్ల కుసుమోల్లసిత ఫల తల్ల
జంబులచేత సల్లలితంబై నభోమధ్య సమధ్యాసీన తారకా లింగేశ్వరునకు స్థా
ణుత్వంబు నివర్తింపంజేయు శాఖోపశాఖలచే నభిరామంబై నిలింపదంపతులకు
విహరణ స్థావరంబై నక్షత్ర గ్రహతార కంబులకు విశ్రమ నివాసంబై యుండ
నద్భుతంబును నతియశ కౌతుకంబును జెనఁగొన్నమనంబుతో నమ్మేదినీశ్వరుం డ
మ్మావి నీడకల్లల్ల నరుగుడెంచి యవ్వెడ నొక చంద్రకాంత శిలాతలంబున సు
ఖోపవిష్టుండైన సమయంబున. 89

క. ఘృణిశాలి కంకణారుణ । మణిపంక్తిం గాంచి దాడిమఫలాశనుఁడ
న్మణిబంధముపై వ్రాలెను । గణుతించుచు నొక్కచిలుక పటువేగమునన్. 90

సీ. ఫులుదిండిమ్మాసికంబుల వన్నెగలయీఁకెలొకపంకఁజీఁకట్ల నుసుకుకొలుప
గరికిచాయనుమించు గరుదంచలచ్ఛాయ హరిణంబులకు నడియాసకొలుపఁ
గుంకుమపత్త్రము లుక్కవలయ రక్షక క్షౌమవాసముచంద్ర కావిగట్ట
నచ్ఛగోరచ్ఛద గుచ్ఛంబులొకచక్కి దీనారటంకాల శోనగురియ
విశదపత్త్రంబులొక్కచో విస్తరించి । చక్కఁజందురు మిసిమినిధిక్కరించి
దివ్యమగు రాజకీరంబుఁ దేరిచూచి । నృపతి యొక్కింత తడవునిర్నిమిషుఁడగుచు.

ఉ. వ్రాలిన పంచసాయకుని వార్వము నీక్షణచేసి విస్మయో

ద్వేల కుతూహలంబులు మదిందగుపారఁ బయోధిమేఖలా
పాలక మండలేశ్వరుఁడు పద్మ ఝషధ్వజ లక్ష్యమైన కెం
గేలఁదదంగము న్నిమిరెఁ గేలిరసార్ణవ మగ్నచిత్తుఁడై. 92

గీ. రూపసంపద చెల్వమునోపలేక । యోడె జాబిల్లి మేనల్లుఁడుఁ పధగాఁగఁ
దనపు సామ్రాజ్యి తేజిని బనుపఁబోలు । ననుచుఁ బలికిరితమలోన నాత్మజనులు

వ. అయ్యవసరంబున నారాజకుమారుం డనేక ప్రకారంబుల గారవించి యపార
కారుణ్య రసకూలంకష హృదయపంకజుండై సద్యోవిలాస పచేళిమ సహకా
ర ఫలంబులం దెచ్చి యిచ్చిన వామేతర చరణంబుపై నుంచి చంచూ పుటంబుల
విదళించి మధుర రసంబు లాస్వాదించి కరాం గుళి నిపీడిత రసాల రసంబులు
గ్రోలి తదీయాంగుష్ఠంబునకుం జీరమరిలు నిమురుకొని యుండ నచ్చిత్రవర్ణ వి
హంగ పుంగవంబుతో నారాచ సింగంబు ధనుర్ధరుండైన పురుహూతు చెలువం
బుదాల్చియుండెఁ దదనంతరంబ. 94

ఆశ్వాసాంతము.

శా. పాటీరాచల హాటకక్షితిధరప్రాక్పశ్చిమక్షోణిభృ
ద్వాటీ కూటగు హానిబద్ధనవ ప్రాఘిష్ఠ శార్ఙ్గాయుధ

* * * * *

ధ్ధాటీ దుందుభి ఘాంక్రియా బధిరి తద్ద్యావాపృథివ్యంతరా 95

పంచచామరము.

కళావతీమ తల్లికా వికాస గల్లపాలికా
విలాస దర్పణావలోక విభ్రమైక లాలసా
గళద్గళ స్థలత్పద ప్రగల్భ నిష్ఠతచ్ఛర
శ్ఛలతరంబంధితాహిత ప్రచండ చంద్రహాసకా.

గద్య. ఇది శ్రీమద్గురు కృపావిశేష లబ్ధ సార సారస్వత పవిత్ర విలస ద
ద్దంకి వీరయామాత్య పుత్ర సరస గుణసాంద్ర గంగాధర కవీంద్ర
ప్రణీతంబైన తపతీ సంవరణోపాఖ్యానంబను శృంగార
కావ్యంబునందుఁ బ్రథమాశ్వాసము.

•

శ్రీ

తపతీసంవరణోపాఖ్యానము.

ద్వితీయాశ్వాసము.

క్ష్మామతుకవలయపాలన । సామర్థ్యవిశేష శేషశయన జయ శ్రీ
ధామ మహౌన్నత్యకళా । హేమాద్రికులేంద్ర మలికి యిభరామేంద్రా. 1

వ. అవధరింపు మారాకుమారుండు సవయస్కులగు సఖులతో నిట్లనియె. 2

ఉ. ఈశుకరాజు నెయ్యెడల నెన్నఁడు నేను మదీయపట్టణా
భ్యాశ వనాంతరాళ తరుపంక్తులఁ జూచి యెఱుంగమున్న మీ
రీశబలచ్ఛద చ్ఛురితహృద్యతర ద్విజశేఖర ప్రతీ
కాశకమైన రాచిలుకఁ గంటిరె ! చెప్పఁగనైన వింటిరే ! 3

సీ. ఎందుండి వచ్చెనో యివ్వనస్థలికిని బంచవర్ణంబైన పక్షిరాజ
మెచ్చోటనుండెనో యీబింబఫలభోజి మనపొలాన మెలంగ మనమెఱుంగ
మిదిప్రోది చిలుకయానెన్న నన్యముగాదు ప్రాసిపైఁ జిలుకకై మఱఁగియున్నె
యిదియుండు వనవాటియేలనే మిటవెల్తి యాసేచనకమూర్తి యండజంబు
భారతీదేవివీణతోఁ బలుకుచిలుక । యిదియకాఁబోలు లేకున్ననీధరిత్రి
నమృత మధురాక్షరములైన యట్టిపలుకు । లితరకానన శుకరాజి కేలగలుగు. 4

సీ. కలిగెఁబోమన కేలి కనకపంజరశారి కలకల్లఁజదివింపఁ గడఁగునోజ
యబ్బెఁబోమనరాజ హంసమండలికెల్లఁ గవనముల్ వినిపించు కవివరుండు
చేరెఁబోమనప్రోది చిలుకబోదియలకు గానవైఖరి నేర్పు గాయకుండు
దొరకెఁబో మనగృహాంతర మయూరములకు నాట్యంబుశిక్షించు నటవిభుండు
మనభవననర్మ విపినసీమంబులందు । వితతమధురఫలంబుల విఱ్ఱవీఁగి
చాలసంపన్న గార్హస్థ్యలీలనున్న । యామ్రసాలాది తరువులకమరె నతిథి. 5

C

క. ఇదె మాఁడుండీ పతంగము । మదిలోన సదుత్తరముగ మఱుమాటాడం
గదిరెడుగతి నేఁబలికెన । యుచితంబుల నాలకింప నొగ్గడువీనుల్. 6

వ. అని బహు ప్రకారంబుల సబహుమానంబును సానురాగంబును సోల్లాసంబు
నుంగా నెచ్చెలులకుంజూపి యారాజ తిలకుండు పలుకుచున్న సమయంబున రా
చిలుక మనుష్యభాషణంబుల నిట్లనియె. 7

తపతీ సౌందర్యము రాజుతోఁ జిలుక చెప్పట

ఉ. భూవలయాధినాథ! పరిపూర్ణకృపైకనిధాన! నీమనో
భావక భావుకత్వపరిపాటికిఁబాటికి రావత్రప్రియం
భావుక మామకీయ మృదుభాష లశేషకళావిశేషవి
ద్యావిభవప్రభుత్వము నుపార్జితసర్వజగత్ప్రశంసయుక్. 8

వ. మహానుభావా భవదీయ పరిజ్ఞాన చాతుర్యంబునకు మముబోటి తిర్యగ్జంతువుల
కు నెంతదూరంబు నీహస్తావ లంబనంబు గలుగుటంజేసి ప్రశస్తుండనైతె; చరితా
ర్థుండనైతి; పురాకృతంబులయిన సుకృతంబులు ఫలోన్ముఖంబులయ్యె; నీవకారణ
బంధుండవు. కాన భవద్దర్శన ఘటీయంత్రంబు మదీయమనఃకూప కథారసంబుల
వెడలించుచున్నయది; మీయానతిచ్చిన ప్రకారంబు నగుదు; నస్మదీయ వృత్తాం
తంబు వినిపించెద; సావధానమతివై యవధరింపుము. 9

సీ. బంగారురంగైన బ్రహ్మాండభాండంబు మెఱుఁగడు నెవ్వానిమేనిచాయ
భర్మభూధరశృంగభాగంబునారవెట్టుఁ బ్రతిదినం బెవ్వానిరథపథంబు
ముకుళితాంబుజబద్ధముఖరాళిమోక్షజాతోత్సవం బెవ్వానియుదయవేళ
✓ గ్రహచిత్రితాకాశరంగవల్లికఁద్రొక్కు సీవసత్తులెవ్వానిసితకరములు
రజనిదినములు మేరలేర్పఱుపసమతఁ । గడఁగు నెవ్వానిసూతుఁడగ్రగనమణికిఁ
దపతియనఁగలయువతి రత్నముజనించె । రత్నమునఁబుట్టు నొండొకరత్నమనఁగ.

ఉ. సారససంభవుండఖిల సర్గనిమిత్తముగూర్చియున్నశృం
గారరసంబునెల్లనిడి కౌతుకమొప్పఁగనీతలోదరిం
గారచియించియొండొక సుగంధిస్వసంపఁగలేమిఁ బట్టుచే

దారలువెట్టుఁబిమ్మటను బచ్చెసబుద్ధులఁగాఁ గెబ్రాహ్మణుల్ ! 11

చ. అనయము కోమలాయతము లాచమరీమృగవాలభారముల్
వెనుకకుఁ జెన్నయుండునఁట వేమఱునిప్పటవేళ నానితం
బినినునుసోఁగవెండ్రుకల మేలిమికిం బ్రతియించునందఱుం
బనివడివచ్చితోకలెగబట్టుదు రేమనవచ్చుభూవరా ! 12

చ. కమలముపూర్ణచంద్రముఁడు కాంతిఝరైక నిదానులయ్యునీ
రమణిమొగంబుచెల్వునఁ బరాజయమందుట సిద్ధమిప్పుడుం
దమకుఁబరస్పరంబు ముఖదర్శనమబ్బినవేళఁ దమ్మినే
గమెముకుళించుఁ జందురుఁడుగందు మనంబునసిగ్గుజేఁకగన్. 13

గీ. చక్కఁదనమున నాసరోజాతగంధి । పాటికలకంఠిలేదని పద్మభవుఁడు
వ్రాయులిపికాస్పదంబదే వనితనుదురు । వేఱెయడుగంగ నేలతద్విభవలీల. 14

క. లోకేశుఁడు నిర్మించుచు । నాకామినిఫాలఫలక మందక్షరముల్
తేకులుగవ్రాసియిరుగడ । శ్రీకారములిడెనయట్లు చెలువగువీనుల్. 15

క. తెలివకటివఁకబొమ్మలు । తెలుగంటిసిడెంబుగలుగు ధీరునిచేతన్
మెఱయువెలిచాగవింటికి । వెలబొమ్మలనంగఁ దనరువిభ్రమమెసఁగన్. 16

సీ. ఇంతికన్నులతోడ నీడనవచ్చునే గండుమీలవినీరుగారుచుండు
నతివచూపులకును బ్రతియనవచ్చునే మరునిబాణములకు నెరసుదఱుచు
తరుణిదృష్టులతోడ సరియనవచ్చునే కలువపట్టుపగలు గానలేదు
పడఁతిచూడ్కులతోడ బాటనవచ్చునే కేఁజీకులైననీరేరుహాములు
నీరుగ్రమ్మక యెచ్చోటనెరసులేక । చూడఁదగియెల్లపొద్దునుసొంపుపూని
కొలఁదివెట్టినఁ దరగవకోమలికిని । జేరలంతలుగన్నులు ధారుణీశ. 17

గీ. తరుణినాసతోడఁ సరిపోలఁజాలక । చాలనుడుకుచుండుఁ జంపకంబు
లందుకతనఁగాదె యఖిలజనంబులు । ముడువవొల్ల రిపుడుతోడవుగాను. 18

క. ఆకమలానన పలుకుల । నే కోరిశుకంబు లుండు నెడబాయకయి
య్యాకలముమెసవి పలికెడి । కోకిలముల కథయదెంత కువలయనాథా. 19

సీ. చిఱువేరుచాయతోఁ జెలిమిసేయునుగాని తొలుసంజమసలక నిలువలేదు
మసలనివన్నెచే మహిఁమఁగాఁచునుగాని పవడంబుభరిత మార్దవముగాదు

మార్దవభరితమై మలయుచుండునుగాని తలిరాకుమాధుర్య ధర్మిగాదు
మాధుర్యధర్మియై మహినిరంజిలుఁగాని బింబంబు గంధబంధంబుగాదు
పలుకఁబాఱని కెంజాయఁ బరిఢవిల్లి | మార్దవసమంజసంబయి మధురమగుచు
వదనపంకజ వాసనావళితమైన | తరుణి కెమ్మోవి తలఁపఁ జక్కెరలదీవి. 20

క. పవడంపు మోవి కెంపున | సవసవగాఁ జంద్రికావిచరినద్దిన యి
ట్లవిపలువరుసలె యమరును | నవదాడిమ ఫలచయంబునలువ్రదలిర్పన్. 21

గీ. తరుణకలకంఠకంఠి కంధరముతోడఁ | జెలిమిచేసిన జలజంబుచులుకనగునె
✓పోరిపోరి కడా తమవారి కెడసె | బల్లిదునివైరిఁ గూర్తురే బంధులైన. ✓ 22

ఉ. సూనశరాసనుండయిన జోదుకుఁదూణవిభాతినున్నయీ
మానవతీభుజంబులను మార్కొనశక్యమె పంకజాకరో
ద్యానమృణాళ వల్లులకుఁ బైనిబటారమెకాకవారికిన్
లోనలాటారమాట మదిలోకులెఱుంగరె వేయునేటికిన్. 23

ఉ. అక్రమలాక్షహస్తముల యందము నేమని విన్నవింతునే
నొక్కొకవేళ నక్రసలయోష్ఠి సమీపమునందునున్నచోఁ
జొక్కపుఁదమ్మి పూవులనుచుందరుణ భ్రమరాళివ్రాలుఁ గెం
పెక్రొనపల్లవంబులను నిచ్చనుడాయును గండుఁగోయిలల్. 24

గీ. పద్మకోశస్తబకకోక పద్మకుంభ | కలశములబాల చనుదోయి గెలుచుటరసి
పేరుకొనిదుఃఖమిహపంచభిస్సహాయని | మనసునెవ్వనుడుగునద్రిమండలంబు. 25

మ. నవలావణ్యపుఁ గుప్పలైనచనుఁగొండల్ రెంటినెంతేయుఘే
ష్టవిహారంబులుసల్పి నాభియను కాసారంబులోఁ గంతుదం
తివగాహంబొనరింపఁ బోవనటమధ్యే మార్గదానాంబుసం
భవరేఖా కృతినారుకాఱుకొనియెం బద్మాక్షియంగంబునన్. 26

క. శృంగారపూరితంబగు | నంగననాభీ తటాకమందురువడినై
నంగజగజంబు మునుఁగఁద | రంగలుపైకుబ్బినట్లు రంజిల్లువళుల్. 27

క. వడిగలసుడియొడికారము | తడఁబఱుపంగడఁగునాభి తరుణికిసమరేన్
నడిమిసదసద్వివేకము | కడఁగానకకుండలించెఁ గంతుండనఁగన్. 28

గీ. అలఘుశృంగారవారి పూరాభిపూర్ణ | తరణిసుతగాన నాభిగర్తంబునందు

మండలావర్తసంచార మహిమఁగలిగి । ఘననితంబంబు పేరసైకతముఁదాల్చు. 29

చ. దళసుమనశ్శలాటుఫలతల్లజకాండమయాత్మదేహముం
దిలపరిమాణమైనఁగడు నిష్ఫలమైచనకుండ నెల్లవా
రలకుపకర్తలై తగుపురాకృత పుణ్యవశంబునంజుమీ
యలికులవేణి కూరుయుగమై వెలసెం గదళీమహీజముల్. 30

ఉత్సాహ. హరిమనోజకుంటుంబరూపసమగ్ర కీర్తిపరిస్ఫుర
ద్విరదకాహళియుగ్మముం గొనిదేవతాగ్రణి యైనపం
కరుహఁగర్భుఁడొనర్చెనో యనఁగ్రమకాంతి కరంబులై
సరసిజాక్షికిఁజెన్నుమీఱెనుజంఘ లంగజమోహనా. 31

క. వెత్తములునత్తమిల్లిన । నెత్తమ్ములుగిందుపడిన నిర్భరభీతిన్
లత్తుకయాచెలిచరణము । లత్తుకకొలువందొడంగె ననవరతంబున్. 32

మ. నయనోల్లాసకరంబులై కువలయానందైక సంధాయులై
జయశీలప్రసవాయుధ ప్రకటతేజః పుంజవర్ధిష్ణులై
స్వయముత్కంఠ చకోరదంపతిచమూ సౌభాగ్యయోగ్యంబులై
నియతిందద్రమణీ నఖేందురుచులున్నిద్రంబులై చెల్వగున్. 33

చ. తరుణి శుభాంగరాజ్యమును దారొకొన యావనరాజుచేరఁగా
సరగునబాల్యరాజు వెడజారిన యప్పుడు మధ్యభూమినిం
గరువుజనించెఁ జన్గవయుఁగయ్యముకై మొనలేర్చె త్రైమడాం
బరములరాజకంబయినపట్టున నెట్టును బుట్టకుండునే. 34

క. ఎలజవ్వనంబుగూడిన । లలనారత్నం బగణ్యలావణ్యముతో
విలసిల్లెనాడునాటికిఁ । బులుగడిగినముత్తియంబు పొలుపుదలిర్పన్. 35

చ. తపనునిమేనఁబుట్టెరి సుధామినులిద్దఱు కమ్రకాంతియుం
దపతియనంగనందొకటి దట్టపుఁజీఁకటికప్పుమన్నెముల్
చపలతఁబాఱఁగొట్టు నిమిషంబున రెండవ యాసుగంధిప్రా
యపునృపకోటి యాత్మమదనాంధముఁ గప్పును ధాత్రిచిత్రముల్. 36

క. వాచావధూవిడంబిని । యాచారుకటీరధాంగయాసకలకళా
వైచిత్రినిగావునవా । కాచార్యత్వమువహించె నయ్యమహీంద్రా. 37

సీ. ఆఱంగములతోడఁ బారంగతంబుగా నిగమముల్ సరహస్యముగఁ జదివి
కావ్యజాలము నలంకారమిశ్రంబుగాఁ గరతలామలకంబు గా నొనర్చి
భాష్యఫక్కిక పాత పాతంజలజలంబు లాలాజలంబు గా లీలఁ గ్రోలి
మీమాంసలేకుండ మీమాంసయుఁ బఠించి బ్రహ్మసాక్షాత్కార భావమంది
పేగుబలమునఁ దత్త్వవిచారగరిమ। శుకమహాద్విజముఖ్యుతో సూడువట్టి
యున్నవానికిఁ నితరాంధ్రియుక్తి యెంత। హస్తిపదమున నడఁగ వేయడుగులెల్ల.

వ. ఇవ్విధంబున మధురమూర్తియగు నవ్విదుషికి నవయౌవనంబు ఘటికాభాజనజ
లంబుచందంబున వసంతసమయ సంతానలతిక చందంబున నున్న మనంబున నిట్లని
వితర్కించితి. 39

ఉ. ఎవ్వఁడొకో ప్రతిక్షణము నెక్కువగా నభివృద్ధిఁ బొందునీ
జవ్వనిగోరు వెచ్చని కుచద్వయదుర్గము లాశ్రయించి క్రో
మ్మవ్వపుఁదీగవోనిరతిమానిని కౌఁగిట రాజ్యలక్ష్మిచేఁ
గ్రొవ్విన సూనసాయకునకున్ మదిఁ గొంకక బొమ్మ వెట్టెడున్. 40

చ. జలజదళాయతేక్షణకుఁ జక్కదనంబు విలాసవిభ్రమా
వళియు నొనర్చినట్టి యలవారిజసూతి యవశ్యమిమ్మహా
స్థలమునఁ దత్సమంబయినఁ జక్కని రాజు సృజింపకుండునే
నలువగు హారవల్లికి నాయకరత్నముఁ గూర్చు వైఖరిన్. 41

క. అనిమామకమానస మున। ననుతాపముతోడఁ దలఁచి యక్కవలఁపులో
చనకుం దగిన నృపాలక। తనయుని వీక్షింప నధికతత్పరమతినై. 42

ఉ. కేరళ కొంకణ ద్రవిళ కేకయ కోసల లాట చోళ గాం
ధార కళింగముఖ్య జననాథవరేణ్యుల నెల్లఁ జూచి యీ
వారిధిమేదినీతల మవారణమై పరికించి వచ్చియుం
గోరిక పారమందక వికుంఠితచిత్తుఁడనైతి భూవరా ! 43

గీ. వనిత నిట్టి రూపవతిఁ జేసి శంభుండు। తగినవరు నొనర్పఁ దలఁపఁడయ్యె
ముసలివేల్పుగాన మదిదప్పెనో। సేయనేర్పలేక చిక్కువడెనో. 44

వ. అని సంశయాకులితచిత్తుండనై యొక్కనాఁడు పెక్కుదేశంబులరిగి నభోమా
ర్గంబున వచ్చునెడ బహుకాలయాతాయాత ప్రయాసంబునం జరణతలంబులకు

దుర్బలత్వంబును గరుదంచలంబులకు నచంచలతయు నుదరంబునకు బుభుక్షా భ
రంబును గంఠప్రదేశంబునకు దాహావేశంబును భావంబునకుఁ జింతావిర్భావం
బును బొడమిన వీనుల వినుకలిపోనుగుపడం గన్నులఁ జెన్నెరులుఁ గ్రమ్మ సకలేం
ద్రియంబులు నంతర్గతంబులయి మలమలమాడి విలవిలమను నెఱకలతో గగనప
థంబు దప్పిపడునెడ నంధునకు దివ్యదృష్టి గలిగిన విధంబున నయాచితోపనతంబ
యినయీసహకారభూజంబు సంజీవనౌషధంబై యవతరించినం దదీయచ్ఛా
యాశీతలవాతపోతంబుల ఖేదఁ దేరి కనువిచ్చిచూచి యచ్చెరువునంది. 45

సీ. ధారాళమకరంద ధారాలహరిలోన నొడలిఖేదముపాయ నోలలాడి
పర్ణాగ్రనిస్సరత్ఫల రసబిందువుల్ క్షుధదీఱఁగడుపారఁ గ్రోలి
శీతలచ్ఛాయాసమేత వాతంబులు సోఁగమైమెఱకలవిరియఁ జేసి
కిసలయకుట్మలాకృతి చంచుపుటమునఁ జిత్రపక్షమ్ములఁ జిక్కువాపి
యఖిలశాఖలఁ జంక్రమంబాచరించి । మోదముగ జాతివారితో ముచ్చటాడి
ప్రథమశకునానుకూల్య సంపత్తినైన । దైవగతిఁగంటి నేఁ బునర్జీవనంబు. 46

క. ఈయెలమావికతంబున । నాయలమట డిత్తె జీవనంబిడె కంటన్
నీయనుపమరూపముఁ గని । తోయధిగంభీర మనసు దుంపుడుకుడిగెన్. 47

ఉ. అంకపుజింక లేనియమృతాంశునిఁ జూచిన చందమయ్యె నీ
వంకభవత్స్వరూపరుచి వారిధురంబిది లేకయుండినం
బంకజసూతితత్సమ కుమారకుఁ జేయఁగ లేనిదుర్యశః
పంకము వాపుకోఁగలఁడె పాయక జన్మ సహస్రకోటులన్. 48

క. నీలావణ్యముఁ జూచిన । త్రైలోక్యములోని కంజదళనేత్రలకున్
వాలాయము మకరాంకుని । వాలాయము నాటకున్నె వసుధాధీశా. 49

వ. అనిబహుప్రకారంబుల నారాజకీరంబు సారంబగు తపనసుత లావణ్యరసపూరం
బునకు యోగ్యంబుగా నిజతనూసౌభాగ్యంబు నగ్గింపనప్పుడు వెడవిలుతుఁడబ్భ
రతకులతిలకు మానంబను బేడిసమీను తనవలకులోనయ్యెనని చయ్యనఁ దియ్యవిం
టి గవిసెనఁ దివిచి నవశితముఖ పుంజకుంజినీరావంబు రోదసీకుహరంబుఁ బూ
రింప సారించినగట్టు బిట్టుచలించి చిత్తంబు తత్తరింపనాత్మగతంబున. 50

క. చిలుకలపలుకులు రసములు । చిలుకుసుభువి నెట్టివారి చెవులకుఁ జవులై

చిలుకలకొలికి ప్రసంగము । చిలుక ప్రశంసించెనేని జెప్పఁగనేలా. 51

సీ. మనసారఁగలిగి యాఘనసారవాసన యధరామృతము గ్రోలనబ్బునొకొ
చేతులారంగ నాశీతాంశుముఖి గబ్బిగుబ్బలుఁ గబళింపఁగూడునొకొ
కన్నులారంగ నాకలకంఠిసౌందర్య గరిమంబువీక్షింప దొరకునొకొ
వీనులారంగ నావికచతామరసాక్షి పలుకులాలింపంగఁ గలుగునొకొ
యకటయేరీతి నాదుకోరిక ఫలించు । నెట్లుదరియింతు నతిలజ్జ నేమిసేతు
నెవ్విధంబున నిర్జింతునించువిలుతుఁ । బల్లవాధరి చూపులప్రాపులేక. 52

క. ఈరీతినిమది చెదరిన । నారాచకుమారుఁ డాత్మనద్భుతపడిన
న్నారింపవచ్చెఁగా కీ । కీరంబనిచింతయుడిగి కీలించెధృతిన్. 53

వ. ఇట్లువలరాచరాచవాని నారాచంబులకుం జిత్తంబుతత్తరింప మెఱమెచ్చులకేని
యు ధైర్యంబుఁగీలించి లుప్తమీనజలాశయంబు చందంబున నిర్నిద్రనిష్కంపనయ
న పద్మతనూకారుండై నృపకుమారుండు ముహూర్తమాత్రంబు చింతించి రా
చిలుకపలుకులం దనకునవకాశం బొసంగిన తెఱంగుదోఁచిన నిట్లనియె. 54

చ. పలుకులజాణవో చిలుకపంజరమందు వసింపఁజేసిస
త్ఫలములుదెచ్చిపెట్టి దినపద్ధతిమచ్చికఁ జేసినేర్పినం
బలికినపల్కులే తిరుగఁబల్కెడుచిల్కలులేవె నీవలెం
బలుకులఁ దేనెలుట్టిపడఁబల్కవుగాక సదుత్తరంబుగన్. 55

క. సురచాపస్ఫురణంబుగఁ । బరువడినీపక్షరుచులు పర్వుటయెల్లం
బరికింపనీక్షణంబున । నురువడిహాషాణశుభ్రవర్ష మొదవుటకుఁజుమీ. 56

సీ. ఆపల్లవాధరి యధరసంగతమున దొరికెనోనీకు మాధుర్యగరిమ
యారాజబింబాస్య యాస్యసన్నిధిచేత నబ్బెనోనీకు నాహ్లాదమహిమ
యాకోకిలాలాప యాలాపకలనచేఁ జెందెనోనీకు విశేషఫణితి
యాసరోజదళాక్షి యక్షిసంసక్తిచేఁ గలిగెనోనీకు లోకైకవశత
నిన్నుఁజేకొన్నఁగనుఁగొన్ననిఖిలజనుల । దుర్దశలువాయుమాయును దుఃఖసమితి
మున్నుజేసిన నాతపంబులు ఫలించెఁ । జిత్రవర్ణగరుత్తేజ చిలుకరాజ. 57

ఉ. విందవుగాన నిన్నొకటివేఁడెద నాపలుకాదరింపునీ.
వింతెఱిఁగించినట్టి సకలేందునిభాస్య నిలింపకన్యపై

నివసించుమర్త్యుఁడు దినేశసుతన్ వరియింపఁ గోరికే
నందని మ్రానిపంటిపయి నాసలుసేయుటగాదె చూడఁగన్. 58

క. ఆమోహనాంగి పరిరం। భామృత పానైక సౌఖ్యముబ్బకయున్నన్
గామించి కన్నులారం। గోమలి లావణ్యరసము గ్రోలినఁజాలున్. 59

గీ. ఆచకోరాక్షి నిలువెల్లసాభిలాషఁ। దివిరివీక్షింపఁ గలిమికుం దేటికొమ్మ
నెలఁతపలుకులు మారుగా నీదుపలుకు। కర్ణపర్వంబుగావిను కలిమెచాలు. 60

వ. అని యారాజవల్లభుండు దుర్లభమనోరథుండై యభావ విరక్తి మతంబులగు వృ
త్తాంతంబులఁదన్నుపశ్లోకించి యుత్కంఠాతిశయంబున షోడశ మహాదానధురం
ధరంబైన కరపల్లవతలంబునం జరమాంగంబు నిమిరిన మనఃపల్లవంబు చిగురొత్తి
నం జదువులవులుఁగు కథాసు మోదయంబు నరయుచు నిట్లనియె. 61

అమరకన్యకఁ బొందు మర్త్యులకబ్బనేర్చునెయంచుఁజి
త్తమున నెంతయు సంశయింపకు దైవయోగమె కారణం
బమలరూపగుణాఢ్య యల్లదె యంతరిక్షము మీఁదిచం
ద్రమునకుఁ భువిఁగల్వకెంతటి దవ్వు చూడు మహీపతీ. 62

గీ. దైవయోగంబదెట్లన్న ధారుణీశ। జలజదళనేత్ర రెండవ చంద్రరేఖ
ధరణితలమున రాజశేఖరుఁడవీవ। యింతకన్నను విధియోగమేది గలదు. 63

గీ. నాకమునసున్న దేవతానీకమెల్లఁ। జంద్రబింబాస్య పూర్వపక్షంబుచేసి
విదపవారల ముఖచంద్రబింబములకు। నపరపక్షంబుచేసె నత్యద్భుతముగ. 64

చ. పొలసినయావిలాసవతి చూపున రూపునఁ జేటమాటలం
గలిగి భ్రమించి కట్టువడి కాఁకలఁ బొందుదురెల్లవేల్పులుఁ
వలవడిఁబడ్డమీలవలె వాసన సంపఁగిఁజేరు షట్పదం
బులగతి గంటచప్పుడుకుఁబొంచి వసించు మెకాలకైవడిన్. 65

గీ. అతను సంతప్తుఁడయ్యె గోత్రారి యతివ। గోరువెచ్చని కుచములుగోరువేడ్క
మానవాధీశ యుష్ణముష్ణేనశీత। లమను నుడికారమెదనుదలంచియొకొ. 66

గీ. వేయుగరముల విభుపుత్రి విమలగాత్రి। నలవిధాత్రాగ్రవేయుగన్నులయతనికి
వేయునేటికి నేటికి వేయునోళ్ళ। వానికైననువర్ణింపవశముగాదు. 67

క. పూవును దావియుఁగూడిన। కైవడి నప్పువ్వుబోఁడి [illegible]

నీవున్న నజుని సృజన । ప్రావీణ్య మగణ్యమగు ధరాతలనాథా! 68

చ. వనరుహనేత్రతోడుత నవశ్యము నిన్నిటఁగూర్చె నేని న
మ్మనసిజుఁడే ధనుర్ధరుఁడు మాధవుఁడే చెలికాఁడు వానికిన్
వనరుహనేత్రతోడుత నవశ్యము నిన్నిటఁగూర్పకుండినన్
మనసిజుఁడే ధనుర్ధరుఁడు మాధవుఁడే చెలికాఁడు వానికిన్. 69

క. ఆపల్లవాధరికి నా । కే పట్టున నెంచిచూడ నేకగ్రీవం
బీపనికి సంశయింపకు । నా పలుకే యతివ పలుకు నరలోకేశా! 70

ఉ. అంగన నీకు నీవు మఱి యంగనకుం దగుదిందుకన్య థా
సంగతమైనఁ గన్గొన నసంగతమిర్వురఁ గూర్ప నేర్పు నా
కుంగల దేతదర్థమునకుం బ్రతిపుట్టదు పుట్టెనేని య
య్యంగజు పాదపద్మముల యానకు మీఱుదు మీరు మాఱుగన్. 71

వ. ఇవ్విధంబున గోమ్మ రాయభారి నమ్మిక మాటలం దెలించిన నాలించి యా రాజ
కుమార శేఖరుండు రాజకీరంబునుద్దేశించి యిట్లనియె. 72

క. చిలుకా నీపలుకులు నల । కలకంఠి శుభోక్తులొక్కటై వడి నిజమా
తలపోసి చూడ నెప్పుడు । నలరుం బోఁడుల తలంపులతిచంచలముల్. 73

చ. వలపులు చంచలాలతలు వావులు పంకములోని కంబముల్
సొలపులు వాస్త్రసంగములు చూపులు శారదమేఘజాలముల్
మెలపుదలంచి చూడ మిడిమేలము మేలములింద్రజాలముల్
తలఁపులు ఆయుత్తమాశ్వములు తామరసాక్షుల నమ్మవచ్చునే? 74

గీ. నీవకారణ బంధుతాన్వితుఁడవగుట । నిన్ను నమ్మంగవచ్చుఁ బోనియ్యమపరత
మాయచారులుగాన యేమార్గములను । రాజవదనల నమ్మంగరాదుసుమ్మి. 75

వ. అవియునుంగాక. 76

క. ఆతరళాక్షికి నీచే । నే తెఱఁగున నైనఁ గోరనింపాదవినఁ ద
న్నాశాపిత చిత్తంబుల । లో తెఱుఁగుట యెట్లు దేవలోకముసిద్ధుల్. 77

ల్లిన మిత్రుల యాజ్ఞ యథాకతించి । వనిత యేతీరు గోరు నన్వరుని గాఁగ
దన తనే యుపరంజితోడఁ । గూడునే రుక్మకారుండు గూర్పకున్న. 78

సీ. సొబగుఁదనంబునఁ జూడఁజాలని కంతుఁడింతిఁ జేకూర్చునే యెర్చుఁగాక

పేరామనియువాని గారాపు నెచ్చెలి చెట్టఁ జూడనిచ్చునె చెంతనైన
నాకపక్షమునఁ జూడ నుబ్బరి చంద్రుండు సుందరిఁ గూర్చుట సందియంబు
మలయమారుతమైన మేలుఁ దెచ్చునటన్నఁ గానరాదదియును గాలిమాట
యిలపయింగల పలుగాకులెల్లఁ గూడ। ప్రోదిసేయంగఁ బెరిగిన పులుగు తవర
లీపికంబులు చాలవేవిప్పనులకుఁ। జెలువఁ గూర్చినమణినీకె చెల్లుఁగాక. 79

ఉ. ప్రాణము ప్రాణమైపరగు భద్రమతంగజకుంభతుల్యక
ల్యాణపయోధరద్వయిలతాంగిని నన్నునుజోడుగూర్చి నా
ప్రాణముఁ గాచి యందులకుఁ బ్రత్యుపకారము చేయరామి నీ
క్షోణిమహోపకారకులకుం దలవంపు ఘటింపుమెంతయున్. 80

క. అనవుడు రాజశుకంబా। మనుజేంద్రుని వాక్యసరణి మదికింపొదవన్
ననిచిన పులకలనీకెలు। మొనరెత్తఁగ నిశ్చితార్థముగ నిట్లనియెన్. ✓ 81

సీ. కలశపాథోరాశి వెలసినజాబిల్లి కులదీపకుఁడవై వెలసితీవు
మకుటవర్ధనులైన మనుజాధినాథులు పదములకెఱఁగంగఁ బ్రబలితీవు
ఏడుదీవులమేర యీధరాతలమెల్ల నేకపట్టణముగా నేలితీవు
భువనంబులీరేడు బూరితంబులుగాఁగ నిరతంబు గీర్తుల నించితీవు
ఇట్టినినుఁ జూచి గారాపుఁ బట్టిసేక। పద్మినీపద్మలోచన ప్రాణదైతుఁ
డింతగడచిన చోటికి నిచ్చునోటు। వేనవేలేండ్లు తపముగావించిరైన. 82

క. మనసారఁ బెంచి కన్యను। చెనఁటియగు కురూపిపాలుచేయక నీవం
టనఘవగు వరునికిచ్చిన। జననీజనకులకుఁ గడుపుచల్లనగాదే? 83

క. సుమనశ్శరుఁడిక్షుశరా। సముచే నిన్నెదిరి గెలువఁజాలక వడిమై
బామవిటుఁదోడిగి రమణీ। రమణీయకటాక్ష శరమురయమున జేయున్. 84

గీ. కుటిలకుంతలములు గలకోమలాంగి। కైవసంబయ్యెననియుండు భూవరేణ్య
కల్లలాడిన నావంటి కలుషిగలదె। నానృతాత్పాతకంపరంబనుట గాన. 85

వ. ఇవ్విధంబున గీరంబు నమ్మించినఁ జిత్తంబునం బ్రత్యయంబంది యారాజకుమారుం
డు బహుమానపురస్సరంబుగా నుపలాలనంబు సేయుచు శుకచంద్రా! నీరాకగో
రి మదీయదృక్చకోరంబులెదురెదురు చూచుచుండెడు నీవంటి యపూర్వస్నేహ
బాంధవుండు చిరకాలార్జిత తపఃఫలంబునంగాక సిద్ధించునే భవద్దర్శనంబు

సకలమనోదుఃఖంబులు నివర్తించి మీఁదట రాఁగల శుభోదయంబునకిదియె కా
రణంబు గావలని సౌహార్దంబును భవదీయ ముఖోదితంబులగు సుప్రసంగంబు
లను మరువకుండునది యచిరకాలంబునంబున రాగమనంబుగాఁ గలయదియని రా
చిలుక నెట్టకేనియు వీడ్కొలిపెను. 86

క. కామితసంసిద్ధియగుఁ। భూమీశ్వర నీకుననుచుఁ బునరుక్తులుగాఁ
బ్రేమంబునదీవించుచు । నామోహన రాజకీరమరిగె నరేంద్రా! 87

చ. చిలుక లతాంగి యొప్పిదముఁజెప్పిన మాటలు మాటిమాటికి
న్దలఁచుఁ దలంచి యచ్చెలువ దద్దయు ధ్యానముఁజేయుఁ జేసియు
న్నెలఁతుక నిల్చినట్లయిన నెమ్మదిఁ దగ్గఱఁజూచుఁజూచియు
న్నెలవునఁగాంతలేమి ధరణీవిభుఁడాత్మ దలంచియిట్లనున్. 88

సీ. కలికి యీరాచిల్క పలువని పేరంటమియెలమావికి నేలవచ్చె
వచ్చెఁగాకేమి వాక్రుచ్చి యిచ్చటవిన నినసుతావర్ణనమ్మేలచేసె
జేయునుగాకేమి శృంగారమహిమ నయ్యింతికి నన్నేలయీడువెట్టెఁ
బెట్టునుగాకేమి పిట్టమాటలకునై మనసులోపల నేలమరులుకొంటి
నిట్టినేరీతి యొకొక్క! నాహృదయమెల్ల। విపులసంతాపభరమున వేఁగఁదొడఁగెఁ
దోటతోటనఁబూవుఁదేనెలుదొరుగుచాఫ । మించువిలుతుండువంచునో యెఱుఁగ [రాదు.

ఉ. చిన్నిమొగంబులే నగవుఁ జెక్కులఁగ్రిక్కిఱియున్న గుబ్బలున్
సన్నపుఁ గౌనుగల్గు నవసారసగంధిని సారెసారెనా
కన్నులఁగట్టినట్టి యలకట్టడి బ్రహ్మ మెఱుంగుఁదీగెఘా
తిన్నిమిషంబు నిల్పక యదృశ్యముగా నిటయేల చేసెనో. 90

సీ. కోకిలనికరంబు వాకట్టుకట్టనే కలికివేణీ ఘనాఘనముచేతఁ
బాలయు తెమ్మెరలకు బుద్ధిచెప్పించనే పొలఁతి రోమావళీభుజగిచేత
రోలంబజాలంబు దూలిపోఁజేయనే మదిరాక్షి ఘ్రాణచంపకముచేత
తూలుసింగిణివిల్లు తునియలుసేయనే తరుణియూరుగజేంద్రకరముచేత
సుందరీమణి యొసపరిచూపువలలఁ। దగులదివియింపనేర్చునె ధ్వజముఁబట్టి
యహహామత్ప్రాణవల్లభ యైనయట్టి । చెలువయంతట నంతట సొలసెనేని. 91

చ. అరవిరిదమ్మిచందమున నానన వాసన సోఁడుముట్టన

య్యరుణ సుతానుతాధరసుధాఖ్య రసౌషధ సేవ సేయఁగా
దొరకినఁగాక మిన్నకయ తొమ్మిదవస్థలతోడి మన్మథ
జ్వరముశమించునే దివిజ వైద్యుఁడు వైద్యముచేసెనేనియుఁ. 92

చ. చికిబికి వెంట్రుకల్ వలెను జిన్నచిగుళ్ళు చరింపఁగోకిల
ప్రకటిత నాదముల్ భయదరావముగా సుమనోరజంబు ని
ప్పుకలుగఁ జూత మెంతయును ఘూతమువై ఖరి భీతిచేసె నే
డకటమహేంద్రజాలకలనాఢ్యుఁడుగా రతిరాయఁ డెన్నఁగన్. 93

ఉ. కందెనచాయ శృంగపృథుకంబులు ధూమమురీతి దేఁటులా
ప్పందలిరాకు నిప్పుకలపైఁ బొరలించి గళన్మధూళికా
బిందుచయంబునం బదనువెట్టుచుఁ గమ్మనియంపకోలలే
యం దలకొన్నవాఁడిదె సుమాస్త్రుఁడు మర్మములుచ్చిపాఱఁగన్. 94

ఉ. ఆయవనీశుఁడీకరణి నంగభవానలబాధ్యమానుఁడై
హా యని వెచ్చనూర్చు నకటా యని దైవముఁదూఱుఁ ఒచ్చపు
ల్గామెడనడ్డమైనఁ దనయమ్మిఁ గలిదూఁతయటంచుఁ గాయొ పం
డోయని కార్యపద్ధతుల నొయ్యన వేడును భ్రాంతచిత్తుఁడై. 95

గీ. రాజకిరణసమూహంబు రాకచూచి। కఱఁగి జలమయమగు చంద్రకాంతపీఠి
రాజుమైసోఁకియును నీరుగ్రమ్మకిపుడు। భుగభుగన ధూమరేఖలు వెగయఁజొచ్చె.

ఉ. ఆపృథివీమహేంద్రుఁడు నిజాంగములంబొగలావరింపఁజం
ద్రోపలవేదిపైఁ బొరలునుగ్రమనోజవిషాదవేదనా
ధూపితదేహుఁడై యసితతోయజమధ్యనిబద్ధవీచికా
వ్యాపకమండలుండయిన వాసరధూసరచంద్రుఁడోయనన్. 97

వ. ఇట్లు వినుకలి విరాలిం దల్లడిలి జాలిఁగొని యాలీఢ విరహదావానల దంద హ్యమానమానసాంభోజుఁడై యారాజబిడౌజుండు బట్టబయటఁ బడిన మీనుపై వడిఁబొరలుచు నిదాఘసమయ జాజ్వల్యమాన మార్తాండచండకిరణ మండలీ సంతాపిత కుండలీంద్రంబు కేవ నుస్సురనుచు వాగురావలయాన్తర్గతకురంగముభంగివలుదిక్కులఁ జూచుచుఁ బరమాత్మధ్యానానుసంధాన ధురంధరుండైన మునిసింధురంబు చందంబుననిశ్చలుండైయున్న నప్పుడు శుకసికరముఖదళితగళితప

రిణతసహకార ఫలరసధారాళ ధారా ప్రవాహంబు పయిఁజిలికినం దదీయ
ధారామార్గంబునఁ జిమ్మనగ్రోవిం జిమ్మిన చందంబునం జెనుమంటలెగయం బవన
కంపిత కుసుమ మంజరీపుంజరంజిత కింజల్క సమూహంబు నెమ్మేని సెకఁ దాఁకి
మర్మమార్గంబున గుగ్గులు ధూపచూర్ణంబు కరణి బుసబుస రవులుకొని పొ
నుంగువడి వియోగానల శిఖాయోగంబునం గ్రాఁగుచు దావానలజ్వాలావలీఢం
బైన మేరు భూధరంబు లీలఁ జూపట్టినయారాచపట్టిం గనుంగొని యాసన్నమై
జీంగి యాసన్నిహిత పరిచారజనులు శిశిరోపచారకలనాకౌతూహలవోహలాం
తర్గతులై రంత. 98

సీ. వెలఁది నవ్వులచాయ వెలఁదివెన్నెలగాయఁ గపురంపుధూళిమైఁ గప్పె నొకఁడు
చెలువకౌఁగిటపాటి చెలువైనపన్నీట నొకఁడు సర్వాంగంబు లోలలార్చెఁ
బద్మాక్షిముఖసామ్య పద్మజాలంబుల నురివున నిండారసునిచె నొకఁడు
పల్లవాధరహస్త పల్లవంబులఁబోలు పల్లవంబులొకండు పాన్పుపఱచె
సాత్వికోదయవేళ నాసతికి నొడలఁ। దోఁచువెడజారు జెమరుబిందువులవంటి
లలితమకరంద బిందువుల్ చిలికెనొక్కఁ। డంగనామన్మథునకుఁ బ్రత్యంగకముల.

వ. ఆసమయంబున నృపకుమారుండు తదీయబింబ ప్రతిబింబ వస్తుకదంబ శిశిరోప
చార వాసనా విశేషంబునం గొంతశమియించి సావశేషంబైన విరహానల దో
షంబు వహించి యెట్టకేలకుం బట్టణంబుఁ బ్రవేశించెనంత. 100

శా. హిందూరాయసభాళి సత్కవిమణీ బృందావన ప్రక్రియా
మందారద్రుమ విద్రుమాధర సుధామాధుర్యధుర్యాంగనా
కందర్ప ప్రతిమాన మానుషకళా గాండీవకోదండ స్వ
చ్ఛందీభూత కృపాసముద్ర యవనక్ష్మామండలాఖండలా. 101

క. బాహాబలసీరాయుధ। సాహసగుణవిక్రమార్క సంగరరిపుకో
లాహల కరణస్ఫురణ కు। తూహలరస గోలకొండ దుర్గాధ్యక్షా. 102

భుజంగప్రయాతము. కనత్కీర్తిజానిక్షేప కల్యాణరూపా
దినాధీశతేజః ప్రదీప ప్రతాపా
ఘనాధార్య కాసీన కాంతిప్రదానా
మనోభూసమానా రమాభాసమానా. 103

గద్య. ఇది శ్రీమద్గురు కృపా విశేషలబ్ధసార సారస్వతపవిత్ర విలసదద్దంకి
వీరయామాత్యపుత్త్ర సరస గుణసాంద్ర గంగాధర కవీంద్ర
ప్రణీతంబైన తపతీ సంవరణోపాఖ్యానంబను
శృంగార కావ్యంబునందు
ద్వితీయాశ్వాసము.

శ్రీ

తపతీ సంవరణోపాఖ్యానము.

తృతీయాశ్వాసము.

శ్రీయువతికరధృతాబ్జసు। మాయితబుధవర్ణనీయ మహితచరిత్రా
ఛాయాభిరామ భువనమ। హీయశ్శ్రీసాంద్ర మలికియిభరామేంద్రా! 1

వ. అవధరింపు మగ్గజపురాధివల్లభుండాత్మగతంబున. 2

గీ. రాజకీరంబుకతమున రాజవదన। భావమస్మదాగమన సంప్రవణమైనఁ
దల్లిదండ్రుల యాజ్ఞయధఃకరింప। నేరకుండుటమనమున నిశ్చయించి. 3

చ. ఉదయమువేళ శారదకు నుబ్బొనరించి దినార్ధమందు బె
ట్టిదమగు వేఁడిచూపునిగుడించి దివాంతమునంబరోధినె
మ్మదిఁ బవళింపఁబోవు రుచిమంతుఁ ద్రిమూర్తిమయస్వరూపునిన్
జెదరని భక్తియుక్తిని భజించెదనాతనికన్యఁ జెందఁగన్. 4

వ. ఆరాజశేఖరుండిట్లుసూర్యోపాస్తివిస్తీర్ణమనస్కుండగుచు నిజవృద్ధామాత్య పురోహిత హితజనంబులరావించి వారలకుం దనదుమనంబునంగల వృత్తాంతం బంతయు నెఱింగించి తదనుజ్ఞాతుండై. 5

శా. నాళీకాప్తుఁడు గోరగించునట మున్ప్రత్యూషకాలంబునన్
వాలాయంబుగ ఫుల్లతామరసభవ్యంబైన శృంగారపుం
గేళాకూళిని దీర్ఘమాడి యనురక్తిన్ ధాతకాషాయుఁడై
ఫాలాదిస్థలులందు నవ్యభసిత ప్రాగల్భ్యమేపారఁగన్. 6

క. అర్ధోదయావసరమున। వార్ధిగభీరుండు సంధ్యవార్చెను దిమిరాం
తర్ధవళతారకాళీ। స్పర్ధాళిశిరోరుహాగ్ర జలకణయుతుఁడై. 7

క. రుద్రాక్షలు ధరియించెను। ముద్రినిషంగాంగమాంగ మోహనముద్రా

భద్రాసనస్థుఁడాతఁడు । భద్రవ్రతకల్పకద్రుఫలముం బోలెన్. 8

ఉ. ఆనడబావిదండఁ గలయం జిగిరించిన దేవదారుశా
ఖానికరంబు క్రిందట నొకానొకచోఁ గురువిందతీవపూఁ
బానుపుటింటిలోన వనపాలురకెవ్వరికిన్మసుంగఁగా
రానిప్రదేశమందున ధరాధిపుఁడొంటి సమాధి నిష్ఠుఁడై. 9

సీ. పదియాఱువన్నియ బంగారుమేనితోఁ గమనీయమాయూరకాంతితోడ
మకరకుండలకర్ణమండనంబులతోడ రాణించుతారహారములతోడ
నవరత్నఖచితాభి నవకిరీటముతోడఁ గరమొప్పు శంఖచక్రములతోడఁ
జెలువందు నరవింద సింహాసనముతోడ దయదొలుకాడు నేత్రములతోడ
సవితృమండల మధ్యమస్థానుఁడగుచు । మించునారాయణుఁ దలంచె మేదినీశుఁ
డంతరంగంబు నిశ్చలంబగుచునుండఁ । బవనవిరహిత నిభృతదీపంబుపగిది. 10

క. ఆయిందువంశతిలకుఁడు । గాయత్రీమంత్రజప వికస్వరమతితోఁ
బాయక యారవిమూర్తికి । నాయతమతిఁ జేసె నంతరంగపుఁబూజల్. 11

సీ. ఆవాహనమొనర్చె నరుణున కాసనంబిచ్చె హేళికిఁ బాద్యమిడియె రవికిఁ
దరణికర్ఘ్యములిచ్చెఁ దపనునకొసఁగె నాచమనీయమాదిత్యుజలకమార్చెఁ
బటవంతుఁ జేసెరుక్పతి నర్కునుపవీతుఁగావించె ద్యుమణికి గంధమలఁదెఁ
బూషునక్షతములఁ బువ్వులఁబూజించెఁ బద్మమిత్రునకు ధూపముఘటించె
దీపమొనరించె మందేహతాపనునకు । గలితనైవేద్యమర్పించె గగనమణికి
నమరఁ గల్పించెఁ దాంబూలమర్యమునకు । నల్లనిగఁ గూర్పుమని వేడె నబ్జసఖుని.

గీ. విరహభరమున నరపతివివశుఁడగుచు । వేదజనయిత్రి గాయత్రి వెసఁబఠించు
నిశ్చలంబుగఁ గదలపోయు నీరజాప్తు । సుఖముదుఃఖంబు కార్యార్థి చూడఁడెందు.

మ. నయమొప్పంబదునాఱుమార్గములఁ డెందంబందు నర్చించిభ
క్తియథోక్తంబుగ సావధానమున మూర్తిధ్యానముం జేయుచో
నయతేజోనిధినిల్చినట్లయిన బ్రహ్మానంద సౌఖ్యంబునన్
జయమార్తాండసరోజినీరమణహంసా యంచువాచార్భటిన్. 14

వ. వెండియు నిట్లని స్తుతియించె. 15

తోటకవృత్తము. జయలోకవిలోకన చండకరా । జయభక్తజనావన సాధుమతీ

జయదీధితి పుంఖితచక్రధరా। జయదివ్యమహాపరిషద్భవనా! 16

తరళ. దినమణీరమణీయవిగ్రహదీప్త కుండలితగ్రహా
కనకభూధరయామికోత్తమ కంజవైరిసుహృత్తమా
సనకముఖ్యమునీంద్రపూజిత సప్తవాహవిరాజితా
వనజినీ విధురవ్యపోహన ద్వాదశాంగక మోహనా! 17

పంచచామరము. అనంతసప్తసంఖ్యసాగరాంతరాత్తభూమిలం
ఘనాతిజాంఘికత్వలాల గద్దరిత్తురంగమా
ఘనప్రతాపనిశ్చయ ప్రగల్భకుంభికుంభలుం
ఠనక్రతుప్రశస్తకర్మఠప్రభావ కేసరీ! 18

వ. అని యిట్లు సజల జలధరధ్వాన గంభీర వాగ్గుంభనంబుల నభినుతించి యంభో జబాంధవు ననుదినంబు నారాధించుచు హవిరశనుండై దర్భాస్తరణవిస్తీర్ణతల్పశయుండగుచు మహానియమంబునఁ జరియించుచుండియుఁ బ్రజాపరిపాలనంబునఁ జాగరూకుండయ్యుండఁ జండకరుండు నిజాంతరంగంబునం బ్రసన్నుండై కన్యాప్రదాన కౌతూహలంబునకు బద్ధకంకణుండయ్యెనంత. 19

గీ. మేఘమార్గమెక్కి మేరుశైలముదాటి। మింటివాఁగునొరసి మిగులమెఱసి
తరతరంబ మెఱిఁగి తపతీలతాతన్వి। చేతిమీఁదవ్రాలెఁజిలుకరాజు. 20

క. వచ్చినపచ్చని పులుగుఁ। మచ్చికమీఱంగఁజూచి మణిబంధముపై
నచ్చుగనిడె ముద్దాడుచు। నచ్చంచలనేత్రపలికె నాదరమొప్పన్. 21

గీ. సేమమేనీకు ముద్దులచిన్నిచిలుక। యెందుఁబోయితివో కదా యిన్నినాళ్లు
జీవపదమైన ననుబాసి సేమగాని। సేమజరియింపఁదగునటే రామతమ్మ. 22

మ. అవె నీచుట్టపుఁ జిలుకపిండ్లెదురుగా నన్యోన్యమే తెంచె న
ల్లవె నీతోడిసతీర్థ్యశారికలు సఖ్యంబెంతయుం దెల్పుచు
న్నవి శోకభ్రమదోష్ణశీతఘన బాష్పాంబు ప్రవాహంబులన్
భవదంతఃకరణంబు మమ్మునకటా పాయంగ నెట్లుండెనో. 23

గీ. అనినఁదనమీఁదిప్రేమబంధనముచూచి। మోదభయభక్తులాత్మలో ముప్పిరింప
వందనాలింగనాదుల వారిఁగూర్చి। చిలుక యానందరసములుచిలుకఁ బలికె. 24

క. కమలవనీబాంధవునకు। నమరావతిలోనఁ దగినయల్లుఁడు లేమిన్

గ్రీష్మమున ధరణీతలమున। నెమకంగా దొరకకుండు నేయనుబుద్ధిన్. 25

చ. అరిగితి నాసముద్రవలయావని గూర్చి తదంతరంబునం
దిరిగితిఁ బెక్కుదేశములు ద్రిమ్మరితిన్ బహుపట్టణావళుల్
వరుసఁ బసిండికొండ వలవంకను నేఁ డెడుదీవిలోపలం
గరిపుర మేలుచున్న మహికాంతుని రాచకుమారుఁ గాంచితిన్. 26

గీ. అతనిరూపంబు గనుఁగొన్న యబ్జముఖులు। కడఁకనీతని వరియించు కన్య ధన్య
యనుచుఁ దమలోన వరియింప నవ్విభునకు। సంవరణనామధేయంబు సఫలమయ్యె.

సీ. ఆసంవరణు రూపమరసి జయంతుండు నివ్వెఱఁగంది నిర్నిమిషుఁ డయ్యె
నారాకుమారుని యాకారమీక్షించి వెలవెలఁబాఱె నాకలువఱేఁడు
అక్కుంభినీజాని చక్కఁదనముఁ జూచి విగ్రహంబుడిగెఁ బూవింటివాఁడు
ఆవార్ధిగంభీరు లావణ్యమును గాంచి నలకూబరుఁడు చాల నలుకఁబూనె
నహహ యీ రేడులోకంబులందుఁ గలుగు। సకల లావణ్యరసమెల్ల సంగ్రహించి
గరిమ నారాజుఁ గావింపఁ గరువుగట్టి। చేసెఁ గాఁబోలు నేర్పుతో సృష్టికర్త. 28

క. బంగరునఁ దావి యమరిన। భంగిం జెఱకునను బండు పండినలీలన్
శృంగారవంతుఁ డగున। య్యంగభవస్పర్ధిమేన యౌవనమొదవెన్. 29

ఉ. మానవరత్నమైన యజమానుని రూపము ప్రాపు గాంచి య
మ్మా! నవయౌవనోదయ మహావిభవం బది యేమి చెప్పుదున్
✓ మానిత మేఖలాగుణము మానవలోక వధూజనావళీ
మానముఁ గాఁచెఁ గాక వెలి మైనిలుపోపునె నీవిబంధముల్? 30

గీ. క్షితినిసతులెల్ల నతని వీక్షింపఁ గోరి। చిత్రఫలకాళి వ్రాతురు చెలువుమెఱసి
చిత్రరూపాళి కవ్విభు చెలువులోన। నూటవెయ్యింట నొక్కపాలెట్టయరిదె. 31

క. ఆచతురత యాచెలువం। బాచల్లదనంబు నాఘనౌదార్యకళా
వైచిత్రియు ధరణిం గల। రాచకుమారులకుఁ గలదె రాకేందుముఖీ. 32

చ. పలుకులు వేయునేమిటికిఁ బంకరుహాయతచారు నేత్రయిం
పులను జగద్వశీకరణ మోహన దోహలరూపరేఖలన్
వలనుగ నీకు నీడనఁగ వచ్చును భారతవంశరత్నమున్
జలజనిభాస్య యాతనికి సాటిదలంపఁగ నీవ చూడఁగన్. 33

వ. అని మఱియు మంతనంపుం బలుకులుం గలవనిన నలికతలమునఁ జెమట దోలు
కరింపఁ జంగవ కెలంకులఁబులకలెగయఁ దలంపున ననురాగంబుపల్లవింప నచ్చి
లుకలకొలికి రాచిలుకతోనిట్లనియె. 34

మ. శుకమా! కోకనదచ్ఛవిచ్ఛురిత చంచుశ్రీపరాభూతకిం
శుకమా! నీకును రాకొమారునకు నెచ్చో నందె సందర్శనం
బకలంకాత్ముఁడతండు నీచరితమే మైనన్ విమర్శింప మా
మక వృత్తాంతమెఱుంగఁజెప్పవుగదా మన్నించుచో నచ్చటన్? 35

క. చెప్పిననేమియవునో గద । యప్పార్థివ నందనునకు నర్హామగుసతిన్
జెప్పెడిచో మము ముందరఁ। జెప్పగనుండంగవలదు చెలిమికి నయినన్. 36

క. బంగారువంటి మేనును। శృంగారముగురియు మోముజిగియునుగల రా
సింగముతో నన్నెనయని। సాంగత్యమొనర్ప నీకు సంగతియగునే. 37

వ. ఇట్లు నిరహంకార పురస్సరంబులైన తపతీవచనంబులువిని గంభీరతాసంభిన్న
బహిరంగవర్తనంబును బల్లవితాంతరంగంబును దెలిసి రాజకీరంబిట్లనియె.

క. నీరూపం బెఱుఁగవుగా। కేరూపసియైన నీకు నెనవచ్చునఁటే
వారాశి రాజకన్యా। గౌరి రమణ శతమన్యుకాంతలలోనన్. 39

శా. ఆసంపన్నతంసుఁడా వినయకార్యౌదార్య ధౌరేయుఁడా
రాసింగంబాక యంత మెచ్చఁడు మదిన్ రంభోర్వశీముఖ్యభా
మాసౌభాగ్యమునట్టి రాకొమరుఁడస్మద్వాక్యవిస్మేయుఁడై
నీసౌభాగ్యము విన్నయంత మదనాంధీభూతుఁడయ్యెన్ వెసన్. 40

క. వినుకలి కనుకలి లోపల। వినుకలియే మిగుల మదనవేదన జేయున్
వినుకలి వలపులఁగాదా । ననువుగమఱి మరులుకొనిరి నలదమయంతుల్. 41

గీ. అనెడు చిలుకపలుకులాలించి యాలించి। ధరణిపాలురూపుఁ దలఁచితలఁచి
పంచబాణబాణపంచకంబెదనాటఁ। దపతియగుచు నపుడు దపతిపలికె. 42

క. గురుదక్షిణభారంబున। గురుదక్షిణ మున్నెయీయఁ గోరితివిపుడా
వరదక్షిణయిమ్మదియే । వరదక్షిణ మాకు మదనవాహావతంసా. 43

వ. అని యిట్లు ప్రార్థించినం దండప్రణామంబాచరించి రాచిలుక యారాచమొలక
యున్న పట్టణంబునకుం జని ఫలితకార్యంబుని వేదించి నిజస్థానంబునకరిగెనంత.

చ. వెడవెడనార్చిమన్మథుఁడు బిట్టుగఁజక్కెరవింటివిదండమున్
గుడుసువడంగఁజేసి విరిగ్రొవ్విరితూఁపులు తేఁటిశింజినిన్
బొడముచుఁ బింజపింజఁగను మొల్లసుగంధి పయిందనంతనే
కడువడినాటినట్లమరెఁ గంతుని కౌశలమేమిచెప్పఁగన్. 45

సీ. జివ్వనఁబఱతెంచు చెంగల్వబాణంబు దట్టంపుఁదుమురు సిట్టట్టుచేసె
నరవిరిప్రాయంపు టరవిందసాయకం బలికభాగమునాటి యల్లలాడెఁ
గ్రొవ్వాఁడికంకేళి కుసుమనారాచంబు గండదర్పణసీమ గండుకొనియె
నవనవపరిఫుల్ల నవమాలికాస్త్రంబు కుచకుంభసీమను గ్రుచ్చిపాఱెఁ
జిలుకుమకరందములమావి చిలుకుములికి। కలికిచిలుకలకొలికి వక్షంబుదూరె
నేనుబాణంబులీరీతి నినుమడింప। దశమగతికొంతదోఁచె నత్తరుణిమేన. 46

చ. రహిఁగలపుష్పసారభకరంభము లెవ్వరికైన సొమ్మటే
యహిమమయూఖపుత్త్రి సుమనోనుభవంబు నెఱుంగదండమే
యహహా! విరాళిగొన్నజవరాలికివైరములయ్యెఁబుష్పముల్
*సహజమె, దుఃఖితే మనసి సర్వమసహ్యమటన్న పల్కులన్. 47

ఉ. అయ్యెడనేటువడ్డ హరిణాంగన కైవడి విన్నబోవుచున్
దొయ్యలివెచ్చనూర్చి పటతోషముదక్కి తమోగృహంబుదా
నొయ్యనఁజేరనేగ యట నొంటిని జెక్కుటఁ జేయిచేర్చియ
త్తుయ్యె విషాదమై పొరలు శయ్యపయిం బలుమాఱు వేదనన్. 48

క. రాచిలుక ప్రసంగించిన। రాచకుమారకుని యొరపు రమణిదలఁచుచున్
లోచనగోచరుఁగాఁగని। యాచంచలనేత్ర లోఁగునతిశయలజ్జన్. 49

గీ. అతివదృష్టికిఁ దెఱచాటు ప్రతిమరీతి। మెఱుపుమెఱసిన కరణినామెచ్చులాఁడు
చూడఁజూడ నదృశ్య విస్ఫురణఁదాల్చె। నంత నారామయెడఁదనిట్లనితలంచు. 50

సీ. ననుగూర్చివచ్చిన ఘనునిలాలింపక సఖియరో నేనేల చట్టునైతిఁ
గడుదూరమేతెంచి బడలినరాసుతు హత్తిపాదములేల యొత్తనైతి
సంతోషకరముగా జనపతికేలకో మించుఁజూపులు నివాళించనైతి
నెదురొత్తుగుబ్బల నెదురొత్తియాతనికెఱుఁగఁగిలేలకోమఱపనైతిఁ
గొంతవడదీఱఁ జూరలుకొలఁదిగాఁగఁ। గూర్మినధరామృతంబేల గ్రోల్పనైతి

నన్నువలఁగొన్న కర్మబంధంబుకతనఁ। గొంగుబంగారు కటకటా కోలుపోతి. 51

ఉ. చిక్కనిమోము మేలిమగు చెక్కులు చొక్కపుహారవల్లిచే
నెక్కొను పేరురంబు రమణీయ విశాల విలోచనంబులు
న్జక్కఁగమించు రాసుతుఁడు నాదుకవుంగిటఁ గాపురంబునం
జిక్కిన నేలనే? మకరచిహ్నమువాని వతారుపట్టుగన్. 52

ఆ. నిమిషమాత్రమైన నేత్రంబులారాజు। సొబగుఁదనముచూడ సొంపుమీఱు
నతనిపలుకువీనులాలింపఁగోరెడు । నెట్లుదీర్తు వీనిఋణముదివిరి. 53

వ. అనిబహుప్రకారంబుల నాలోచనలు సేయుచుఁ గనుంగవ కెలంకులంబైపైఁ దొ
ఱఁగు కన్నీరుసోనలు నదీప్రవాహంబుగా నంతకంతకు లావణ్యరసపూరంబు వె
ల్లివిరియ నారాచ కుమారుని గుణకథనంబులు కోటలు కొండలుగాఁ దలంచుచు
జలరాశిచందమ్మున నవ్విలాసినిఁ గనుపట్టె నయ్యవసరంబునందొయ్యలి నెయ్యం
పుఁజెలులు యువతిజనచూడారత్నంబుఁగానక నిర్విణ్ణులగుచునేతెంచి. 54

సీ. పులఖండములఁబెట్టి చిలుకతండములను జదివించునెలవులు వెదకివెదకి
నవమాలికాచూత నవసంగమోత్సవ సముచితస్థలములు నెమకినెమకి
తమ్మిపుప్పొడిదిన్నె దళముగావించిన గురువెంద పొదరిండ్ల నరసియరసి
✓ నవరత్నమయమైన భువనేశ్వరంబులోఁ జుట్టుబవంతులు చూచిచూచి
✓ ప్రేమబంగారుబొమ్మల పెండ్లిసేయు। నవరసంబగు ముత్యాలచవికెదండ
కందఱునుజేరియచట రాయంచవలన। యువతిజనరత్నమున్న కందువమెఱింగి

ఉ. చెక్కునహస్తము న్నిటలసీమనుఘర్మజలంబు చూపునఁ
జొక్కపుఁగీలుకొప్పును గనుంగవ క్రేవల వేఁడియశ్రులుం
జెక్కువచింత నెమ్మదిని మేలిమిరాజకుమారవర్యుపై
మక్కువయుంజెలంగు నలమంజులభాషిణిఁగాంచి రాసఖుల్. 56

క. పొదలెడిరూపుననున్నత। పదవినివసియించు మనుజపతిఁజేరుటకై
మదిఁగోర్కుల దొంతరలిడు । మదవతిఁగని పలికిరిట్లు మహిళాజనముల్. 57

సీ. ఏలమ్మ నీకెంతహృదయ తాపముసెందె నెంతయునీయుసిఱివింతదోఁచె
జనువుననీమాట జవదాటమేకదా యట్లైనమమ్ముల నాదరింపు
తల్లిదండ్రుల ఘమత్వము డీలుపడియెనో యెన్నఁడులేని నీకేలచింత

కశారికలేమి దప్పొనరించెఁ జదివింపవేటికి జలజగంధి
పలుకుఁదోడైన పసిఁడి విపంచిఁబాయఁ। గారణంబేమి చెప్పుమా కంబుకంఠి
నీబహిఃప్రాణములమైన నెచ్చెలులము। మాకుదాఁచంగనేలమ్మ మధురవాణి. 58

శా. ఓకాంతామణి నీవు నెమ్మనములో నూహించు నేకార్యమున్
మాకుం దెల్పకయుండ విల్లెరవుగా మమ్మాత్మ భావింతురే
రాకాచంద్రనిభాస్య కాఁకఁబడి హేరాళంపునిట్టూర్పుతో
నేకాంతంబునఁ గుందనేమిటికి నీయిష్టంబెఱింగింపవే. 59

మ. అని నెయ్యంపు సఖీజనుల్ పలుకఁగా నంతర్గతాత్మప్రియా
జనముం దెల్పదఁగాక యంచుమదినుత్సాహించు లజ్జాభరం
బున శంకించు నెఱుంగఁ జెప్పకునికింబోనియ్యరే దెల్పనే
మని భావింతురొకో వయస్యలని డోలాందోళితస్వాంతయై. 60

క. ఎఱిఁగింపనిబాలికఁగని। యెఱిఁగించుకొనందలంచునింతులఁగని య
త్తెఱవల నెల్లను బొమ్మని। యొరిమెను సడిసన్నబోటి యొకతుకవలికెన్. 61

ఉ. మొల్లసుగంధి నీతలఁపు ముందఱగా నెఱుఁగంగవచ్చె నీ
యుల్లముఁ గొల్లలాడి మఱి యొల్లమి చేసిన జాణఁడెవ్వఁడో
మెల్లనవానిడగ్గఱి సమేలపుమాటలు వల్లెవేసి నీ
యుల్లసితాంఘ్రిపద్మములకొప్పన చేసెద నేల చింతిలన్. 62

గీ. అనుడు మనమునఁ గలకంఠి హర్షమంది। చెలియ గడు నాదరించి రాచిలుకపలుకు
తనదువృత్తాంతమంతయు ననువుపడఁగ। బూసగ్రుచ్చినరీతిఁ జెప్పటయునపుడు.

క. లలనా యింతటిపనికై। కలఁగంగా నేల నీదు కనుసన్నలనే
మెలఁగంజేసెద నవ్విభు। తిలకుని గని యూరడించి తెచ్చినయంతన్. 64

క. దరహసితభాసి నళిని। తరుణీవదనారవింద దర్శనరతి మే
నరమఱచి చూకిఁనగతిం। జరమదిశాభాగమునకు సవితృఁడు ప్రాఁకెన్. 65

ఉ. పంకజబాంధవుండు తనపై దినలక్ష్మి వసంతకేళిమైఁ
గుంకుమపంకతోయములఁ గొంకక చల్లిన దొప్పదోఁగిగా
రాంకసలక్ష్యమాణవపురంబరుఁడై యిటఁబశ్చిమాబ్ధిలోఁ
గ్రుంకఁగనేఁగెడున్ జరమగోత్ర మహాశిఖరాగ్రవర్తియై. 66

గీ. క్షితినిలింపకరాంభోజ కీర్ణితార్ఘ్యుఁ | వారిలోఁదోఁగి పద్మినీవల్లభుండు
ప్రబలమందేహరాజిపై బ్రహ్మశరము | లేయుఁడీవేళయని వారిఁజాయుకరణి. 67

తే. కర్ణికారావతంసుఁడై కాలగళుఁడు | సంజకడఁదాండవంబాడ జడలవలన
వెడలియురెంచు కొండగాల్పిడియనంగ | సరవిఁదపనుండు పశ్చిమజలధిఁగ్రుంకె.

క. అంతటహరిదంతంబుల | సంతమసముగురియ రవియు జలధిఁబడేమొ సా
మంతులుపఱువురు గూడిన | నెంతటిబలవంతుఁడైన నెదురంగలఁడే. 69

మ. ముకుళీభావముజెంద్రియున్న సకలాంభోజాత సంవృత్తకో
రకసందోహశిఖాగ్రసీమల నళివ్రాతంబుగన్పట్టె వా
ర్ధకసంధ్యావనపాలబాలిక తమిస్రాభూతభూమీరుహ
ప్రకరంబుం బ్రబలింపవిత్తిడినసౌభాగ్యంబు చెన్నొందఁగన్. 70

సీ. చటులతాండవనటన్నిటలనేత్రునియందె పలుకులగతిమించెఁబక్షిరవము
భ్రమణలాస్యవిశీర్ణ భవజటాపటలంబుగతి సంజకెంజాయగానుపించె
నుద్ధానసమయసముద్యదీశ్వర గాంగజలకణచ్ఛాయఁజుక్కలు చెలంగె
నటనటీగోద్గీర్ణపటుగర్భనేత్రాగ్ని కణములోయన దీపకళికలెసఁగెఁ
గహకహారావభిన్నదిక్తటముగాఁగ | నట్టహాసంబుతో నాట్యమాడుహరుని
కంఠకాకోలరుచులుపైఁగప్పినట్లు | బెట్టిదంబుగఁ జీఁకటిపిక్కటిల్లె. 71

క. కాటుకబరణివిధంబున | హాటకగర్భాండమమర నతిగాఢతమః
కూటములుచూచి యనుఁగుం | బోటులతోఁబలికెరిట్లు ముగుదలు ప్రీతిన్. 72

సీ. దీనిఁజిప్పలఁబెట్టు తెఱఁగెఱుంగముగాక వసనంబులకు నీలరసముగాదె
దీనిఁగరాటాలఁబూననేరముగాక తలఁపఁగన్నులకుఁ గజ్జలముగాదె
దీనిగుచ్ఛములుగా దీర్పనేరముగాక సవరాలుగావె కైశ్యంబులకును
దీనినిదైలంబుఁ దివియనోపముగాక రతిరేఖలకు మషీరసముగాదె
యనఁగ నెమ్మొగమడఁచినఁ గనుగొనంగ | రానిదట్టంపుఁజీఁకటిరాసిఁగవియ
నిరులుసరియయ్యెవలఱేనిమరులుదలరెఁ | దమకమటుహెచ్చెఁ గడుజారదంపతు(లకు. 73

ఉ. కన్నులఁగజ్జలంబునిడి కస్తురిపంకము నిండఁబూఁతగా
జెన్నుగఁబూసి నల్లనగుచేలముగట్టి కపోలపత్రవ
ల్లిస్నెరవొప్పఁదీర్చి యువలీల విలాసినులన్ విటవ్రజం

బున్న రహస్యభూములకు నొయ్యనఁజేర్చిరి తాపికత్తియల్. 75

వ. అయ్యవసరంబున. 76

సీ. అంధకారంబను గంధవారణముపైఁ గుప్పించుసింగంపుఁ గొదమయనఁగ
శచికిఁ గైసేసిన శయ్యాగృహంబుపై నెలవుకొల్పిన సుధాకలశమనఁగ
లాచిపాంథులమీఁద లావణివేసిన యలరువిల్తుని సంకుటరిగెయనఁగఁ
బ్రాచీదిశాకాంత పత్రికఁ గానుకగాఁగఁ బన్నిన కపురంపుగిన్నెయనఁగ
గగనగంగాతరంగిణీ కమలషండ । మందువిహరింపఁబోవు రాయంచయనఁగ
మహితనవషోడశకళాసమగ్రుఁడగుచుఁ । దూర్పుగుబ్బలిపైఁ బొడమెఁ దుహినకరుఁడు.

గీ. ఇంతదడవును యామినీకాంతఁబాసి । రమణఁగూడినమదిననురాగరసము
పట్టుచాలక పై వెల్లి పాఱెననఁగ । నుదయరాగంబుశశిమేననుదయమయ్యె. 78

సీ. ఆశాపధూటుల నాలింగనముచేసి సరసజీవంజీవసమితిఁ దన్పి
యిందీవరశ్రేణి నెకటొటినవ్వించి సారసావళికళ జారఁజేసి
మహినభోమధ్యమాంబరమును గబళించి యాకాశగంగలోనసఁగి పెనఁగి
పలిజకటివలయందు వలవంతఘటియించి బ్రహ్మాండకోటిఁ జుంబనమొనర్చి
హావభావవిలాసవిఖ్యాతివిటుల । సతులవలపించు వైఖరిసంఘటిల్లఁ
బూర్ణరాకానిశాకరోద్భూతశీత । కరములఖిలజనాహ్లాదకరములయ్యె. 79

శా. ఆకాశంబనుభూరుహాంతరమునందత్యచ్ఛగుచ్ఛక్రియన్
రాకేందుండమరం దదంగగతచిహ్నంబంతఁ జూపట్టె భృం
గాకారంబున గంధవాహవశనిర్యత్సూనరేణుచ్ఛటా
నీకాశంబన నావరింపఁదొడఁగెన్ శ్రీయెండ బ్రహ్మాండమున్. 80

చ. ఘనవితతస్ఫురత్ప్రదవిఁ గైకొని రాజుతమఃకదంబకం
బను కుజనవ్రజంబుఁ దెగటార్చి దిశాచయ సాధుమండలం
బొనర వెలుంగఁజేసె నది యుక్తమె కాదె నృపాలధర్మవ
ర్తనునకు శిష్టదుష్ట పరిరక్షణ శిక్షణ దక్షణ క్రియల్. 81

సీ. కిలకిలారవములకీరయూధమునువైతాళికావళిచేత మేలుకాంచి ✓
జలదమార్గంబునఁ జాలంగఁబ్రవహించు నిండు రేవొండఁ గైదండఁబూని ✓
చంద్రికాంత్రి స్రవచ్ఛంద్రకాంతంబుల తెలినీటలోచనాంచలముఁ దుడిచి ✓

రసములొల్కుచునుండు రతిదేవికెమ్మోవి సాటెసాటెకుఁ దప్పుదీరఁ గ్రోలి
మలయపవనరథంబెక్కి మన్మథుండు । సకలసన్నాహములతోడ సంభ్రమించి
దాడివెడలె నభోమరుత్పటల నిహతి । మీను టెక్కెంబు థళథళ మింటమెఱయ. 83

వ. అంత.

సీ. అంభోజసంభవ గంభీరతాసరోవర గంధనాగ హెచ్చరికయయ్య
ప్రమథవల్లభ తపోబలసింధు మంథాన ధారుణీధర యవధారుజియ్య
నాకలోకాధీశ నాయకత్వాంబుదానీక ఝంఝూకపరాకు సామి
పరతత్వనిధ్యానపటు పరాశరమౌని దీపితచిత్తైక దేవదేవ
నిరతిశయ నిత్యనిజధర్మనీతనియత । సర్వసర్వంసహాధీశ సార్వభౌమ
అభవవిక్రుతి కరీరఘురాన్మవసాన । జలదగజాటప్రతీకాశ జయరతీశ. 84

వ. అని కీరశారికానీకంబులు మాగధప్రకారంబున రథపురోభాగంబున మన్మథుని
కీర్తిప్రతాపంబులు కైవారంబులు సేయు సమయంబున. 85

క. కాలాంధకారపటలముఁ । దోలి విజృంభించె విశ్వతోవ్యక్తములై
నీలంనభయను మాటకుఁ । జాలఁగ బాధకములయ్యె శశికిరణంబుల్. 86

క. రాకాపూర్ణనిశాకరుఁ । డాకమలహిత ప్రసూతకత్యుష్ణండై
భీకరముగఁ గనుపట్టినఁ । గైకొని దూషించె నతివ కలువలతేనిన్. 87

చ. అమృతమయస్వరూపుఁ డనయంబును సత్పథవర్తి చంద్రశ
బ్దము నన్వితంబు జేయఁ డొకపట్టుననంచు జనుల్ నుతింపనో
హిమకర యాప్రశంస మఱి యెన్నక మిన్నక పీటఁబుచ్చియీ
క్రమమునఁ బాంథసంఘములఁ గాఁకల నేఁచఁగ నీకుఁ బాడియే. 88

ఉ. ఓరజనీశ హాలహలసోదర ! యీక్రియ విస్ఫులింగముల్
క్రూరతఁ గుప్పళించు నతిఘోర శిఖాచయ సాంద్రచంద్రికా
సారముఁ గ్రోలి కాదె యనిశంబు చకోరకదంబకంబు లం
గారకణంబులం గమిచి గ్రక్కున మ్రింగుచునున్నవిప్పుడున్. 89

సీ. కడఁకతో రాహువు కబళించి పట్టుచో నీపౌరుషంబప్డు చూపవలదె
వీరభద్రుఁడు నిన్నుఁ బనవెట్టి మట్టుచో నీలావులప్పుడేమూలఁ బొదిగె
ఘనకుహూడాసి నీకళలెల్ల మ్రింగుచో నిర్మూలమయ్యెనే నీబలంబు

కోపించి దక్షుండు శాపంబొసంగుచో నీశక్తి యుష్ణ దేశీటఁగలసె
చలువ వేఁడని ప్రాతఃకారసమితి చేత । శమము గాఁడించు మముఁబోటి జనులమీఁద
నిబ్బరంబుగ వేఁడి వెన్నెలలుగాసి । గాసిచేయంగ నేటికిఁగమలవైరి. 90

సీ. త్రిపురసంహృతివేళఁ ద్రినయనంబులయందుఁ గోపాగ్నిహరుఁడు గీల్కొలుపఁబోలు
నుదయవల్మీకాహి వదనవిషాగ్నులు వెసఁబికకూటిలి వెలివిసరఁబోలుఁ
బొడుపు గుబ్బలిమీఁదఁ బాటమరించినయగ్గి సెగసంజకెంజాయఁ దగులఁబోలుఁ
బ్రతిదిన వ్యాయామ భరవశంబునఁ జేసి నేఁడు పాదంబులాష్టింపఁబోలుఁ
గాక యీచాయఁ జిచ్చులు గ్రమ్మఁజేయు । కటికి రేయెండ యామినీకాముకునకుఁ
బుట్టఁగాఁబుట్టినది వైనభూమిలోనఁ । బధికసందోహమున కెల్లఁ బ్రిదుకుగలదె.

గీ. నిరతసురతశ్రమము వాయ గిరిజయలుకఁ । జెలుతఁగావింపశిరసునఁ గైసేయఁజూచి
మూఁడుమెచ్చులు మెచ్చి శంభుండు నీకుఁ । గరుణనిచ్చె నె హిమధామచురుకుఁజూపు.

ఉ. నింగి భువిం దరవుల్కొనుచు నీకిరణంబులు ప్రజ్వలించుటన్
బొంగులువాఱు పాల్కడలిపో యెతిఁగించుచునున్నదో యి సా
రంగధరా నినుంగువలయప్రియుఁడైన కుమారుఁ గాంచి యు
ప్పొంగెడు దుగ్ధవార్ధియని భూజనులాడుట యర్థవాదముల్. 93

క. తనతోఁబుట్టినదగుమా । నినియింటికి కీడుదలఁచునిర్దయుఁడగు నీ
వనజారి యితరవనితా । జనతాఘన తాపమునకు శంకించునఁకే. 94

వ. అని బహుప్రకారంబుల నయ్యోపాలలామంబు దోషాకరునిదూషించి యతనిం
బురికొలిపిన యతనునింగుఱించి యుపాలంభన సహితంబుగా నిట్లనియె. 95

సీ. చిగురాకుఁ గైదువుఁ జేరిభక్షించుచోఁ గోయిలలను నేలకోయవైతి
తూపుసింగిణివిల్లు దొరకొని మెసఁగుచోఁ జిలుకముకులనేలచీరవైతి
పూవుఁదూపులమీఁది పూఁదేనెఁగ్రోలుచో నేలతేఁటులఁబడనేయవైతి
మొగలిరేకుకటారిమొన తావిగబళించు తెమ్మెర నీవేల చిమ్మవైతి
అయ్యెజియ్యలు వెట్టి నిన్ననుదినంబు । నేము సేవింపఁ గరుణింపవింతమైన
వెఱచిపఱచిన నశరీరివెంటనంటు । ననెదువార్తనిజంబయ్యె నంగసూతి. 96

ఉ. వేడుకతోడ నీకుఁ బది వేలవిధంబులఁ బూజలీయఁగా
నోడకసేయఁగాఁ దొడఁగితోలిన రిష్టమె చంద్రమౌళిచే

మూషవకంటసీఁ జగుటమున్నె యెఱుఁగఁగనైతి నకటా
బూడిదెలోని హోమమయిపోయెనదంతయు భావసంభవా ! 97
గీ. రతిమనోహర నినువలరాయఁడంచుఁ । బ్రజలుపేరొను నవినదకోపడకచోర
విన్ననది మేలయుండునో వెన్నుదీక । సూనరసనిర్ఝరంబులజుణిగిపోక. 98
ఉ. తెంపుననీకుఁదోడఁగుచుఁ దేఁటులు ఝుంకృతిచేసి మన్మనః
కంపముఁజేసెనయ్యో రతికాముక నీవిశిఖప్రసూధను
స్సంపదకాత్మనెట్లయిన సైఁపదు నామనవాలకింపవే
సంపెఁగతూపులేదొడిగి చక్కెరవింటను నేయలేవుగా. 99
వ. అనుచునీచందంబునఁ గందర్పునిదూఱి శరీరబంధనంబునకుఁ బాశంబులు తనకుఁదానె తెచ్చుకొన్నకైవడి నతనుంబెడ రేచిచంపకసాయకంబులనేటువడి షట్పదప్రమదయుంబోలె నవమావస్థఁగైకొనియవ్విరహిణి శయ్యాతలంబుపైనొఱిగెనంత.
గీ. చెలువకొకబోటి కర్పూరతిలకమిడఁగ । నుదురుసోఁకినమాత్రనె యెదురులవ్వేఁ
బ్రాణసఖులెల్లనచ్చెరుపడిరియంత । నసమబాణునిగుండియలావలింప. 101
మ. చివురుంబామరపాకులన్ సలలితశ్రీఖండపంకంబులన్
నవనీహారజలాభిషేచనములన్ నాళీకపాళీమృణా
ళవితానంబుల మౌక్తికగ్రథితమాల్యశ్రేణులన్ బాలప
ల్లవతల్పంబుల శీతలక్రియలు చాలంజేసిరయ్యింతికిన్. 102
క. శీతోపచారములనా । శాతోదరి ముచ్చముణిఁగి సంతాపముచే
నాతతమిహికావర్షా । ప్రాతఃకాలికవిపన్న పద్మినిఁబోలెన్. 103
వ. అయ్యవసరంబున. 104
గీ. అత్రిమునికంటిపసిబిడ్డఁడాకసమున । నుడుకణములాడ కాడకునుద్దవిడిన
బాలభానునినలుఁగడ బఱుపుమీఱు । వెండిగుండన నుదయించె వేఁగుఁజుక్క. 105
సీ. కలఁగిచీఁకటులెల్ల నిలువఁదావులులేక పాతాళబిలములోపల నడంగెఁ
గుక్కుటనిర్ఘోషకోలాహలముచేత లీలఁబద్మములెల్ల మేలుకాంచెఁ
బ్రాభాతకోత్పన్న పవనకందళములు వెదచల్లెన ఖఁగడ విరులతావి
తమకంబురెట్టింపఁ దలలెత్తివీక్షించె గమిగూడి చక్రవాకంబులెల్ల
నరుణుఁడుదయించెనెల అసంజయంకురించెఁ । గుముదములుప్రసుక్తకిరణముల్లొన్నిపిక్త

గొప్పపవడంపుఁదీఁగెపూఁగుత్తివోలె । నుదయగిరిమీఁదఁగనుపట్టె నుష్ణకరుఁడు.

శా. పన్నాశీవిజయాపురీనగర కల్పర్తి సుదుర్గాసన
చ్ఛిన్నశ్రీకలవాయిదత్త విచలచ్చేతోమరుద్వేగరిం
ఖన్నానావిధఖత్తలాణఘనరింఖాపుంఖ సంఘట్టన
చ్ఛిన్నక్షుణ్ణదిగంతశైలచతురా సింహాసనాధీశ్వరా. 107

క. హౌన్నాడసప్తమాధియ । మన్నియనృపమండలీ సమర్పితరథ్యా
చ్ఛన్నసుహృద్విపరదని । భిన్నాధఃపతితరామరిపుగిరి నిచయా. 108

మానిని. కులకుధరసుధీరా క్షోణిరక్షావిహారా
చలితవిమతవీరా శౌర్యసంపత్కుమారా
కలుషహరణశీలా కల్పకత్యాగలోలా
తెలుఁగుదళవిభాలా దివ్యతేజోవిశాలా. .09

గద్య. ఇది శ్రీమద్గురుకృపావిశేషలబ్ధ సార సారస్వతపవిత్ర విలసదద్దంకి వీరయామాత్యపుత్త్ర సరసగుణసాంద్ర గంగాధరకవీంద్ర ప్రణీతంబైన తపతీసంవరణోపాఖ్యానంబను శృంగారకావ్యంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ

తపతీసంవరణోపాఖ్యానము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీతులిత విభవకృష్ణా । గౌతమిసరిదంతరాళ ఘనచతురంతా
శీతగిరిదుర్గభరితమ । హీతలదేవేంద్ర మలికియిభరామేంద్రా.
వ. అవధరింపుము. 2
ఉ. ఆరవి కూర్మిపుత్రి మనసారవిశేషవినోదలీలలన్
ధారుణిఁగాలయాపన మొనర్పదమంచు వయస్యలెల్లరున్
వారిజగంధిఁదోడుకొని వచ్చిరి దివ్యపదావతీర్ణలై
తారలు చంద్రరేఖయని ధాత్రిజనుల్ పరికించుచుండఁగన్. 3
ఉ. అంతవసుంధరంగల వనావళిఁదోరణగట్టెభుగ్నహే
మంతము సుప్రసాదరుచిమంతము సంతతపాంథలోకహృ
చ్చింతము మానినీజనవిశేషదురంతము దర్పితాఖిల
స్వాంతము దీప్తిమంతము వసంతము గంధతరంగవంతమై. 4
మ. మలయక్ష్మాధరమందునుండి మెదలన్ మందానిలాంకూరముల్
నలువొందంజిగురొత్తె భూజములు కందర్పాస్త్రశాలాకృతిన్
గలయంబూచె నశోకవృక్షములు భృంగవ్రాతజీవాతువుల్
పలుమాఱున్ భుజమప్పళింపఁదొడఁగెం బంచాస్త్రుఁడుద్యుక్తుఁడై. 5
క. భృంగధ్వనిమంత్రంబుల । రంగద్రుమయాజకోత్కరము నవదళవ
హ్నింగుసుమ రసాలముచే । నంగజుపట్టాభిషేకహవనముచేసెన్. 6
ఉ. పల్లవగుచ్ఛకచ్ఛవులు బంగరుపింజెతెఱంగు మించఁగాఁ
జల్లనిమందమారుత వశంబునఁబుప్పొడిఁగ్రోయుఁద్రావిరుల్

బల్లిదమొప్ప మానినులపైఁ గడునాగ్రహమెత్తి యంగభూ
భల్లచయంబు కోపమునఁ బావకకీలలు గ్రక్కనోయనన్. 7

ఉ. కేళివనాంతరాళమునఁ గేసరసూనసరన్మరందముల్
గ్రోలి విటీవిటుల్ శిశిరకుంజములందు వసంతవేళకున్
? బాళిమెఱింగి కిన్నరులు బంగరువీణెలు మేళవించి హిం
దోళమొనర్చి పాడిరి మనోభవ దిగ్విజయాంకగీతముల్. 8

క. మరుదంకురములు వాలసిన । సారదింజలియించు చిగురుజొంపములమరెన్
విరహులగుండియలవియం । బరువడిఝళిపించుమరుని పట్టసములనన్. 9

ఉ. ముప్పదిరెండుకైదువుల మోహనలీలను మార్చి మన్మథుం
డెప్పుడుఁ బాంధసంఘముల నేచి హుటాహుటి వేఁటలాడఁగాఁ
దప్పక భామినుల్ మఱచి తప్పియుఁ బాయరు ప్రాణనాథులన్
ముప్పిరిఁగొన్న మోహమున మోమెఱ సేయరు వారువారలన్. 10

వ. అయ్యవసరంబున రసాలకిసలయవిరసగ్రసనోత్కంఠకషాయ కంఠ కలకంఠి కాకుంతకుహూకార కాకు కాకలీకోలాహలధ్వాన బధిరితపథికజనసహస్రంబుల గువసంతఘస్రంబులే తెంచిన మలయమారుతవ్యాజంబున వనదేవతలు వసంతంబులాడందలంచి కుసుమపరాగంబు వెదచల్లినఁ దత్ప్రతీకారంబుగా మకరందరసంబులు చిందుచు నరవిరి నెత్తవు నెత్తమ్మి విమ్మవగ్రోవింబూఁ జేసెసోనలు చిమ్మందలంచిన నల్లికతీవజొంపంబులుశింజినులుగా బిగువున వలయాకారంబులైన పుండ్రేక్షుదండంబుల నెడి యుండ విండ్లఁ దదీయరంధ్రనిర్ముక్తముక్తాఫలంబులందతుకహారమార్గణంబులు గట్టనేయుచు నెచ్చెలులరీతిం బచ్చని పల్లీమతల్లులు పల్లవహస్తంబులన చతురకుసుమగుచ్ఛంబు లందందనంది యిచ్చు నెపంబునఁజరింప నవ్వసంతోత్సవంబు చూడ నేతెంచినవారలు చల్లినకుంకుమజలంబులందోప్పదోగిన ఖాతికుసుమితకింశుక ద్రుమంబులు జేవురింపఁ దదవలోకనంబున ముసిముసి నవ్వులు నవ్వు కైవడిం బొండుమల్లియలు పుష్పితంబులై తనర నవచంపక ప్రసవంబులను బంగరుబుఱ్ఱటకొమ్ములశుకముఖదళితగళితసహకారఫలరసంబులు చిందినం బట్టివెదవల్లంబూనినం బఱచునవమాలికా బాలికల జారిన చికురభారంబు పోలికఁ జంచరీకసంచయంబులుతూల నవ్వాయస్యాజనంబులు నచ్చందాస్యయుంగుసుమాపచ

యవినోదసమ్మోదమేదుర హృదయారవిందంబులతోఁ బ్రవర్తించిరంత.

సీ. కలహంసలేలకో మెలఁదోఁటకరుదెంచెఁ? గావవి మందంపుగతులుగాని
తిమిరంబులేలకో దివమందెపొడకట్టెఁ? గావవి కేశపక్షములుగాని
యచలంబులేలకో యల్లలాడదొడంగెఁ? గావవి మెఱుఁగుఁజన్గవలుగాని
క్రొమ్మింపులేలకో కొమరారెమధువేళఁ? గావవి శితకటాక్షములుగాని
మొలమినెలదీఁగలేలకో మెలఁగదొడఁగెఁ। గావవిసురాంగనాజనాంగములుగాని
యనుచునితరులుతముఁగొనియాడసతులు। మిగులఁగుసుమాపచయకేళిఁదగిలిరపుడు.

గీ. పుష్పలావంబుగావించుపొలఁతులకును। సరసములుంకాలయాపనాసహములయ్యె
మదనతంత్రప్రవణలైన మదవతులకుఁ। గొసరుమాటలు వలపులకుసురుగావె.

ఉ. ఇమ్ములఁబల్లవాఢ్యమగు నీవిటపంబునుజూచిమాటతి
య్యమ్మునఁదలంచితోసఖియ యప్పుడెకానఁగవచ్చి నీవిధం
బన్మకచెల్ల ప్రాణసఖులారడె బెట్టిదరిట్టుచూచినం
గొమ్మకువచ్చెఁగొమ్మయని గొల్లున నవ్వుచుఁగేలిసేయుచున్. 14

గీ. కోయఁగోయఁగసహకారగుచ్ఛకములు। మొలవకుండవురావణుతలలమాడ్కిఁ
బూవుప్రాయంగఁదునుమకపోదుసకియ। రామయనుపేరుదీనికర్హంబుగాదె.

ఉ. చూతసటంచుడగ్గఱిన చూతమునిన్నిటనంతచేసెనే
పోతరమెత్తియున్న యలిపోతరవంబులఁజీఱి పంపుచుం
భీతియొకింతలేక తమిఁబిల్చెను బల్లవహస్తసంజ్ఞఁగా
మాతురవృత్తినున్న నిరనన్యులపాపమెమంజుభాషిణీ! 16

గీ. మధుపరాగయుతాశోకమహీరుహంబు। కంటకితశాఖముంగురులంటఁబట్టి
చిఱుతశాఖలగబళించెఁ జెలువమోవి। తనదుచిగురునఁ గబళించెఁదరుణికంటె.

సీ. ముత్యాలజల్లితో మురువుచూపఁగఁజాలు మొల్లజొంపములు క్రొమ్ముడినమర్చి
నాసికాలంకారభాసమానంబుగాఁ బొన్నలమొగ్గలఁబొందుపఱచి
దంతంపుఁగమ్మల ధాళుచూపఁగనోవు సేవంతికొప్పెరుల్ చెవులఁబూని
మధుపాననిభృతబంభరకర్ణికాకారంబు తుమ్మెదపదకంబు ధారయఁదాల్చి
కల్పవృక్షపరంపరాకల్పమాన। భవ్యసవరత్నమయమహాభరణభర్తృణ
కలితశృంగారములకన్నఁ జెలువుగలిగి। సురసతులువాల్చిరొకవింతసొంపుతోడ.

క. పెనుపొందు జఘన కుచకచ । ఘనభారంబులకుఁ దోడు గంపలకొలఁదిన్
ననసొమ్ములు మెయిఁ దాలిచి । పనివడి బయలీదిరపుడు భామినులెల్లన్. 19

గీ. చిలుపఁజిలుపఁ జెమటచెక్కుల జారంగ । నలఁతవాడమి యూర్పులగ్గలింప
మందకేళిసలిపి మారుతాధీనులయి । వచ్చిరివనిఁ దిరిగి వనితలపుడు. 20

సీ. మధుపసంగతిఁగూడిమాడి నిద్రింపఁగాఁ గనుకఁబద్మిని కోపగించెననఁగ
మధ్యందినంబున మదనారి మూర్తినై తెగువమూఁడవకన్ను తెఱచెననఁగ
రవికాంతములయందురవులుకొన్న హుతాశి ప్రతిఫలింపఁగనైన బలిమియనఁగఁ
గుముదినీవిధుల మక్కువ లెడలించు చేతనఁబెట్లు పెనుమంట దాఁకెననఁగ
వలవుతోఁబూవులకుఁబరవములు గెంట । సతులయవతంసములఘర్మజలములంటఁ
దాఁగలనెయ్యంపుఁజెలికానితోడిజంట । బంటుగాఁజూచె నడుమింటబడుగుకంట.

గీ. తోడిలతలెల్ల విరులచేఁదొంగలింప । నొక్కజాజియె ఖిన్నమైయున్న యట్లు
తోడిచెలులెల్ల యుపవన క్రీడసలుపఁ । దపతిచింతవహించి సంతాపమడరె.

వ. ఇవ్విధంబున విహార విలాసినీజనులు నిబిడముఖ మారుత ప్రేరితంబులైన పయోధరంబులు పెంజెమట సోనవానలు గురియ, వాహినులైన రోమరాజి ముక్తాల తాకపట కళింద నందనీ సురధునీప్రవాహమార్గంబుల నాభీసముద్రగామినులైన జలవిహార శారదారంభంబున నిక్కింపందలంచి వికచకమల కల్హారప్రచయ నిష్యంద మకరంద బిందుధారాళ ధారాలహరీ కూలంకషంబైనకొలనఁ బ్రవేశించి రొమ్ములబంటినీటనిల్చి యచ్చెలువ విరహసముద్రలంఘనంబునకుఁ గట్టినసేతుబంధంబనఁ జనుగొండలు పోలికంజాలు గట్టుకొని చూపట్టు బంధురతాంధకారసంబంధ ధమ్మిల్లసందోహంబులు కబంధపానానుసంధాన నీరంధ్ర నీలకంధరంబులై విరియఁబృథులబిసవిసరంబులను చిమ్మనగ్రోవులఁ బయఃపూరంబు చిమ్ముచు సామిఫుల్లతామరసంబులను బుఱటాకొమ్ములఁ గింజల్కసహిత పంకజమరందంబను కుంకుమజలంబునఁ దొప్పదోఁగుచు నొకరొకరికి బాసటమైకవిసివేసటలేక మార్కొను సమయంబున నన్యోన్యవక్షోజభారంబులఁగొట్టువడిన సలిలపూరంబు కలహాయమానమహోక్షద్వయమధ్యంబునఁ దత్తరించువత్సంబులాగునంబఱవ నవకాశంబులేక యల్లనాడఁబైకొనివచ్చు నుద్దిముద్దరాలింగని కతలంబున సలిలపూరంబప్పళించు పుప్పొళ్లుపైపైఁగుప్పళించుచుఁ జెఱువునీరు

వరంబువడయుటకు మారు కాపరంబువడసితేనెయని యూరడించుచుపలలకులో
నుగాకుండ మీలపిల్లలకింతలు గలుపనొలుపరులైన విధంబునవిలోకనంబులు దీనికిం
జొకళింపఁదొడంగెనని పరిహాసించుచుఁ గమలాకర లక్ష్మియు నీరుపాపలంగూడి
క్రీడించుజాడఁజామరతంపరలైన విహారంబుల వినోదించి కేళీసరోవరంబు వెడ
లి చతుర్విధాలంకారంబులవధరించి యొక్క మాధవీమంటపంబునఁ జంద్రికాంత
శిలాతలప్రదేశంబున. 23

సీ. వేఁడుక నెలదమ్మితూఁడుసంబము లెత్తి కలువ రేకులబోదెలలవరించి
పరువంపువిరులచప్పరముచాప్పఁగఁబన్ని మొగలి రేకులదళ్లు బిగియఁగట్టి
పన్నీటఁగులికిన పైగోవ జవ్వాజి కపురంపుటరుఁగు పైఁగవయనలఁది
మొల్లపూమొగ్గల ముగ్గునిగ్గుగఁబెట్టి మల్లెపూవులఁ బాలవెల్లిగట్టి
చెఱకువిలుపూవుటమ్ములు చెంతనిలిపి । పడఁతులప్పుడు చెంగల్వపాన్పుమీఁద
ననలవిలుకాని నావాహనంబొనర్చి । పూజలొనరించి వినుతింపఁబూనిరపుడు.

శా. కాంచీవప్రనితంబ దుర్గనగరీ కళ్యాణ సింహాసనో
దంచన్నిత్య నివాస దుర్గమయ కోదండ ధ్వనజ్జ్యాలతా
కించిట్టంకృతి కింకరీకృత మహాగీర్వాణ మూర్ధన్యదో
శ్చంచత్పల్లవ ఖడ్గనిర్దళిత కంజాతాసన స్వాంతయో
పంచాస్త్రీయని మ్రొక్కి యమ్మదవతుల్ ఫాలస్థ హస్తాబ్జలై. 25

సీ. కుసుమ కోమలిమీఁదఁ గోపింపఁజెల్లునే పోషింపఁ దగుఁగాక పుష్పబాణ
మీనాక్షిపైనింత మెఱమెఱ సేతువే చేరిమీనాంక రక్షింతుగాక
పక్షీకరింపక రూక్షింపనేటికి కీరభాషిణిమీఁదఁ గీరవాహ
యలివేణిమీఁద బిట్టలుగనేటికినింత తూలిశిలీముఖజ్యాలతాంగ
యబలఁగావంగదయ్యా యోయంగసూతి । రమణిమన్నింపుమయ్యా యోరతికళత్ర
యింతిగరుణింపుమయ్యా యోహృద్యరూప। మెలఁతరక్షింపుమయ్యా లక్ష్మీకుమార.

వ. ఈక్రమంబున వలపుల రాయనిం దద్బలంబుల నారాధించుచుండె నంతక మన్న
సంవరుణుండు సూర్యోదయావసరంబున వేఁటవెడల నుత్సహించి. 27

శా. ఆజానేయ హయంబు (నెక్కెంతమిత్రో నాభూమిపాలుం) డు ధా
త్రీజాను ప్రభవానుఁయాతుఁడయి ద్వాత్రింశన్నిశాతాస్త్రుఁడై

వాజిప్రాణ సమాన సత్పరిజనుల్ పార్శ్వంబులన్ మూఁగిరా
రాజత్తేజము తోడఁ బో వెడలె శూరశ్రేష్ఠుఁడత్యుద్ధతిన్. 28

క. క్రమమున వెనుకొని రవుతును । సమకట్టులజల్లులమరసజ్జోగముతో
చమరీ మృగము * * * నెక్కాయ * * * రుదెంచి రొగిన్.

సీ. మఱియు సింగములైన మార్కొని యొక్కకోలఁబడ నేయువారై ఖరిబరిధవించి
గజమత్స్యముల (నొక్కకత్తి వ్రేటునఁ దుండెములు సే) యు హస్తకౌశలముగలిగి
పిడెములనేకోలు బెబ్బులితండంబు సమయించు పెనుసాహసమున మించి
పఱచు జింకలనైనఁ బ (టురయంబునఁ బ్రాఁతి మసలకప) ట్టు దీమసముదాల్చి
తెవులకొంకైనగుంపైనఁ ద్రెళ్ళియున్న । నడవిమెకములరొప్పనియట్టిభటులు
వెండికట్టులవిండ్లు (బసిండిపూఁత । యలుఁగులూప్వారన) రుదెంచిరధిపుకడకు. 30

సీ. బంగారుగొలుసులఁబట్టినిల్పఁగరాని జవసత్త్వములుఁగలజాగిలములు ✓
నెమిలినిఘూఁతనినదంబు * * * సివంగిబండ్లు ✓
నుడ్డీనగమననీశోద్భవంబులఁబట్ట డిగ్గనునుంకించు డేగపోఁజు ✓
కనుకట్టు మైనుండిఖచరపక్షులచప్పు డాలించిసైఁపనిజాలికదుపు ✓ ?
మఱియుఁదఱికొన్నయాఖేటమార్గమునకు । వలయుసాధనములుగొనివచ్చిరపుడు
హయమునడపించునృపతిసమక్షమునకు । (నశనిసంకాశులగుమృగయాభిరతులు).

ఉ. వచ్చినలుబ్ధకప్రముఖవర్గముసన్నహనంబుగాంచియా
తెచ్చినసాధనంబులనుచేరికనుంగొనిరాజుమెచ్చిపెక్
మచ్చికనాదరించెనిలమానవనాథులుభృత్యకోటికిన్
మెచ్చులొసంగఁగావలదెమేలిమికార్యముఖాంతరంబునన్? ✓ 32

వ. ఆసమయంబునఁ బాదరసంబువైఖరిం ద్రొక్కినచోటు ద్రొక్కక సారంగంబుభం
గి నాకాశంబునం దఱుచుగాఁబఱచు సుడిగాడ్పుచందంబునఁ గేడెంబుదిరుగుచు
మనంబు విధంబునం బనిచినయెడకు నరుగుచున్న మరుత్తురంగ బాంధవంబైనధ
వళ సైంధవంబును యథేచ్ఛంబుగానడిపించి నిదాఘసమయోష్ణంబుల భాతిం
గ్రూరసత్త్వంబుల సమయించువాఁడై వనమహిషవిషాణకోటి తాడనంబులఁజం
చరించు ఘనమహీరుహ విటపాగ్రంబులనిద్రించి బట్టులికిపడిమేలఱ్ఱని శాఖావ
లంబులై మధుమక్షికా పరిక్షిప్తక్షౌద్రపటంబుల వ్రేలాడు భల్లూకనికరంబును

భీకరసూకరంబుల తెకోమలంబులైన మోరలంజాతుర్యంబు మెఱయ నిమిషంబు నవలయాకారంబులుగా ధరణీ విచారణంబొనరింప నవియగాథంబులైన యోదంబులుగాఁ దలంచిభయపడి లంఘంబులిచ్చు మాడ్కి మందు వేసవినాఁటి వేసటలేకుండగండస్రవన్మదజలాసారంబులఁ గాసారంబులునిర్మించుభద్రమాతంగయూథంబును విశాల తలాతల విశ్రాంతగవయధేను పయోధరంబులవిసి కురిసినం గాలువలుగట్టి జాలువారు వావిరిపరిపూర్ణంబైనపరతల్పంబులపాలుద్రావంగ లెగి యీనినపులుల చారికిందప్పి ప్రతిదినప్రవర్ధమానంబులై యామికవిసియున్న శార్దూలజాలంబులుం గలిగి పిశునజనప్రధానంబైన రాజాస్థానంబుఁరీతి నమ్మహాగహనంబు దురవగాహంబైయుండె ధనుర్ధరులు వేటకాండ్రంబురికొల్పి యసహాయశూరుండైన యారాకుమారుండు వేటాకకుప్రదేశంబునకుఁ బ్రవేశించువాఁడై కశాఘాతంబునం దురగంబునకుం జుఱుకుఁ బుట్టించి. 33

క. హేషారవంబుతోడనె । భీషణమైదిక్కులదుర్వఁ బృథివీరమణీ
భూషణము హయారోహణ । నైషధుఁడతఁడెంచిసింహనాదముచేసెన్. 34

సీ. అపుడంతరంగంబునందుఁ గొందలమంది పొదరిండ్లుదూఱు బెబ్బులికులంబు
లొండొంటిఁ గూడక గుండియల్ ఝల్లనఁ గలగుండు వడిపాఱు గండకములు
ఘీంకారములతోనఁ గసగొట్టి గట్టులగగ్గులుకాడిన గజఘటలును
పఱవఁజాలక చౌటిపతియలలో నీఁగి నేలవట్టినయట్టి కోలచయము
గలిగికలఁగి యల్లకల్లోలమై చూడఁ । బిట్టపిడుగువంటి బెట్టిదంపు
బొబ్బవిన్నమాత్ర భూకంపమైనట్లు । కళవళించె సకలకాననంబు. 35

క. అయ్యెడఁ జెదరిన మెకముల । కొయ్యన విండ్లెక్కువెట్టి యోధులుచుట్టుం
జయ్యనవలగొని వానిని । వ్రయ్యలుగావించి రంపవానలచేతన్. 36

సీ. అవెయంత పొద్దునీవదను పట్టులనుండి కదలేఁ బిల్లలపందికదుపువరుస
లివె గుండిపఱుకులో నిరవుచేసుకయుండి తిండికేగెడుఁబసిదిండిపోతు
లవె మందగొఱియల యపమృత్యువులఁ జూడు చెంకులవిడని తోడేళ్ళచాలు
లివె గాలిఁగదలు బొంగు వెదుళ్ళరవళికిఁ జిక్కినిల్కడగాను జింకమంద
లనుచు వానితావులరసి యాటవికులు । చుట్టుపోఁగువారి చోపు వేట
మెకము కులమునెల్ల నొకవాగునీరుద్రా । వించిరేమిచెప్ప వేటసొంపు. 37

క. అప్పుడు సింగిణి వింటం । జప్పుడుగాకుండఁ దొడిగి జనపతి శరముల్
తెప్పలుగ నేసి మెకములు । గుప్పలుగాఁ బడఁగఁ గెడపెఁ గుంభిని మీఁదన్. 38

సీ. శరభసంఘంబెల్ల శరభగ్నమైకూలె గండకంబుల పిండు గండడంగె
సింగంబులకు సంగరంగంబు చూపట్టె మదగజంబులు పదమదములయ్యె
బెబ్బులితండంబు పట్టుపించములయ్యె సలుగులపాలయ్యె నెలుఁగులెల్ల
మహిషపుంజంబులు మహితలంబునఁ ద్రెళ్ళెఁ గోలజాలము పడఁగాలువడియెఁ
దక్కిన మృగంబులన్నియు జక్కులగుచు । నదరుగండలు మిలమిల మెదలుచుండ
ఘోరతరమైన మృత్యూపహారభూమి । కరణిఁ జూపట్టె నప్పుడక్కాననంబు. 39

వనమయూర వృత్తము. ఆమిషముఁబూచి యటకై వనమయూరం
బామహిని వ్రాలుటకు నాకసమునన్ రా
నామిషము చేకొని ధరాధిపవతంస
స్వామి వెసపట్టె నొక సాళువముఁ బంపెన్. 40

క. ఆసాళువంబు గనుగొని । గాసమునై యాసమాని కడునుద్ధవిడిన్
వేసరక నెమలి వఱచిన । నాసాళ్వము వెంటనంటె నతిరోషమునన్. 41

క. రాజన్యుఁడు నావెంబడి । నాజానేయంబు బఱపి హయఖురపుటకో
టీజనిత ధూళిదట్టము । గాఁజీకటి గ్రమ్మఁ దెరవు గానక చిక్కెన్. 42

గీ. కొంతదడవునబయలైన కుంభినీశుఁ । డటమయూరంబు సాళ్వంబునరసియరసి
మొందుఁగానక నివ్వెఱగందికుంది । యిల్లసింగని విధమయ్యె నేమిచెప్ప. 43

సీ. తురగాధిరూఢులు తురగావతీర్ణులై యాడకాడకు నిల్చిరలసిసొలసి
పవనవేగము కన్నఁ బఱవంగఁ జాలిన విలుకాఱుదగనొంటి వెనుకబడిరి
పులిగోళ్ళు గజదంతములు చూఱగొను వేడ్క వెనుకొని రారైరి వేఁటకాండ్రు
హితులైన పరివారమెండతాఁకునఁ జాల వడదాఁకి త్రెళ్ళిరి వాఁగుపొంత
వేఁటమఱగినట్టి వెంగళిఱేనికి । బలములేల యేష్యఫలములేల
వేఁటకతనఁగాదె వెరవెల్లఁ గోల్పోయి । తబిసితిట్టు గుడిచె దశరథుండు. 44

వ. ఆసమయంబునఁ దనసామ్రాణి తేజియు నడవలేక చిక్కినఁ దిగవిడిచి యొంటిని
బాదచారుండై యరుగునెడ ననతిదూరంబున. 45

ఉ. కేలివనాంతరాళ నవకేసరముఖ్యలతాంతసౌరభ

శ్రీలసూరెక్ హరించి సరసీవరసీమ సరోజమండలో
త్తాలసుగంధముంగొని కదంబముగూర్చుకవచ్చి మేదినీ
పాలుఁడు హా యనన్ విసరెఁ బ్రన్ననిగాలి ప్రమోదశాలియై. 46

క. మరుదంకురములువచ్చిన । తెరవున సంవరణుఁడరిగి దివ్యవధూటీ
నిరుపమతనువల్లీరుచి । సురుచిరమైయున్న తోఁటసొబగుంజూచెన్. 47

సీ. విభ్రమవతులిందు విహరించిరో కాని యావకాంకితమయ్యెవనియెల్లఁ
బుష్పాపచయకేలిఁ బ్రొద్దుపుచ్చిరొ కాని వనలక్ష్మికొదవెఁ గ్రొన్ననలలేమి
హస్తంబులకు రెమ్మలందకుండెనొ కాని మునువేళ్ళనిక్కిన యనువుదోఁచె
గేలిసరసిలోనఁ గ్రీడించిరో కాని కుచకుంకుమంబంటెఁగొలఁకునీటి
కనుచువనవాటి యాద్యంతమరసివచ్చి । మొగులలోపలిక్రొమ్మించుమొలకలట్లు
తరులతాంతర్హితాంగవిస్ఫురణమెఱయు । దివ్యవనితలఁగాంచెధాత్రీవరుండు.

ఉ. ఆఁకలిదప్పులంబడలినందుకుఁదోఁడు పిసాళికోయిలల్
కూఁకలొనర్చి డెందమును గుందఁగఁజేయఁగఁ గోరుచుట్టుపై
రోఁకటిపోటులైవడి మరుండును నేఁచఁదొడంగె నిట్టుము
క్కాఁకలఁజిక్కి యాధరణికాంతుఁడు వారలఁజూచి యాత్మలోన్. 49

సీ. రాచిల్కలో కావు రాచిల్కలైనను పక్షంబులిరువంకఁ బ్రబలకున్నె
పూఁదీఁగెలో కావు పూఁదీఁగెలైనను గమనచాతుర్యంబుగలుగుటెట్లు
క్రొమ్మించులో కావు క్రొమ్మించులైనను నిద్దంపుఁదనుకాంతినిలిచియున్నె
ఫణికన్యలో కారు ఫణికన్యలైనను బదపల్లవచ్ఛాయవదలుటెట్లు
లీమురిపెమీవిలాసంబులీబెడంగు । లీయొఱపులీజిగిబిగియు నెన్నిచూడ
మర్త్యలోకంబుచూడంగ మహిఁకడిగిన । దేవకన్యలువీరు సందియములేదు. 50

క. సరసఁజెలులెల్లమెలఁగం । దరుణీమణియొఱపు నృపవతంసముగాంచెన్
వరనవరత్నంబులలోఁ । (దరళంబగుహీరకళికతళుకుంబోలెన్). 51

ఉ. వంకరవోనిచంద్రకళ వాసనగల్గినపైఁడిబొమ్మ ము
వ్వంకపసిండితోడ నొఱవచ్చినకస్తురిపిణ్ణెచెల్వచేఁ
గొంకరవోని కప్పురపుఁగ్రోవి (మదాళిగరున్మగుద్ధతిం)
జంకనిపూవుఁగొమ్మయనఁ జంద్రనిభాస్యచెలంగెసన్నిధిన్. 52

క. పలుకుల నమృతము చిలుకన్ । జలజలకెమ్మోవిపలనజక్కెరయొలుకన్
దళతళమెయిజిగిబెళుకన్ । నెలకొను శృంగారరసము నిలువునఁగులుకన్. 56

వ. అప్పుడారాజకుమారుండు వనితామణులకుం దనరూపుచూపిన నదృశ్యత్వంబు గందురనుభయంబునొందియొకతరుస్కంధమూలంబుననొదిగియిట్లువితర్కించె.

సీ. తొలుకారుమెఱుపులో మొలదీఁగెతరుపులో తెలివమేయొలవులో తేఁటియరాచ
పవడంపుఁదీవయోచివురాకుతీవియో మెలనాగమోవియోమెఱుఁగరాదు
నవపుమానికములో యలికిశోరకములో కలికిపెన్నెఱికలోకానరాదు
మరువెంటితూపులో మచ్చంపురూపులో తరలాక్షిచూపులో యరయరావు
ఖచరకన్యయొ కిన్నరాంగనయొకాక । నీచకోరాక్షినేరీతి నెఱుఁగఁబోలు
కలదెయిటువంటిసొబగుభూకాంతలకును । నేగణించరింతుసందేహసాగరంబు.

సీ. హరినీలములచాలు నలిజాలములడాలు కడుడీలుపడఁగప్పుఁ బడఁతికొప్పు
పగడంబులమెఱుంగు జిగికెంపులహొరంగు గెలువంబరగుఁదీవి చెలువమోవి
యరవిందములయందమలచందురునిచందమిలక్రిందఁబడనోము నింతిమోము
నెలవెన్నెలలసంపు బలుచెన్నుగలమంచు నిరసించుటకుఁగొవ్వు నెలఁతనవ్వు
చిలుకపలుకులనమృతంబుచిలుకుఁబలుకు । మరలుతలఁపులుమరునికిమరులుకొలుపు
చలివెలుఁగుకళలనుమాపు వెలఁదిరూపు । భుగభుగనివాసనలనీనుఁబొలతిమేను.

గీ. తళుకుఁజూపులఁజిఱునవ్వుదొలకరింపఁ । దొలుకరిమెఱుంగుఁదీఁగలఁ దొలఁచుసిట్టి
వనితనువరించినంగదాతనకునపుడు । సంవరణనామధేయంబు సఫలమగుట. 57

ఉ. సారెకుమానసప్రభవ శైవలజాలముసంగ్రహించిశృం
గారరసంబునందొలఁచి కమ్మని కస్తురిదావిగట్టివా
లారునఖాంకురంబులఁ బ్రియంబున దువ్వియుఁ జల్లిజొంపముల్
గాగచిముంపఁబోలు రతికాముకుఁడీమెలనాగపెన్నెరుల్. 58

క. రాకేందువదన కొమ్ముడి । చీఁకటిజొంపంబులమ్మొ సిద్ధంబరయన్
గాకున్న వదనచంద్రుని । ఢాకకువెఱచఱచి వెనకడాఁగఁగనేలా. 59

సీ. కీరభాషిణిచూపుకేళ్లువీక్షించినఁ గలువతోరణములు గట్టునెదుట
నబలవాక్రుచ్చిన నధరబింబంబునఁ దేటతియ్యనిజుంటితేనెవడయు
బడఁతికేలెత్తిన బాహామూలచ్ఛాయ దీనారటంకాల సోనగురియుఁ

గ్రొమ్మపయ్యెద జారఁ గుచకుంభదీధితులను మేరువులును గోటానకోటు
లిట్టియుచ్ఛ్రితమెన్నఁడు నెఱుఁగమెందుఁ। ద్రిభువనీలక్ష్మి యీరీతిఁ దిరుగఁబోలుఁ
గాక యీకొమ్మ నిర్మింపఁ గాదరంబె। ధాతకైనను మతివాని తాతకైన. 60

గీ. భాస్వరంబైన మదకోకిలస్వరంబు। పంచమంబని పెద్దలు పల్కువిందు
మీమధురభాషికీమధ్యసీమ కెల్ల। మధ్యమంబౌటయాశ్చర్యమహిమ మెపుడు. 61

సీ. మగువకన్బొమ్మలు మరుఁడు గానక గాక కనిన వర్జింపఁడే కమ్మవిల్లు
శుకసాదిసతి మోవి చూడఁడు గాక చూచినఁ జేతఁబట్టునే చిగురువాలు
సతనుండు సుదతినూగారెఱుంగఁడు గాక మెఱిఁగినఁ దేఁటినారేల పూను
నంగజుఁడలివచూపరయఁడు గాక రసినఁ బార వేయఁడే ననములుకులు
విరియనుసరాలు పూవులవిల్లదేల। పట్టఁబసలేని చిగురాకు బట్టమేల
యనయముసుటూలుతుమ్మెదగొనయమేల। యంటినను గందుగొన్నన యమ్ములేల.

వ. ఇట్లు జగదేకమనోహరంబులైన యీతలోదరిసౌభాగ్యంబులు రాజకీరంబువల
నజ్ఞాతచరంబులై నయాతపతికింబోలెవీక్షింపసామ్యంబులగుచున్నవని వితర్కించి.

సీ. కనుసన్నఁ గావించి కలికి రమ్మందునో రాకున్న సిగ్గు చేరట్టుగాదె
చెలఁతదగ్గరనేఁగి నిలిచి వీక్షింతునో వడినదృశ్యంబైనవగవుగాదె
యతివనీపేరెవ్వరని విమర్శింతునో మరుమాటయీకున్నఁ బరుసుగాదె
పడఁతికినా విన్నపము చెప్పిచూతునో వినకున్నఁ గార్యంబు వెగటుగాదె
యీచకోరాక్షినొనగూర్పనెవరివశము। పక్షపాతంబుదప్పక పరిభవించి
యకటయాకస్మికంబుగా నతిజవమున। నాటి రాచిల్కవచ్చిన నయముగాదె.

క. బంగారువంటిమేనును। సింగారము దొలుకు మోము జిగియును గలయీ
యంగన సాంగత్యమునకు। గంగాధరుఁడే మహోత్సుకఁ గల్పించెనొక్కో. 65

గీ. ముత్యపుసరాలుకోటులై ముఖువుచూపు। పడఁతికుచదుర్గయుగము చేపడకయున్న
జలధివలయిత భూచక్రశాసనైక। వీరుఁడైనట్టి నాకును వెలితిగాదె. 66

చ. ఉరుతరమైన యాసతిపయోధరమండలమందునుండి య
స్ఫురితనిజాంగకుండగుచుఁ బువ్వులవిల్తుఁడు మేఘనాదుఁడై
పరుషవిషానలప్రసవబాణము లేసె నృపాలరాజశే
ఖరునిపయిన్ జగత్ప్రవణకాంతి సముద్యభిరామచంద్రుపైన్. 67

ఉ. సింధుగభీరుఁడయ్యు నృపశేఖరుఁడీగతి నింతిఁజూచి కా
మాంధమనస్కుఁడై పదరి యంగనిగూహముమాని యాతరు
స్కంధతలంబువాసి ఘనజాలవినిర్గత పూర్ణయామినీ
బంధుఁడువోలె నాదివిజభామల డాయఁగవచ్చె నంతటన్. 68

శా. అచ్ఛంబైనసువర్ణదేహరుచితో హాసస్ఫుటాస్యంబుతో
నుచ్చైర్బాహువిలంబితాంశుకముతో నుద్వేలరాగంబుతో
నచ్ఛాదంబునవచ్చు రాజుఁగని వారాకస్మికంబందుచున్
విచ్ఛిన్నాగ్ర విరాళిమొగ్గ యగుచున్ విచ్చేసిరయ్యంగనల్. 69

క. ఆయవనివిభురూపముఁ । బాయక వీక్షించి తపతిప్రాణసఖులతో
మాయమయిచిలుక చెప్పిన । ప్రాయపురాకొమరుఁడనుచుఁ బ్రబలినలజ్జన్. 70

గీ. అచటఁగదలిపోక యావిశాలేక్షణ । యోగమాయచేత నాదిగియుండెఁ
బూర్వశైలపిహిత శర్వరీసహచర । రేఖవంటిరూపు రేకఁదనరి. 71

క. సిగ్గువడెయదృశ్యంబై । యగ్గిరికుచయుండెఁబోక యనురాగాబ్ధిన్
ముగ్గునువేల్పులనుంచిన । ప్రెగ్గడయగు మరునిదనుకరింపం దరమే. 72

వ. అప్పుడొప్పులకుప్పయగు నప్పల్లవాధరి చూపు దప్ప నుప్పరంబున కెగసి యదృ
శ్యంబైనఁ దెప్పరంబగు నద్భుత విషాదవేదనలంబొరయుచు నక్కుమారకంఠీర
వుండిట్లనియె. 73

సీ. మరుఁడింద్రజాలిక మహిమమైకొనివచ్చి భ్రమయించిదెచ్చిన పద్మముఖులొ
కొలఁకులోపలనుండి కెలఁకులవిహరింప బయటనిల్చిన నీరుపాఁపలొక్కొ
తరువిలాసంబులు దార్కొని దర్శింపవచ్చిన దేవతా వనితలొక్కొ
జలధరంబులఁబాసి జగతీతలంబునఁ ద్రిమ్మరు క్రొమ్మించు దీగలొక్కొ
యిట్టియాకస్మికంబెన్నఁ డెఱుఁగ ముర్వి । నకట మున్నిట్టియట్లనే యణఁగి మణఁగి
యుండకేనిట్లువచ్చితినోరిమ లేక । యింకఁదలచూపరొక్కొయయ్యిందుముఖులు.

ఉ. ఆనగుమోము నాతుకము నాయెదురొత్తుమెఱుంగుఁజన్నుదో
యానిడువాలుఁగన్నుఁగవ యానునుజెక్కులు నాపిఱుందుసొం
పానిరుపేద నెన్నడుము నప్పటికిందలపోసిచూచినన్
మానసవృత్తి దానిమిషమాత్రనె నీరయిపోవకుండునే. 75

సీ. కొమ్మ యల్లాడినఁ గొమ్మ యల్లదెయని తరువనాంతరములఁ దగిలితగిలి
యళులు మ్రోఁగిననైన నళివేణి యదియని యరవిరిజొంపంబులరసియరసి
ఏటితటకములన్న మీనాక్షి యనిచేరి కొలఁకుపట్టులజాడనిలచినిలచి
చిలుకపలికిననైనఁ జిలుకలకొల్కి యల్లదెయని యెల్లచో వెదకివెదకి
నెమకినట్టి యెడనె నెమక నుద్యోగించి । చూచియున్నకడనె చూచిచూచి
కాననాంతరంబుగలయఁ ద్రిమ్మరుచుండె । నావఁ దప్పినట్లు భూవరుండు. 76

శా. హా రామాతిలకంబ హా మదవతీ హా పూర్ణచంద్రాననా
హా రాజీవదళాక్షి హా కరటికుంభాభోగజృంభత్స్తనీ
హా రంజద్గుణమంజరీ యనుచు హాహాకార శబ్దంబుతో
నారాజన్యుఁడు ధాత్రిపైఁ బొరలు నత్యంతానుతాపంబునన్. 77

క. ఆరీతినృపతివగలఁగ । నారీతిలకంబునిజమనస్థ్సిరకరుణా
పారీణతఁదలమూపుట । కూరీకృతబుద్ధియగుచు నూహించిమదిన్. 78

సీ. ఇతనిసౌందర్యంబునీక్షించి కదలిపోఁబదములురావెట్లు గదలుదానఁ
దోడిచేడియలెల్లఁ దొలఁగిపోవఁగ నొంటినేనేవిధంబున నిలుచుదాన
నామీఁదితమిఁబొల్చుభూమీతలేంద్రుని బాయంగలేనేమి సేయుదాన
నేకాంతముననుండి భూకాంతుతోఁగూడి భాషింపనేరీతిఁబరగుదాన
మానసంబెల్ల డోలాయమానమగుచు। విడువకుట్టూఁతలూఁగఁగఁదొడఁగెఁజాల
నేవిధంబుననిలుతు ధాత్రీశుమ్రోలఁ । గోర్కెయేరీతి సమకూరుఁగోడువలేక.

చ. ఇతనిగుణాళివైఖరియు నీతనిచారువిలాసవైభవం
బితని సురూపసంపదయు నీతని మోహనదేహమాధురీ
చతురిమఁ జూతురేని నెలజవ్వనమంతయుమీఁదుకట్టిదై
వతసుతలే తదీయపదవారిజసేవలు సేయకుందురే. 80

క. ఈరాజును మధురోక్తుల । నూరార్చెదఁగాకయనుచునురుతరయోగ
ప్రారబ్ధమాయవిడనాని । యారాజుసమీప భూమికతిరభసమునన్. 81

సీ. శింజానమంజీర సింజితధ్వానంబు మట్టెలరవళితో మచ్చరింప
ధగధగత్తాటంక ధాళధళ్యంబులు చెక్కుటద్దములపైఁ జిందులాడ
సమవృత్తవక్షోజ చాకచక్యంబులు జిలుఁగుపయ్యెదనుండి వెలికినుఱుక

లజ్జాభరంబును లలితానురాగంబు వీక్షణంబులయందు వియ్యమంద
రత్నభూషణ కాంతులు రాయడింప । సమదగంభీరవేదియానము దలిర్ప
నల్లనల్లన నేతెంచె నంబుజాక్షి । ధరణిపతిపాలి సంజీవకరణికరణి 82

క. హరిదశ్వాగ్రస్థితుఁడై । భూరివ్యామోహతిమిర పుంజగతుండై
యారమణీస్నేహమునను । కూరిన సోమకులదీపకుఁడు కళఁజెందెఁగన్. 83

క. తనుజూచినంతమాత్రనె । మనుపతికార్పణ్యమెడలి ముఖపంకేజం
బున దరహాస వికాసము । దనరన్ వీక్షించుపతికిఁ దాసిగ్గువడెన్. 84

క. ఏమిటికి విలాపించెదు । భూమిస్థలియందుఁ బొరలిపొరలి సరోజ
శ్రీముష్టింధయపుగునీ । మోమేటికివాడె భువనమోహనరూపా. 85

చ. అనవుడు నోలతాంగి వినుమా నిను మాయపురోటలోపలన్
మునుశుకవాక్యపద్ధతుల మోదమునన్ వినునంతనుండియున్
వినుకలికూర్మిఁ జిక్కియుట వేడుక నీరమణీయరూపమున్
గనుఁగొని నీవదృశ్యమయినన్ మదిఁగుందెద నేమిచెప్పఁగన్. 86

క. ననుగాంధర్వవివాహం । బునఁజేకొని పద్మకోటిఁబురికొల్పెడునీ
కనుసన్నల సకలంబును । గొనకొనిగావింపనేలుకొనుము శుభాంగీ. 87

గీ. అనుడుఁదపతిపలికె నర్యముండుమాతండ్రి । యతనియాజ్ఞమీఱ నడఁగాదైన
నాకుమఱుఁగుపించెనైన నాకేరీతి । నినువరింపనగును నిర్మలాత్మ. 88

క. నినుఁబైకొనుచనుగుబ్బలఁ । దనివారఁగఁగౌఁగిలింపఁదమకించియునే
యనువునను లోకలోచను । కనుమాయఁగలేకయుంటిఁ గాంతామదనా 89

వ. అయిన నొకయుపాయంబు విన్నవించెద నవధరింపు నీవిగ్గిరి గుహాంతరంబున నివసించి జపోపవాసాది వ్రతంబుల మదీయ జనకుండైన సూర్యునారాధింపు మతని యనుమతివడసి యచిరకాలంబున నిన్నువరించెద సుఖంబుండుమని తన కటాక్షవీక్షణంబుల నారాజునకు నీరాజనంబొనరించి కొంతదూరంబు మరలిమఱలి చూచుచు నరిగి యంతట నంతర్ధానంబు నొంది సఖీజనులుం దాను నిజనివాసంబునకరిగె నిట సంవరణుండు మూర్ఛాపన్నుండై యమాత్యకృతశీతలోపచారంబుల నేదదేరి సచివప్రముఖబలంబులం గరిపురంబునకుఁ బనిచి సూర్యోపాసనక్రియాసమాహితచిత్తుండై. 90

చ. అటఁజని కాంచె నాజనవరాగ్రణి యంబరచుంబికూటమున్
జటిలమునీశ్వరప్రకరచారుతపోవనపుణ్యవాటమున్
స్ఫుటతరపద్మకైరవ విశోభితకేళి సరఃకృపీటమున్
గటుతరదుష్క్రియా దురవగాహ కవాటము రత్నకూటమున్. 91

ఉ. ఆకుధరావతంస శిఖరాగ్రములం బ్రభవించి యాపగా
నీకము వేణిమార్గమున నిర్మలరత్నచయంబు నెప్పుడున్
జేకొనియాత్మభర్తయగుసింధువుఁగూడఁగ నాటనుండి ర
త్నాకరుఁడయ్యెఁగాక మఱియంబుధి కేడవియిట్టిపోఁడుముల్. 92

శా. నైలింపాంగనలగ్గిరీంద్రతటబృందంబందుఁ గ్రీడించుమై
హాళిన్ మేఘములెక్కివచ్చి యట యాతాయాతదంతాహతిన్
డోలాఖేలమునన్ సుఖింపఁగని హృన్మోదంబు సంధిల్లను
య్యాలో జంపములంచుఁ బాడుదురు భిల్లాంభోజపత్రేక్షణల్. 93

గీ. ఆనగంబునందు మౌనిసంఘముతోడ। జనవరుండుపర్ణశాలఁగట్టి
సేయఁదొడఁగెఁదపము శీతవాతాతపా। జేయుఁడైవినిస్పృహాయుఁడగుచు. 94

ఉ. సింహతలాటలాయ రణజిత్వరసత్వసహస్రకద్వయీ
జింహధనుర్గుణధ్వనివిశేషవశంవదదుందుభిభవ
ద్గంహరిగంహరాంతరవిఘట్టితపద్మభవాండదుష్టశీ
లంహరసంహరీ విమతలాలస లాలసరీగజాంకుశా. 95

క. నిర్భీకసంగరోద్భట। దుర్భావితవిమతహరణ దోర్బలహిమవ
ద్దివ్యార్భావకృద్యశశ్శ్రీ। గర్భితగజదండశౌర్యగరిమోద్దండా. 96

సుగంధివృత్తము. భీమసేనబాహుసార భీమసేనవైరిహృ
ద్భీమసంగరాంగణోగ్రభీమతుల్యవిక్రమా
రామణీయకప్రభాభిరామధామసత్కృపా
రామయక్షయప్రభావరాయపక్షిసాళువా. 97

గద్య. ఇది శ్రీమద్గురుకృపావిశేషలబ్ధ సారసారస్వతపవిత్ర విలసదద్దంకి వీరయామాత్యపుత్త్ర సరసగుణసాంద్ర గంగాధరకవీంద్ర ప్రణీతంబైన తపతీసంవరణోపాఖ్యానంబను శృంగారకావ్యంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు

తపతీసంవరణోపాఖ్యానము.

పంచమాశ్వాసము.

క. శ్రీరమణాభరణ ఫణినిభ । పౌరందర వజ్రఫలకభాసిత భుజాఢ్యా
హారితనువజ్రహేమకళా । హీరప్రకాశ మలికేయిభరామేశా. 1

వ. అవధరింపుము.

సీ. కైవల్యవిద్రుమ ఘనలతాజాలంబు చెలువున[illegible]ంజడల్ జేపురింప
శ్రీసూరమాసమాశ్లేష లగ్నపటీరచూర్ణంబు[illegible]భూతిసొంపు మెఱయ
ముక్తిగేహవితాన మోహనఫలగుచ్ఛలీల రుద్రాక్షమాలికలుదనర
నిర్వాణమయధారుణీధర గైరికచ్ఛాయ నాబ్రహ్మవర్చసము చెలఁగ
నంధకారంబులీను కృష్ణాజినంబు । తనుతనుస్పర్శనమొగులఁ బావనము గాఁగఁ
దోఁడునీడైయరుంధతిఁగూడినడువ । నటవశిష్ఠుండువచ్చె రాజర్షి కడకు. 2

క. వచ్చినముని దంపతులకు । నచ్చుగనర్ఘ్యాదివిధుల నాతిథ్యంబుల్
హెచ్చగుభక్తినిజేసిల । సచ్చరితుండిట్లు పలికె జాయాపతులన్. 3

గీ. తండ్రిసేమంబె కుశలమేతల్లినీకు । నయ్యభద్రంబెకుశలమేయమ్మనీకు
నిత్యనైమిత్తికాదిక నియమగరిమ । వెలయుచుండునె మీకు నిర్విఘ్నముగను. 4

క. అనవుడునమ్మునిపతియు । ట్లనునానృపచంద్రనీసమర్థనతకతనం
బెనుపొందు జగత్రయమున । కనిశముసేమంబు కాకయఱగొఱఁగలదే. 5

క. సౌమ్యవశుభమీతనువతి । నిష్ఠురతపమునకు నోర్చునే భువిమాదృ
గ్జ్యోతిష్కృత నియమముతో । నష్టాంశముకోరునీకుఁ జాలదెచెపుమా. 6

చ. బలువిడిగాథతంత్రముల ప్రౌఢిమకోర్వక సేతవీక్షణం
బులనదలించి మేనలంతఁబొందఁగ నంతనిషేధవాక్యముల్

పలుకుచు రాచముద్రిక్కలిడు బాళిపలంగరగింప నోపునీ
సలలితయౌవనంబు వనచంద్రికచందముసేయనేటికిన్. 7

సీ. నవరత్నఖచితాభి నవరత్నఘరదివ్య భర్మహర్మ్యమెనీకుపర్ణశాల
యతికోమలంబైన యలహంసతూలికా కలితతల్పమెనీకుఁ గటికినేల
కలమాన్నఘృతమాంసకబళాది సుగ్రాసమానీకుఁ గందమూలాశనంబు
తుల్యవృత్తస్తనీ దోశ్చామరోద్ధూతమారుతాంకురమె నీకోఁగుగాలి
రమ్యవస్తుప్రశస్త సామ్రాజ్యభరణ । సౌఖ్యమానీకు వనవాసముఖ్యవృత్తి
యెలమిమదమదినుండియీయిడుములఁబడఁ। గారణంబెద్ది యెఱిఁగింపు ధారుణీశ.

ఉ. అప్పుడు మానివాక్యములకంతయు సంతసమంది స్వార్థముం
జెప్పకటీఱదేమనుచుఁ జెప్పుడునీతనికంచు రాజుతాఁ
జెప్పెనుగొంతసిగ్గువడి చెప్పకచెప్పిన భావమేర్పడం
గప్పినరాగవృత్తి కడకన్నుల కెంపెఱిఁగింప నిట్లనన్. 9

క. మునినాథ యోగమార్గం । బునఁజూచినమీకగమ్యములు లేవటుగా
వున నాకోరికలుమీకుం । బునరుక్తులుగావె చెప్పఁబూనుటయెల్లన్. 10

గీ. అనఁడు నృపవర్యయాసకలంబునీ । మనసులోనిమమత మాకుఁదెలిసె
నింతమాత్రమునకు నీతపంబేటికి । గోటనైనపనికి గొడ్డలేల. 11

క. మిత్రితపాటించి మహీ । సుత్రాముఁడవైననీకు సుతనీకున్నన్
మిత్రాభిధానమవనిం। బాత్రంబే యెన్నిచూడ భాస్వంతునకున్. 12

ఉ. నెమ్మదిఁగుందనేమిటికి నెమ్మదినుండుము వత్స యిట్టికా
ర్యమ్ములుసంఘటించుట మహాగహనంబె మాకుమ్రాన్సిపూఁ
గొమ్మనుదెచ్చియిచ్చుగతిఁగోమలయౌవన మోహనాంగినిం
గమ్మనిపువ్వుఁబోఁడి రవికన్యకఁదెచ్చెద నీకునిచ్చెదన్. 13

వ. అని వసిష్ఠుండు-

సీ. నిండుగుండలవంటి నిగ్గుచన్గుబ్బల తపసికన్యకయోతుదారసీల్లఁ
గందమూలఫలాదిక ద్రవ్యహస్తులై యిరువురు మునిపుత్రులెదురుపడిరి
సంకల్పితార్థంబు సమకూరునని యుపశ్రుతిపల్కె నొక్కసతోరుహాక్షి
పదియైదుబారలు గదలుచో నొకవంక వలనుగాఁదెరువిచ్చె వాఁడుగొల్లి

వలపలికివచ్చెనటమందవాయసంబు । పయఁటవలనుగఁజను డెంచెబాలయంత
చెంతవలకెక్కఁజూపెను జెమరుబోతు । మునిపతికినంతకంతకుముదము వొదల.

సీ. తనపదాబ్జములపైఁ దరుణినిశ్చలమైన చూపులు తేఁటులై వ్యాపరింపఁ
దనశరీరచ్ఛాయ వనజాక్షిగండదర్పణ మండలంబులఁబ్రతిఫలింపఁ
దనరోమహర్షణంబునకెంత కుచచూచుకస్పర్శదోహలక్రమము గాఁగ
దనపథశ్రాంతికి వనితపాలిండ్లపయ్యెద గాలిపశ్యతోహరుఁడు గాఁగ
నమ్మహాముని మున్మగంబైనకడిమి । వాయువేగమనోవేగవైఖరులను
గడవజాలెడుగమనవేగంబుతోడ । డాయనేగెను భానుమండలముకడకు. 15

ఉ. నిద్దపుబ్రహ్మవర్చసపు నిగ్గులు దిక్కులఁజౌకళింపఁగా
నుద్దవిడిన్ దపోధనకులోత్తముఁడత్తఱిఁ జేరవచ్చుచో
నద్దపుబిల్లకైవడినిజాలయ మండలమొప్పఁ దమ్మిపూ
గద్దియడిగ్గి నత్తబిసిఁగాంచినభోమణిభీతచిత్తుఁడై. 16

క. జాయాసమేతుఁడగున । మ్మాయాతీతునకుఁ గృతనమస్కారుండై
ఛాయాపతితత్కృతనిర । పాయాశీర్వచనధన్యుఁడై యిట్లనియెన్. 17

మత్తకోకిల. సేమమే మునినాథ మీకును సీమలోననవిఘ్నమై
నేమమెంతయుఁజాఁగివచ్చునె నిచ్చలున్ భవదాగమ
శ్రీమహత్వమునన్నుఁబావనుఁ జేయునో మఱియాత్మలోఁ
గామితంబొకఁడెద్దియేనియుఁగల్గెనో యెఱిఁగింపవే. 18

క. అనవుడు కుశలస్థితియును । దనవచ్చినకారణంబు తపసియెఱింగిం
చిననపుడు పేదపెన్నిధిఁ । గనినక్రియం బద్మహితుఁడు గడుముదితుండై. 19

సీ. సిగ్గుజిట్టాడెడు జిఱునవ్వుచెక్కులకెలన వెన్నెలవెల్లిఁగొలుపుదాని
ధవళపంకజదళధాళధళ్యముగల వెలఁదిచూపులవల్లె వెలయుదాని
నలవంకబలువంక వలుదగుబ్బలకాంతి మేరుశైలములు నిర్మించుదానిఁ
బ్రత్యంగకంబులబహుళపుష్పకదంబ సౌరభ్యములు వెదచల్లుదానిఁ
దొడవులకునెల్లతొడిగిన తొడవులగుచు । నిగనిగనిమించుమేని వన్నియలదాని
దపతియనుకన్యఁ దారుణ్యధన్యవపుడు । తపసిచేతికినిచ్చెఁ బద్మప్రియుండు- 20

వ- మఱియును భౌమంబులైన వస్తుసముదాయంబులు, గజతురంగాది వాహనస

ము దాయంబులు, దదీయావయస్యాజనంబులు నప్పనచేసి యప్పు డహర్పతి యం
తర్గతబాష్పాకులనేత్రయుగళుండై యిట్లనియె- 21

క- ఉన్నూరువిడిచి పడఁతుకఁ । బొన్నూరికి నియ్య లేకపోఁగలెడిచో నే
డన్నరలోకంబెక్కడ । నున్నతసురలోక మేడ యురవందుటకున్. 22

గీ- బాలమిక్కిలిగోల యీపాలపాప । చెక్కుమీటిన పసవబ్బు సెలవులందు
గన్నియకుఁజూడ నొప్పక కనినయట్టి । తల్లిదండ్రులసుండగుంధతియుమీరు- 23

క- అనియప్పు నిదంపతులకు । వనితామణినొప్పగించి వగనుడుకుచున
ద్దిననాయకుండుతపనుం । డనుతనయభిధానమున్ యథార్థముచేసెన్- 24

చ- మునియునరుంధతీసతియు మోహనగాత్రిని భానుపుత్రికం
గనకచిరత్నరత్నచయకాంతి కనచ్చతురంతయానమం
దునిచి వసుంధరాస్థలికి నొయ్యనఁబోఁడొకొని వచ్చిరచ్చటం
ఘనముగఁబారిజాతమునఁ గాంచనమంజరిఁజెచ్చుకైవడిన్, 25

శా. ఆవృత్తాంతము గౌనికుండను తతీయచ్ఛాత్రుచేతన్వినన్
భావంబందుఁ జెలంగి పూర్ణరజనీనాథోదయోద్వేలపా
రావారప్రతికాశుఁడై తపసిచాయల్మాని ప్రాచీనల
క్ష్మీవన్నైజవిరాజవేషము ధరించెన్ రాజు తేజిష్ణుఁడై. 26

క- తదనంతరమున గరిపురి । నుదితాలంకార వైభవోన్నతమహిమన్
బొదలఁగఁ గైసేయుటకై । ముదితలుపుత్తేరమంత్రిముఖ్యులకడకన్- 27

ఉ- ఒక్కొకవాడకన్నమఱి యొండొకవాడ విలాసవంతమై
యొక్కొకమేడకన్నమఱి యొండొకమేడ విచిత్రవర్ణమై
యొక్కొకయింటికన్నమఱి యొండొకయిల్లు వినోదయుక్తమై
యెక్కడఁజూచినన్నగరమింపడరంగయి సేసిరెంతయున్- 28

శా- మిథ్యామధ్యలలంకరింపకయమున్నైలైన పద్మాకరా
పీథ్యాశ్రీగొనివచ్చి మందరమరుద్బృందంబులన్ వీటికై
పథ్యద్వీక్రమ మప్రయత్నగతి సంవాసించు నిచ్ఛాగతిన్
రథ్యాశోధనవారిసేచన సుగంధగ్రంథనప్రౌఢిమన్- 29

క- పుటభేదనమాద్యంతము । నిటువలె శృంగారమహిమ నెసఁగినపిదపన్

బటుబలసంపద మంత్రులు । తటుకున నెదురేగి కనిరి ధరణీపాలున్- ౩౦

శా- వారిన్సాదరదర్శనంబుల ముదావాసంబునొందించియ
న్నారీమన్మథుఁడర్కుఁడిచ్చిన సువర్ణస్యందనం బెక్కి యే
తేరం దాపసదంపతుల్ తపత్తో దీవించి రా సృష్టినిం
బౌరస్త్యానిలు వెంటఁదెచ్చిన తటిత్పర్జన్యులం బోలుటల్- 31

వ- అప్పు డుభయపార్శ్వంబుల ముందటం బిరుంద రథ కరటి తురగపదాతిసము దాయంబులు గిక్కిరిసి నేలయీనిన చందంబున సముద్రంబు వెల్లివిరిసిన పథంబున సేనాసముద్రంబు చరియింప భేరీమృదంగ శంఖకాహళాది ధ్వానంబులు భూనభోంతరంబులు బుగులుకొననల్లనల్లన నారాజపుంగవుండు గజపురంబు సొత్తెంచెనంత. 32

ఉ- కేళికిఁజూపియోతుర్ణపతి కేలుపెనంగొని రాజదర్శనో
త్వేలకుతూహలంబునను వేగరఁగించిన లీల రాగనీ
లాలకజాలకంబు కుసుమాంజలి చల్లఁగఁజూడనొప్పెన
వ్వేళ నరేంద్రుపైఁ గుసుమవృష్టియొనర్చు ప్రమోదమోయనన్- 33

చ- కలికియొకర్తుపాణవిభు గన్చిచనుంగవనొక్క మోవితే
నెలఁజవిఁజొక్కఁజేసి ధరణీవిభుఁజూచి తమింబయింబటాం
చలములమాటుసేయమిఁగుచంబులు మించగవచ్చె నెంతయున్
దొలకనిపూర్ణకుంభములతోఁ బొడచూపఁగవచ్చుకైవడిన్- 34

చ. అవనితలేశు చక్కఁదనమాదరమొప్పఁగఁజూచి తానికిన్
యువతియొకర్తు తాఁదగుదునో తగనోయని యాత్మ రూపమున్
సవరగునొక్కయద్దమునఁ జయ్యనఁజూచి కపోలబింబతుం
డవు నృపుగాంచి సిగ్గుమెయినంతట నివ్వెఱవోయె నెంతయున్. 35

శా. ఉర్వీనాయకుఁడిట్లు పౌరయువతీ వ్యూహంబువీక్షింపద
త్పర్వంబైన యపూర్వవిభ్రమమునన్ గన్నట్టు తత్తత్కృపా
శీర్వాదంబుల ధన్యుఁడై పురవరశ్రీఁగాంచుచున్ బట్టణాం
తర్వాస్తవ్య మహాగృహంబు పెనుపొందంజొచ్చె సానందుఁడై. 36

గీ. వివిధచిత్రవితాన సౌష్ఠవము మీఱఁ । జెలఁగి వేఱొకనగరికై చేసియుండ

నవవధూమణియునరుంధతియుమునియుఁ । జనిరి యధికారనిర్దిష్టసదనమునకు.

సీ. అంతఁ గొంతవడికి నత్తపోధనమూర్తి । మంతు కెక్కినట్టి మంత్రిజనులఁ
బృథివిసురలఁ గూర్చి పెండ్లిలగ్నము నిర్ణ । యింపఁ జేసి పలికె నెల్లి యనుచు 38

క. ఆవేళ రాయభారులు । భూవలయములోని యఖిలభూనాయకులన్
రావింపఁబనిచె భూపతి । వైవాహికశుభనిమిత్తవైభవమునకున్. 39

గీ. పుడమిఁ గల రాజహంసులు పొసఁగఁగాంచి । సరసులకు మేలుపట్టైనకరిపురమున
కరుగుదెంచిరి పక్షపాతాజవమున । సమధికానందరసవృష్టి సందడింప. 40

క. వచ్చిన నృపవర్గమునకు । వచ్చినబంధువులకెల్ల వసభవనంబుల్
హెచ్చిన మచ్చిక నిచ్చిరి । లచ్చినిచ్చాళికమలచలదళంబులు పలువర్. 41

అయ్యవసరంబున

గీ. అవధిసిద్ధుండు భాస్వంతుఁ డనెడుబంటు । నస్తశైలంబనెడుచిప్పనణఁచిపట్టి
యందులేదిందు మాపెదనన్నకరణి । నుదయగిరిమీఁదఁగనుపట్టె నుష్ణకరుఁడు. 42

క. అంగనలెల్లరు నమ్మౌని । పుంగవు ననుమతమువడసి పొంగెడువేడ్కన్
సింగారింపఁ దొడంగిరి । బంగారుసలాకవంటి పడఁతిందపతిన్. 43

సీ. కరకంకణంబులు ఘల్లుఘల్లననోర్తు పడఁతికి నందె సంపంగినూనె
కొర్తివ్రాఁడినఖముల కురులుదిద్దియొకర్తు భామకునిడెనొ గంధామలకము
జలకమార్చెనొకర్తు జలజాయతాక్షికిఁ జల్లని తేటగొజ్జంగినీటఁ
దడియొత్తె నొకతె కాంతాలలామకు మంచివలిపంపు పట్టుదువ్వలువచేతఁ
గాంతకొసఁగెనొకతె చంద్రకావిచేల । నబ్జగంధికి వేణియల్లార్చెనొకతె
వెలఁదికొక్కతె తురుమున విరులుదురిమెఁ । దొడవులన్నియుఁబడఁతికిఁ దొడిగె

క. మృగనేత్రయొకతె సతికిని। జిగిగలయద్దంబుఁదెచ్చి చెంగటనిలిపెన్ [నొకతె- 44
మగువ మొగంబునకోడిన । మృగలాంఛనుఁ బట్టితెచ్చు మెలపుదలిర్పన్. 45

క. కలపంబుఁగూర్చియొక్కతె । యలివేణికి నంగరాగమలఁదిన యపుడ
య్యాలరుఁ దేనియఁదోఁగిన । వలరాయనికుసుమశరమువైఖరినమరెన్. 46

వ. తదనంతరంబ కరిపురీశుండును జతుర్విధాలంకారమనోహరాకారుండై వ
ధూభవనగమనోన్ముఖుండగుచు మాహూర్తికకృతస్వస్తివచనంబులు గైకొని
నిజసదనంబు వెడలి కక్ష్యాంతరంబులు గడచి భూసురాశీర్వాదనాదసమ్మోదమే

దురహృదయారవిందుఁడై మనోవేగంబున మెలంగెడు పుష్పకరథంబు నారోహణంబొనరించి మిత్రబంధుసహపాలవర్గంబులుభయపార్శ్వంబులఁ గొలిచి నడువ భేరీమృదంగ శంఖకాహళాది ధ్వానంబులు ఘనానభోంతరంబుల వెల్లివిరియ ఘంటాపథంబున నరుగుదెంచునప్పుడు నైష్ఠికగరిష్ఠుండైన యవ్వసిష్ఠుండు సకలబంధుసమాజంబుతో నెదుర్కొని రథావతీర్ణుఁ గాండ్రై యనుంగు పెండ్లికొడుకుఁ బురోభాగంబునం జనుచుసమవిషమోన్నతస్థలులు వక్కాణించుచుండ నల్లనల్లనమందిరంబుడాయంజనునప్పుడు. 47

సీ. కోమలాయతఘనశ్రీమించు పెందొడల్ కదళికాండములతోఁ గాలుదువ్వ
గురుకుచకుంభముల్ పరిపూర్ణకాహేమమయోరుకుంభములతో నొరయుచుండ
దరహాసచంద్రికాధవళగండస్థలుల్ ముకురమాలికలతో ముద్దుగులియ
మాధుర్యధుర్యబింబాధరచ్ఛాయలు పవడంపుఁగంబాలఁ బరిహసింప
మూర్తిభవనాది దేవతామూర్తివోలె। సతియరుంధతి బహుపతివ్రతలతోడ
నవ్యకర్పూరనీరాజనంబులొసఁగె। నల్లనల్లన గారాపుటల్లునకును. 48

ఉ. ఆరతిబోటియైన మునియంగన సంగతిఁ బేరటాండ్రతో
నారతులియ్యఁగన్గొనినయంత కొకానొకవింత కాంతులన్
జూరలుగొన్న నెమ్మొగము సొంపునఁజేరె వివాహవేదినీ
హారకరుండు రాత్రిగదియందొలిగుబ్బలి జెందు వైఖరిన్. 49

క. గణుతింపరాని ముదమున। నణిమాది విభూతివంతుఁడైనవరునకున్
మణిమయపీఠము వెట్టిరి। గుణశీలకులాఢ్యలైన కోకిలవాణుల్. 50

గీ. అట్టిపీఠంబునందున్న యవనిపతిక। నెలఁతబంగారుబిందెతో జలముచిలుక
మునియునాతని యడుగుఁదమ్ములనుగడిగి। ముదముననుజేసె మధుపర్కముఖ్య
[విధులు. 51

క. గౌరికళ్యాణంబటు। నారీమణు లెల్లఁబాడ నవపుణ్యకళా
పారీణుఁడైవసిష్ఠుం। డూరీకృతనియతిధారఁ బోసెందపతిన్. 52

వ. ఆసమయంబున దినకరకుమారికను ధారవోసినం బరిగ్రహించి కన్యావలోకన జన్యానురాగంబున నభ్యంతరసంతాప శాంతిఁ గావింపందలంచినను సిగ్గుమాటుననున్న యనురక్తిచందంబునఁ దెలుపఁ జీరముఖుంగనన్న వధూరత్నంబు చేరంజని. 52

క. తెఱవకు ధరణీపతికిని । దెఱయెత్తినదాఁకఁ జోకలె తెఱలెత్తి మదిన్
తపతీపురేనికూరిమిఁ । బొరిపొరినలఁగొఱలు లేక పూరించునఁటే. 53

గీ. సన్నవలిపంబులోరగజంపతులకు । నిర్వికల్పకదృష్టిసంధించెనపుడు
నడుమఁబొందూపు లేయుకందర్పునకును । సవ్యసాచియను బిరుదు సంభవించె.

క. వలిపంబాకింతదివిచినఁ । దొలుచూపులఁగలసె దంపతులకప్పోళన్
వలరాజురతియు వారలఁ । దెలిచూపుననేసినట్టి తెఱఁగువహించెన్. 55

క. సుముహూర్తంబని భూసుర । సముదాయంబెచ్చరింప సంవరణుండా
రమణీరత్నముడగ్గరి । యమరఁగఁదలఁబ్రాలులోసె నధికప్రీతిన్. 56

గీ. అంతఁ జెంతనున్న యంగనామణులెల్ల । వేళవచ్చెననుచు వేగపడుచుఁ
బడుచు కేలుదోయిఁ బ్రాల్పోసినించిరి । దరుణిశిరసుమీఁద సరసమెసఁగ. 57

క. చేతులఁబ్రాలుమహోత్సవ । మాతతిఁగావించి మించిరన్యోన్యంబున్
శాతోదరియును నృపతియుఁ । జేతోగతరాగరసము చిప్పిలుచుండన్. 58

క. అంగుళములు చలియింపఁగ । బొంగుచు సర్వాంగములను బులకలు మొలువన్
శృంగారదాయకుం డొగి । మంగళసూత్రంబుఁగట్టె మదవతియుఁదన్. 59

క. అంగనయొక్కతె యిరువుర । కొంగులుముడివైవనపుడు గురుసమ్మతమై
గొంగుముడివైచెనప్పుడె । యంగజుఁడాత్మీయకార్యమలవడెనంచున్. 60

వ. తదనంతరంబ సఖీజనంబులన్యోన్య కరాంబుజంబులంగీలింపం జేసినఁ బులకిత
ప్రకోష్ఠులై వధూవరులు శోభనవేదికామధ్య సమధ్యాసీనులై జపహోమా
దివిధులు నిర్వర్తించిరి. ఇవ్విధంబున దినచతుష్టయంబు సాంగంబుగా జరిగినఁ
బరిణయానంతరంబున 61

సీ. బంగారురథములు పదునాలువేలును నినుమడియైనగంధేభఘటలు
సామ్రాణితేజీలు షష్టిసహస్రంబులందఱే పరిచారికాంగనలును
నవరత్నకీలిత నానావిభూషణ వ్యూహమంజూషికలొక్కలక్ష
చీనిచీనాంబరశ్రేణుల మేల్తరమైనపెట్టియలు కోటానగోట్లు
గంధకర్పూరకస్తూరికాహిమాంబు । సంకుమదగంధసారప్రశస్తవస్తు
వరసమాజంబుమునివరుండరణముగను । జెండ్లికొడుకునకిచ్చెసంప్రీతితోడ. 62

క. వాచవులుచూపఁజాలుస । మీచీనఫలంబులేర్చి మేల్దళుకొత్తన్

దాచితనరాయభారపు । రాచిల్కఁ గనకపంజరంబున నొసఁగెన్. 63

క. అంతటధారావాహిక । సంతోషమువెల్లివిరియ జగతీకాంతుం
డింతిం దోకొని నిజభవ । నాంతరమునకరిగె మన్మథారాధకుఁడై. 64

సీ. కదళీతోరణమాలికా మంటపాక్షిప్తపటువితానవితాన భాసురంబు
కుసుమదామకసముల్లసిత కాలాగురువరధూప వాసనావాసితంబు
శశికాంతదీపితస్తంభజృంభిత భర్మమయ సాలభంజికామండితంబు
ధగధగద్ధగసముద్ధతకాంత సంతతోద్యద్బహురత్న దీపాంకురంబు
చతురశీతివిధక్రియాచతురవివిధ । బంధబంధుర చిత్రసంభావితంబు
నైనమోహనమందిరాభ్యంతరంబు । తళుకుమీఱిన వైజయంతంబుకరణి. 66

క. ఆలీలాసదనంబున । డోలాంతరమందు నాథుఁడువసింపఁగన
వ్వేళనలయించితెచ్చిరి । బాలికలందఱును హర్షపడుచుంబడుచున్. 67

క. ఆకాంతామణియచ్చట । భూకాంతుని జూచి భీతిఁబొరలెడుమదినా
శీకృతమునకుం బోగలుచు । వాక్రువ్వకయుండి నేలవ్రాయుచునుండెన్. 68

క. అయ్యెడనొక్కనెపంబున । నెయ్యపుఁజెలులెల్లఁ జనిన నెలఁతకరాబ్జం
బొయ్యనపతికబళించినఁ । దొయ్యలిగడగడవణంకెఁ దోరపుభీతిన్. 69

ఉ. పోయెదనంచుఁబోవఁ గరముంగబళించినఁ బోవరామికిం
బ్రాయపుఁజెల్మికత్తియలఁబల్కుదుదూఱు మనోవిభుండు జా
రాయిడిఁబెట్టుచోయని పరాఙ్ముఖమందుచు నిట్లగమ్యల
క్ష్మీయుతమైన నాఁటికిలికించితమంచితమయ్యె తేనికిన్. 70

క. అమ్మోహనాంగిదనయుం । కమ్మునఁజేర్చుకొని విభుఁడు గౌరవమొప్పన్.
ధమ్మిల్లభరమునిమురుచు । ముమ్మరమగుభయము దేర్చి ముద్దులగుమ్మన్. 71

సీ. కుసుమపరాగంబు కొప్పునిండెనటంచుఁ గొనగోళ్ళఁబలుమాఱుకురులుదువ్వి
చెమటబిందువులు వోఁజిమ్ము వ్యాజంబునఁజిన్నారిపొన్నారి చెక్కునొక్కి
పెనఁగొన్నముత్యాలపేరుఁ దిద్దెదనని వలుదపాలిండ్లు కైవసముచేసి
మొలనూలిఘంటలు మురువుచూతమటంచుఁగాంచీపదంబుపైకరముచాచి
యిట్లుచిట్టంటుసేతలనింపురేచి । బాలికామణిమందాక్షుభరముకొంత
మాటిమాటికినడఁగిపోమట్టుపఱచెఁ । దనదులావణ్యమెసఁగంగమనుజవిభుఁడు.

సీ. కబరికాబంధంబు కబళించుఁగబళించి నెమ్మేనికంపంబు నిలువరించి
బింబాధరదళంబు చుంబించుఁజుంబించి ఘనమైనముడి విముక్తంబుచేసి
పాలిండ్లు కౌఁగిటఁగీలించుఁగీలించి డెందంబులో భీతి డిందుపఱచి
తుదినీవిబంధంబువదలించు వదలించి చిట్టాడు సిగ్గువాకట్టుఁగట్టి
కంతుచట్టమెడసికలఁకలనవ్వించి । వంతులకుఁ జెనంగవలనుచేసి
మగువపెక్కువగలమిగులఁగఁగరగించి । విభుఁడుమదనకేళి వివశఁజేసె. 73

వ. ఇవ్విధంబున నవయౌవనోచిత విషయాభిలాషసమానసుండై యప్పువ్వుబోఁడి
యుం దానును హేమశిశిరవసంతాది ఋతుసమయోచితంబులగు భోగంబులను
భవించుచు మేరుమందరప్రముఖ నిఖిలశిఖరి గుహాముఖంబుల మఱియును ద
క్షిణ వివిక్తప్రదేశంబుల విహరించుచు నొక్కనాడు మలయాచలంబుచేరఁజని
సహధర్మచారిణిఁజూచి యిట్లనియె. 74

దండకము. చపలనయన యీచందనాగంబుచందంబులాశ్చర్యకందంబుగం దవ్రుఁజె
ల్లైయధఃకందరాసీమలన్ వేమరున్ వేమిళద్గంధసంబంధ బంధంబులై యుండనా
దండనుద్దండవేదండరాట్కర్ణ తాళంబులన్ బాఱిమైపాఁపఱేఁబూపతండంబు
పాలిచ్చి పెల్లుగ్గుగాఁ ద్రావనుద్యద్భుజంగంబులేకాహతిం గ్రోలఁ దద్భూరిఫూ
త్కారవాతోద్గమత్క్ష్వేళ కీలాహతిం గ్రాఁగియోనీదుబింబాధరస్యందిధారామృత
స్పర్శనంబంది శైత్యంబునంబొంది మందానిలాంకూరముల్ గందపుం జేరులై
చందనామందగంధంబులన్ దిక్కులం జెక్కు చందంబులొందం బచారింపఁగాఁ
జూచి తేమేచకాంభోరుహాక్షీ మహాక్షీణతాహేతు సూనాదివాస్వాది సంజాత
చేతోముదంబంది పైభూములం గిన్నరీ కిన్నరద్వంద్వముల్ కిన్నరుల్ పూని తార
స్వరంబెత్తి తాళక్రియల్ పత్తి గీతప్రబంధంబులన్ మోహబంధంబుగాఁ బాడు
చోమెచ్చి మమ్మాయనంబోలు గోమ్మాళ్లిమేతద్వరంబిచ్చెనో మచ్చికఁటీకనం
గొంటివాగింటివాకన్ మయూరంబుతోరంపుబింబంబు గొంచెంబుగాకుండ సా
రెంబ్రపంచంబుగావించి నీచారుధమ్మిల్లబంధంబుఁదాచూపఱుల్ చూడ్కికిన్ మో
హబంధంబులం గంధసారద్రు సంవేష్టితవ్యాళబంధంబులన్ రేచి యాచేరువన్ బా
లనాగంబు కంఠంబునాసాగ్రభాగంబునం గుప్పిచ్చి యుచ్చైఃపదం బెక్కుచో నక్క
టా చయ్యనన్ బయ్యెదన్ మాయఁగానేల రోమావళీ నీకు నాశంక చేఁ గొంకఁగానే

టికిన్నాటికిన్నిదు ముగ్ధత్వమున్నానవేమందునో మందయానావతంసారిరంసాభి
లాషమ్ములన్నెనుభూభృద్గుహాగేహ సీమమ్ములందుండిగన్ధర్వులమ్భోజపత్రేక్షణ
ల్తారునమ్మోదయానాళిపైనెక్కి యేతత్కుభృత్కూట కోటిన్విహారింప నస్మ
త్ప్రకారమ్మునన్వచ్చి యున్నారు పున్నాగనాథా మహాభాగులీకొండపైనుండు
భోగుల్జగన్మోహినీ గేహినీలోక చూడామణీ యీమణీ గహ్వరాన్తమ్ములెంతేని
భవ్యమ్ములిచ్చోటనిచ్చావిహారమ్ములన్నెలిసల్పన్దగున్. 75

సీ. అనుచునివ్విధమున నబ్జాక్షితోఁగూడి నృపతియామలయాచలేంద్రమందు
విజయాభిలాషుఁడై పెక్కువర్షములుండి ధారుణిపాలింపఁదలఁపఁడయ్యె
నదికారణంబుగా నఖిలలోకములకుఁ దొడకెననావృష్టిదోషమంత
నట్లతిబాధచే హాహాస్వనంబుతో భువనసంక్షోభంబుపుట్టెమిగులఁ
బంటలునుబాఁడితోడ లేబరములయ్యె । నపుడరుంధతివల్లభుఁడరుగుదెంచి
రాజునకుబుద్ధిచెప్పి సామ్రాజ్యవహన । సహనుఁగాఁజేసికావించె శాంతివిధులు.

వ. ఇవ్విధమ్మున నమ్మునిప్రయుక్తమార్గమ్మునగ్రమ్మఱసంవరణమహీపాలుండు గ
జపురమ్మునకరుగుదెంచి యాసముద్రముద్రిత క్షోణీభరమ్ము నిజభుజాపీఠమ్ము
నన్గుదురుకొలిపి రాజ్యపరిపాలనమ్ము సేయుచున్నంత. 77

సీ. నెలమూఁడువానలు వెలితిగాకుండంగఁ గురియును బర్జన్యుఁడరసియరసి
కేదారభూములుకృష్ణవర్ణంబులై నిండారుముకాఱుబండఁదొడఁగె
సేపల్లె జూచిన సేరాళమైయొప్పు బాఁడిచేవ్రేపల్లెవాఁడవోలె
నారామసందోహమభిరామమయ్యుండె నందనవనముకన్నందనర్చ
వర్ణసంకరములులేక వైభవమున । నంతకంతకుఁబొదలెయాగాదివిధులు
నేలఁబాత్రెసు చీమకు నింగిసురల । కొక్కకొల్లదినె సంతోషముప్పతిల్లె 78

క. ఈరీతినిఫలవితతిని । ధారుణి యీనంగనీసునంబలె నృపుడే
వేరియుసుతసంతానా । కారణఫలమీయఁగోరి గర్భముదాల్చెన్. 79

సీ. తనతోడవిహరించు ధవుఁడిలారతుఁడైన మొగమువెల్వెలబాఱె మగువకనఁగ
నదికారణంబుగా నంభోరుహాక్షికిఁ దొడవులపైనాస వెడలెననఁగఁ
దనకురాసుతుఁడున్న చనువునఁదనుమధ్యమిరుగుపొరుగుకన్న హెచ్చెననఁగ
గాఁదిఁగతనకన్న ఘనతగాంచెనటంచు జనుమొగంబులఁగందుమొనసెననఁగ

నాఁడునాటికిఁబ్రియునిసంతసముతోడ । నబలకును వెల్లివిరియంగఁదోడఁగవెలికి
లక్షితములయ్యెదోహద లక్షణములు । పత్రుజనుల నర్తనక్రియల్ పెచ్చుపెరుఁగ.

క. నవమాసంబులునిండిన । యువతికి శుభలగ్నమందు సుదయించెఁదనూ
భవుఁడుచ్చస్థశుభగ్రహ । నివహాభివ్యక్త భాగ్యనిలయుండగుచున్. 81

క. దినదినపర్యాయంబునఁ । దనయునకును యౌవనంబుదారోహణచండన్
ఘనమైనరాజ్యభారము । పనుపడయువరాజ్యపట్టభద్రునిఁజేసెన్. 82

సీ. ఇరువేయునిన్నూట యిరువదిరెండేసి యోజనంబులమేరయుద్దవిడిని
నిమిషార్ధమునఁబోవు కమలబాంధవుతేరు మునుమున్నుచని భానువినుతిచేసి
నతనికిఁ గన్యాజనావతంసంబైన తపతినిఁగోనుచుఁ దాత్పర్యమెసఁగ
ధరణికినేతెంచి పరిణయంబొనరించె సంవరణక్షమాజానికతివ
యదియుఁగాకయనావృష్టియనెడిదోష । మతనిలోకంబునకుఁబాపెనధికమహిమఁ
దపసిమాత్రుండెబ్రహ్మర్షిధన్యతముఁడు । చిరతపోరాజధాని వశిష్ఠమౌని. 83

వ. అని యివ్విధంబుననంగారపర్ణుండు ఫల్గునునకు సవిస్తరంబుగాఁజెప్పిన. 84

క. ఈతపతీసంవరణం । బాతతమతిఁజదువ వినఁజిరాయురుపేత
శ్రీతేజోబలసంప । త్ఖ్యాతులకునైయుందురెల్లకాలము మనుజుల్ 85

శా. పారావారగభీరభీర హితరూపాఖిలవీరాహవా.
శూరమ్మన్యవిరోధియోధ రమణీశుంభన్ముఖాంభోరుహా
శ్రీరమ్యోదయపశ్యతోహర మహాస్వైతైకవీరప్రసూ
ధారప్రాప్తకృపాణవల్లికలనాస్థానీ భుజామండలా. 86

క. తారాచలహారామల । తారానీహార హారధవళసుకీర్తీ
సారస్వతసారస్యవి । చారస్తుతమతికవీంద్ర సన్నుతమూర్తీ. 87

ఉత్సాహ. తృణకణాయితస్వకీయదృప్తదుష్టవిద్విష
ద్గణనిబద్ధభగధగద్ధగత్ప్రతాపవారకా
బెణదకోట ఘనకవాటపీఠపాటనక్రియా
చణఘణంధణాని నాద జయరమామిలాంచనా. 88

గద్య. ఇది శ్రీమద్గురుకృపావిశేషలబ్ధ సారసారస్వతపవిత్ర విలసదద్దంకి
వీరయామాత్యపుత్రి సరసగుణసాంద్రి గంగాధరకవీంద్ర
ప్రణీతంబైన తపతీసంవరణోపాఖ్యానంబను
శృంగారకావ్యంబునందు సర్వంబును
బంచమాశ్వాసము.

సంపూర్ణము.

తపతీ సంవరణోపాఖ్యానము.
శుద్ధపత్రిక.

పేజీ.	పంక్తి.	తప్పు.	
1	11	మలికిఘురాము	మలి-భరాము
2	13	డెగలుఁగుఁ గళుల	డెంగుఁగుకరల
2	24	మలికిభూరాము	మలికిభరాము
4	18	బరినోక్తి	బదిదోడి
4	19	చతురనీతి	చతురశీతి
4	20	వాహసురాధి	వాహశిఖరాధి
9	17	వినో । దంబులశైక	వినో । దంబునకెక్కు
9	24	పిలుతుగర్ధి	పిలుతుగర్భి
11	20	శోణతటినిండగ	శోణతటినిండగ
13	24	సంచత్సుర	సంచరత్సుర
14	16	గెంజెడలట్లు	గెంజడలట్లు
21-25	6-11	ఉత్సాహ	తరల
27	19	సీపం । టనమవగు	సినం । టనువగు వరునికినిచ్చిన
65	13	తతీయ	తదీయ
69	26	జెడ్లి	జెంత్లి
73	21	ముప్పతిల్లె	ముప్పతిల్లె